ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
16-10-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 256, పేజీలు : 10+4 వెల : 8.00



ప్రముఖ నిర్మాత కాట్రగడ్డ మురారి కన్నుమూత 2లో



## ఆకలో రామచంద్రా!

### 107వ స్థానంలో భారత్

### గతేడాదికంటే దిగువకు

**న్యూఢిల్లీ:** ప్రపంచ ఆకలి సూచీ(జిహెచ్‌ఐ)లో భారత్ 107వ స్థానంలో నిలిచింది. మొత్తం 121 దేశాలను పరిగణనలోకి తీసుకోగా.. భారత్‌స్థానం అది. తీవ్ర ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న శ్రీలంక మనకన్నా మెరుగైన 64వ స్థానంలో ≫2

### ప్రొ.సాయిబాబ విడుదలపై

## 'సుప్రీం' స్టే

### మావోయిస్టులతో లింకు కేసు



**న్యూఢిల్లీ:** మావోయిస్టులతో సంబంధాల కేసులో ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబాకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. సాయిబాబాను నిర్దోషిగా తేల్చిన బాంబే హైకోర్టు ఆయన్ని తక్షణం విడుదల చేయాలని శుక్రవారం ఆదేశించిన విషయం తెలిసిందే. కాగా, ఆ తీర్పును నిలిపివేస్తూ సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈ కేసులోని మిగతా ఐదుగురి విషయంలోనూ హైకోర్టు తీర్పుపై సుప్రీం కోర్టు స్టేవిధించింది. ≫2

### ఇతర రాష్ట్రాల్లో కన్నీరు..

# తెలంగాణలో పన్నీరు



### రైతుల పరిస్థితిపై మంత్రి కెటిఆర్

### వ్యవసాయ విధానాల్లో తెలంగాణ టాప్

### ఉచిత కరెంటు, రైతుబంధు, రైతుబీమాతో రైతుల్లో ఆనందం

**తుర్కయాంజాల్, అక్టోబరు 15 ప్రభాతవార్త:** తెలంగాణ మినహా దేశంలోని ఇతర రాష్ట్రాలలో రైతుల కంట కన్నీరు కారుతోందని.. ఉచిత కరెంటు, రైతుబందు, రైతుబీమా వంటి పథకాలతో రైతుల అభివృద్ధి కోసం కేసీఆర్ నిరంతరం కృషిచేస్తున్నారని ఐటి, పరిశ్రమలు, మున్సిపల్ శాఖామాత్యులు కేటీఆర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మన్నెగూడలోని బీఎంఆర్‌సార్థ ఫంక్షన్‌హాలులో శనివారం నిర్వహించిన రైతు అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. గతంలో రాష్ట్రంలో రైతులు కరెంటు, సాగునీరు, విత్తనాలు, ఎరువుల కోసం పాలక ప్రభుత్వాలతో యుద్ధాలు చేశారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రణాళిక బద్ధంగా రైతుల సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. 2014లో తెలంగాణలో 68 లక్షల టన్నుల దాన్యం మాత్రమే ఉత్పత్తి జరిగిందని, ప్రస్తుతం ఉత్పత్తి 3.50 కోట్ల టన్నులకు చేరిందని తెలిపారు. తెలంగాణలో 35 లక్షల బేళ్ల పత్తి ఉత్పత్తి 65 లక్షల బేళ్లకు చేరుకుందన్నారు. 24 గంటల కరెంటు ఇవ్వడం గొప్ప విషయమా అన్ని ప్రశ్నిస్తున్నవారు దేశంలోని ఏ ఇతరరాష్ట్రం 24గంటల ఉచిత కరెంటు ఉస్తుందా అని ప్రశ్నించారు. తెలంగాణలో తప్ప ఇతర రాష్ట్రాలలో రైతు, వ్యవసాయ ≫2



### 'న్యాయం' ప్రాంతీయ

# భాషల్లోకి రావాలి

### ప్రజలకు సత్వర న్యాయం అందించే చర్యలు చేపట్టాలి

### సాధారణ ప్రజలకు సైతం న్యాయ పరిభాష తెలియాలి

### న్యాయశాఖ మంత్రుల సమావేశంలో ప్రధాని మోడీ

**కేవాడియా(గుజరాత్), అక్టోబరు 15:** ప్రజలకు సత్వర న్యాయం అందించడమే ఇపుడు దేశంలో అతిపెద్ద సవాల్‌గా మారిందని, న్యాయవ్యవస్థలోప్రాంతీయ భాషల వర్తింపును కూడా వేగవంతంచేయాలని ప్రధాని నరేంద్రమోడీసూచించారు. రాజ్యాంగపరమైన సంస్థలపై ప్రజల్లో విశ్వాసం మరింత బలపడాలని అందుకు సత్వర న్యాయం ఒక్కటే మార్గమని మోడీ అన్నారు. సతత్వర న్యాయం అందడంలో విపరీతన్యాయం జరుగుతోందని, అదే ఇపుడు దేశ ప్రజలకు సవాల్‌గా మారుతోందని ప్రధాని అన్నారు. శనివారం గుజరాత్ లోని కేవాడియాలో అఃలభారత న్యాయశాఖమంత్రులు, కార్యదర్శులు సమావేశం వర్చువల్‌గా ఆయన ప్రారంభించి ప్రసంగించారు. ప్రాంతీయభాషలను న్యాయవ్యవస్థలోప్రవేశపెడితే సులభతర ≫2

### లిక్కర్ స్కాం: అభిషేక్‌కు 14 రోజుల

## జ్యుడీషియల్ కస్టడీ

7లో

## గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నేడే

### 15 నిమిషాలు ముందే రావాలి.. 1019 కేంద్రాల్లో పరీక్ష నిర్వహణ

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా నిర్వహిస్తున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను నేడు (ఆదివారం) 33 జిల్లాల్లోనూ నిర్వహిస్తున్నారు. ఇందుకు కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1019 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) అధికారులు తెలిపారు. ఏప్రిల్‌లో జారీ చేసిన గ్రూప్-1 నోటిఫికేషన్‌కు 3,80,081 మంది దరఖాస్తు చేసుకున్నారు.వారిలో శనివారం సాయంత్రం వరకు 3,50,000 మందికి పైగా తమ హాల్ టికెట్లనుడౌన్‌లోడ్ చేసుకున్నారు.మొత్తం 503 పోస్టుల కు గ్రూప్-1 నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రిలిమినరీ పరీక్షను నేడు ≫2




## బిసిలకు అడగడం నేరమా?

### మునుగోడు టిక్కెట్ సమస్య కాదు..

### అభిమానానికి, బానిసత్వానికి చాలా తేడా ఉంటుంది

### సిఎం కెసిఆర్‌కు బూర ఘాటు లేఖ

**హైదరాబాద్, అక్టోబరు 15 ప్రభాతవార్త:** మునుగోడు టికెట్ అసలు తనకు సమస్యేకాదని, బిసిలకు టికెట్ పరిశీలించాలని అడగటం నేరమా అంటూ మాజీ ఎంపి బూరనర్సయ్యగౌడ్ ప్రశ్నించారు. శనివారం మాజీ ఎంపి బూరనర్సయ్యగౌడ్ టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు.ఈ సందర్భంగా సిఎం కెసిఆర్‌కు లేఖను పంపండంతో పాటు ఘాటుగా తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. తాను టిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి తాను రాజీనామా చేస్తున్నట్లు లేఖలో ≫2





శనివారం హైదరాబాద్‌లో పల్లెరవికుమార్ దంపతులకు పార్టీ కండువా కప్పి టిఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి కెటిఆర్. చిత్రంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

# కాంగ్రెస్ నుంచి టిఆర్ఎస్‌లోకి..

## మంత్రి కెటిఆర్ సమక్షంలో చేరిన పల్లె రవికుమార్ దంపతులు

**హైదరాబాద్, అక్టోబరు 15 ప్రభాతవార్త:** మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది. మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా టికెట్ ఆశించి నిరుత్సాహంతో పల్లెరవికుమార్, ఆయన సతీమణి టిఆర్ఎస్ పార్టీలో చేరారు. టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్‌తో రవికుమార్ దంపతులు భేటి అయ్యారు. ఈ సందర్భంగా పల్లె రవికుమార్ దంపతులకు మంత్రి కెటిఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రవికుమార్ భార్యత ప్రస్తుతం చండూరు ఎంపికిగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ ఉద్యమ కాలం నుంచి మాతో కలిసి పనిచేసిన పల్లె రవికుమార్ మళ్లీ టిఆర్ఎస్ పార్టీ కుటుంబంలోకి రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం కీలకమైన మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా పార్టీ గెలుపు కోసం టిఆర్ఎస్‌లో చేరేందుకు ముందుకు వచ్చిన పల్లె రవికుమార్‌కు దన్యవాదాలు తెలిపారు. పాతమిత్రుడు పల్లె రవికుమార్‌కి ఖచ్చితంగా భవిష్యత్తులో మంచి రాజకీయ అవకాశాలను పార్టీ కల్పిస్తుందన్నారు. తాము మంత్రి కెటిఆర్ సమక్షంలో అన్‌కండిషనల్‌గానే పార్టీలో చేరామని పల్లె రవికుమార్ తెలిపారు. చండూరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలన్న ప్రధానమైన ప్రజల కోరికను మంత్రి కెటిఆర్‌కు తెలిపినట్లు, ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. ఈ ఎన్నికల్లో పార్టీ గెలుపుకోవడం తమ వంతు కృషి చేస్తామన్నారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు, టిఆర్ఎస్ నేతలు, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, మర్రి రాజశేఖరరెడ్డి, కర్నె ప్రభాకర్, బొంతు రాంమోహన్‌లు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో తాజా కేసులు 78

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్15:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 78 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,39,028పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 9254మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,78,02,359మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,34,348 మంది కోలుకోగా (99.44శాతం) శనివారం 83 మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 569కు చేరింది. శనివారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 42 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

### ప్రముఖ నిర్మాత కాట్రగడ్డ మురారి కన్నుమూత

**చెన్నై:** టాలీవుడ్‌లో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ నిర్మాత కాట్రగడ్డ మురారి(78) కన్ను మూశారు. శనివారం రాత్రి చెన్నైలోని తన నివాసంలో కాట్రగడ్డ మృతి చెందారు. యువచిత్ర ఆర్ట్స్ బ్యానర్‌పై గోరింటాకుసహా పలు సినిమాలను మురారి నిర్మించారు. విజయవాడలోని మొగల్రాజపురంలో 1944, జూన్ 14న ఆయన జన్మించారు. వరంగల్, హైదరాబాద్‌ల్లో ఆయన విద్యాభ్యాసం సాగింది. ఎంబిబిఎస్‌ను మధ్యలోనే వదిలేసి మద్రాస్ వెళ్లి సినీ రంగంలోకి ప్రవేశించారు. మురారి మొదట కొన్ని సినిమాలకు సహాయ దర్శకుడిగా పని చేశారు. ఆ తర్వాత యువచిత్ర ఆర్ట్స్ అనే సంస్థను ప్రారంభించి సినిమాలు నిర్మించారు. మురారి తన సినిమాల్లో సంగీతానికి ప్రాధాన్యత ఇచ్చేవారు. ఆయన సినిమాలన్నిటికీ కెవి మహదేవన్ సంగీతం అందించారు. 2012లో తన ఆత్మకథ పుస్తకాన్ని 'నవ్వి పోదురుగాక్క అనే పేరుతో విడుదల చేశారు. అందులో కొందరు సినీ ప్రముఖులపై మురారి విమర్శలు చేశారు. సీతామాలక్ష్మి, జేగంటలు, త్రిశూలం, అభిమన్యుడు,సీతారామకల్యాణం, శ్రీనివాసకల్యాణం,జానకిరాముడు,నారీ నారీనడుమ మురారీ ఆయన నిర్మించిన సినిమాలు.

### పాక్ ఆస్పత్రిపై గుట్టలుగా శవాలు!

**ఇస్లామాబాద్:** పాకిస్థాన్‌లో ఒళ్లు గగుర్పొడిచే దృశ్యం వెలుగు చూసింది. పంజాబ్ రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి పైభాగంలో కుళ్లిన దశలో ఉన్న గుట్టలకొద్దీ శవాలు బయటపడ్డాయి.దాదాపు వాటిసంఖ్య200కుపైగా ఉంటుందని స్థానిక మీడియా తెలిపింది. ఇటీవల ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు ముల్తాన్‌లోని నిష్తార్ ఆస్పత్రిని సందర్శించారు.ఆ సమయంలో ఆస్పత్రి మార్చురీ పైభాగంలో ఈ మృతదేహాలను గుర్తించారు. శవాలు ఎక్కడివన్న దానిపై దర్యాప్తునకు కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు పంజాబ్ ముఖ్యమంత్రి ప్రకటించారు. దీనిపై నిష్తార్ వైద్య విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ మరియం అషార్ఫ్ స్పందించారు. పోలీసులు తమకు గుర్తు తెలియని శవాలను అప్పగించారని తెలిపారు. విద్యార్థులకు ప్రయోగ పరీక్షల కోసం వాటిని వినియోగిస్తామన్నారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:15/10/22

DAY - SINGAM SERIES Dr No:156
1st Prize Rs.100000/- 537461
2nd Prize Rs.7000/- 44844
3rd Prize Rs.3500/-
06305 18230 31001 35690 44815
45184 58189 76529 81898 94794
4th Prize Rs.200/-
0714 1587 2318 3621 6573 6670 7351
7722 9316 9468
5th Prize Rs.100/-
1478 3013 3135 3749 4879 5402 5952
6008 6340 9101
6th Prize Rs.50/-
0010 2742 4360 5449 6570 7736 8860
0130 2796 4366 5721 6629 7743 8868
0234 2883 4373 5781 6648 7911 8949
0240 3134 4406 5783 6692 8099 9195
0427 3181 4442 5871 6757 8156 9210
0701 3413 4504 5977 6828 8279 9285
0882 3671 4548 5980 6899 8359 9361
1009 3690 4588 6064 6998 8408 9410
1346 3817 4748 6221 7181 8436 9560
1858 3888 4897 6253 7201 8451 9646
1987 3922 4943 6288 7219 8505
2012 4000 4979 6304 7443 8667
2244 4107 5185 6359 7454 8674
2520 4337 5194 6524 7584 8679
2540 4351 5240 6549 7661 8740

DAY - KUIL SERIES Dr No:156
1st Prize Rs.100000/- 326295
2nd Prize Rs.7000/- 01531
3rd Prize Rs.3500/-
00281 03004 09614 27247 28825
45774 53498 59750 75275 75308
4th Prize Rs.200/-
0114 0348 1568 2788 3415 4357 6059
7542 9843 9892
5th Prize Rs.100/-
1061 2901 3362 4095 5119 5511 6375
8054 8985 9092
6th Prize Rs.50/-
0056 1539 3421 4941 6920 8421 9158
0086 1686 3468 4955 6929 8437 9242
0090 1737 3550 5132 7326 8453 9257
0164 1934 3567 5133 7543 8487 9274
0234 1948 3619 5264 7696 8540 9465
0317 2059 3851 5505 7726 8551 9553
0354 2241 3924 5668 7897 8571 9627
0603 2425 4080 6112 7919 8602 9766
0666 2532 4296 6212 7930 8675 9785
0914 2581 4307 6284 7934 8720 9801
0961 2692 4386 6572 7949 8748
1085 2771 4479 6659 8066 8855
1147 2974 4498 6765 8176 8869
1221 3208 4558 6789 8204 8982
1501 3257 4927 6823 8213 9152

**ROSA DEER DIAMOND SATURDAY**
DrawDate on:15/10/22

DAY - ROSA SERIES Dr No:156
1st Prize Rs.100000/- 721468
2nd Prize Rs.7000/- 30721
3rd Prize Rs.3500/-
02024 05272 17414 20272 28402
29517 31705 34177 36767 85818
4th Prize Rs.200/-
0806 2135 2201 2727 5619 6853 6909
8895 9233 9444
5th Prize Rs.100/-
1389 2167 2410 5008 5025 5795 7296
7464 7949 8470
6th Prize Rs.50/-
0010 2082 3339 4827 7042 8099 9025
0225 2110 3545 5292 7092 8122 9398
0259 2269 3820 5452 7151 8151 9427
0323 2550 3950 5530 7241 8162 9546
0330 2555 4098 5691 7249 8176 9623
0593 2690 4101 5755 7292 8211 9743
0605 2742 4128 5799 7496 8242 9803
0911 2807 4136 5913 7499 8311 9879
1078 2813 4190 5953 7588 8317 9899
1277 2821 4305 6310 7644 8505 9980
1338 2828 4365 6337 7711 8592
1419 2965 4389 6520 7731 8702
1727 3108 4463 6603 7812 8703
1788 3122 4502 6747 7987 8776
1862 3276 4824 6846 8014 8917

DAY - DEER SERIES Dr No:156
1st Prize Rs.100000/- 987132
2nd Prize Rs.7000/- 66110
3rd Prize Rs.3500/-
07372 10702 11450 13268 30804
45415 59890 72779 73722 94778
4th Prize Rs.200/-
0072 0211 1300 1875 4593 6031 6770
7000 7215 9973
5th Prize Rs.100/-
2764 5853 6721 8102 8585 8962 9430
9559 9569 9980
6th Prize Rs.50/-
0241 2501 3856 5272 7039 8210 9400
0460 2513 3904 5400 7161 8315 9433
0634 2544 4062 5539 7204 8332 9475
0802 2816 4513 5591 7225 8463 9501
1252 2853 4644 5641 7285 8521 9588
1260 3167 4723 5843 7431 8572 9615
1282 3168 4733 6147 7523 8642 9656
1317 3246 4763 6297 7645 8758 9716
1323 3319 4832 6418 7657 8772 9772
1523 3389 4891 6630 7660 9168 9860
1550 3421 5042 6714 7705 9232
1611 3500 5049 6780 7732 9253
2125 3572 5192 6836 7811 9264
2200 3587 5249 6865 8108 9296
2435 3599 5270 7016 8171 9364

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:15/10/22

DAY - THANGAM SERIES Dr No:156
1st Prize Rs.100000/- 614689
2nd Prize Rs.7000/- 02288
3rd Prize Rs.3500/-
02364 20712 21937 33689 41003
56131 87865 92576 97095 98450
4th Prize Rs.200/-
0903 1121 1384 1507 3374 4047 6073
6161 8160 9299
5th Prize Rs.100/-
0532 0936 1004 1596 1988 2304 2626
3136 7588 7819
6th Prize Rs.50/-
0004 1061 3358 4730 6228 7809 8972
0012 1237 3423 4790 6382 8152 9014
0029 1527 3431 4819 6437 8197 9216
0127 1773 3443 5106 6568 8246 9249
0146 1957 3711 5144 7052 8260 9278
0270 2193 3796 5174 7098 8295 9507
0439 2226 3807 5570 7142 8362 9569
0517 2248 3812 5854 7196 8396 9679
0554 2365 4000 5928 7204 8412 9733
0567 2464 4231 5969 7219 8494 9910
0645 2511 4264 6008 7263 8711
0697 2723 4270 6019 7309 8760
0749 2769 4316 6070 7326 8814
0812 2793 4548 6181 7364 8815
0996 3160 4611 6203 7440 8868

DAY - VAIRAM SERIES Dr No:15
1st Prize Rs.50000/- 523753
2nd Prize Rs.7000/- 63839
3rd Prize Rs.3500/-
02442 10691 13808 20979 22533
40344 51227 74783 80865 88604
4th Prize Rs.200/-
0191 0861 1315 3947 4599 5493 6006
6590 7536 8816
5th Prize Rs.100/-
0227 1725 2900 2927 3211 5440 7445
8069 8810 9748
6th Prize Rs.50/-
0035 1292 2682 4464 5936 7381 9051
0054 1293 2784 4517 5994 7518 9071
0137 1663 2788 4587 6020 7919 9190
0219 1746 2901 4696 6103 8184 9330
0357 1750 2932 4718 6337 8230 9415
0524 1777 2964 4906 6505 8482 9534
0611 1803 2989 5360 6529 8546 9555
0626 1911 3412 5451 6569 8617 9664
0688 1924 3593 5511 6588 8663 9784
0787 2015 3682 5550 6693 8725 9949
0830 2033 3820 5644 6855 8784
1091 2256 3826 5724 7020 8786
1097 2445 4101 5747 7108 8917
1116 2527 4256 5798 7123 9022
1124 2579 4385 5927 7197 9031

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:15/10/22

DAY - NALLANERAM SERIES Dr No:156
1st Prize Rs.50000/- 116973
2nd Prize Rs.7000/- 29832
3rd Prize Rs.3500/-
00695 01456 27290 30039 41896
55416 65700 70232 81510 90620
4th Prize Rs.200/-
1019 1133 1621 2587 3941 4494 5419
6389 6421 9924
5th Prize Rs.100/-
0168 1469 3326 4138 5326 6817 7970
8095 9488 9694
6th Prize Rs.50/-
0112 2024 3633 4889 5789 7316 8218
0151 2102 3670 4936 6033 7397 8700
0176 2305 3710 5008 6039 7547 8761
0228 2337 3777 5054 6103 7631 8982
0407 2402 3845 5067 6163 7717 9191
0920 2725 4336 5124 6178 7790 9195
1174 2741 4415 5164 6704 7791 9431
1236 2923 4452 5425 6727 7872 9852
1292 2986 4466 5443 6741 8016 9898
1680 3249 4495 5465 6814 8042 9970
1703 3417 4557 5629 6838 8064
1738 3492 4588 5660 6976 8098
1980 3542 4684 5711 7039 8131
1983 3573 4760 5742 7061 8189
2000 3631 4841 5784 7152 8215

DAY - MANI SERIES Dr No:15
1st Prize Rs.50000/- 239823
2nd Prize Rs.7000/- 53394
3rd Prize Rs.3500/-
05954 15578 21348 46992 50742
56992 62606 63451 71745 93509
4th Prize Rs.200/-
1997 2044 2486 3100 3977 5122 5388
6639 6993 9462
5th Prize Rs.100/-
0137 2426 2466 5134 6997 7258 7336
7695 8963 9506
6th Prize Rs.50/-
0009 1136 2763 4005 5683 8020 8856
0027 1150 2876 4092 5802 8058 9025
0054 1386 2882 4240 5814 8074 9172
0184 1406 2949 4268 5840 8164 9293
0296 1473 3117 4411 5946 8221 9668
0300 1482 3258 4512 6133 8250 9689
0345 1844 3282 4662 6336 8331 9690
0367 1879 3320 4834 6346 8344 9844
0392 1887 3464 5170 6513 8382 9890
0436 2114 3482 5185 6526 8410 9956
0438 2366 3524 5234 6758 8452
0511 2462 3656 5321 7017 8458
0623 2554 3680 5505 7104 8463
0800 2641 3891 5574 7439 8480
1104 2705 3956 5607 7776 8594

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:15/10/22

DAY - KUMARAN SERIES Dr No:156
1st Prize Rs.50000/- 522527
2nd Prize Rs.7000/- 44740
3rd Prize Rs.3500/-
06558 07363 25258 29144 48284
88742 88949 92733 96071 97240
4th Prize Rs.200/-
0009 0856 1265 2905 3744 4561 5160
7209 8049 9224
5th Prize Rs.100/-
1065 5699 5822 6019 6977 7484 7517
7976 8169 9766
6th Prize Rs.50/-
0073 2234 3500 4757 6061 7111 9231
0277 2349 3696 4893 6125 7208 9263
0527 2385 3712 4915 6144 7590 9539
0545 2389 3749 4953 6158 7646 9556
0595 2399 3887 5012 6197 7657 9647
0690 2536 3930 5024 6280 7767 9671
0855 2577 4040 5040 6340 7955 9706
0857 2585 4061 5176 6444 8017 9737
1035 2664 4167 5221 6449 8083 9770
1250 2701 4356 5250 6499 8681 9896
1752 2840 4456 5334 6522 8864
1916 2968 4560 5376 6631 9077
1926 3233 4654 5483 6805 9081
1933 3356 4682 5647 6840 9092
2146 3373 4717 5896 6859 9191

DAY - VISHNU SERIES Dr No:156
1st Prize Rs.50000/- 838228
2nd Prize Rs.7000/- 53149
3rd Prize Rs.3500/-
04027 12621 15080 23536 27004
48164 57606 70022 72088 84600
4th Prize Rs.200/-
0975 1030 1955 2309 4959 5041 5381
6336 8224 9194
5th Prize Rs.100/-
2147 3074 4338 4452 4782 5935 6721
7670 8741 9613
6th Prize Rs.50/-
0138 0922 2998 4569 5663 7087 8836
0174 1002 3083 4642 5740 7189 8979
0201 1033 3177 4654 5836 7335 9002
0252 1088 3209 4685 5989 7430 9136
0253 1753 3294 4758 6415 7538 9248
0264 1757 3399 4769 6458 7554 9294
0331 1768 3467 4970 6468 7799 9424
0406 1848 3530 5023 6473 7838 9581
0430 1884 3577 5064 6591 7850 9716
0558 2225 3598 5216 6635 7894 9942
0608 2438 3648 5239 6645 7954
0617 2592 4076 5251 6976 8051
0719 2682 4293 5324 7026 8279
0725 2689 4334 5366 7040 8337
0737 2872 4434 5439 7050 8492

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:15/10/22

SWARNALAXMI SERIES Dr No:156
1st Prize Rs.50000/- 546925
2nd Prize Rs.7000/- 92423
3rd Prize Rs.3500/-
13438 13739 24137 24815 35928
46317 57922 68509 79711 81639
4th Prize Rs.200/-
0454 1548 1730 3611 5550 5651 6287
7594 7987 9116
5th Prize Rs.100/-
1879 4666 5229 6571 6744 6943 7391
7712 7963 8501
6th Prize Rs.50/-
0098 1209 2821 4411 6298 7932 9138
0312 1330 2862 4626 6681 8040 9188
0323 1448 2935 4692 6717 8230 9420
0395 1614 3042 4737 6958 8237 9488
0482 1720 3149 4828 7167 8264 9499
0521 1773 3439 4934 7237 8286 9582
0527 1874 3551 4970 7272 8328 9787
0723 1895 3597 4995 7314 8335 9834
0725 1910 3681 5174 7326 8399 9955
0764 1967 3740 5237 7405 8735 9968
0788 2101 3909 5329 7412 8776
0942 2340 3982 5364 7533 8788
1017 2371 4148 5458 7668 8911
1039 2479 4242 5472 7741 8917
1158 2509 4267 6076 7902 9060

DAY - LION SERIES Dr No:15
1st Prize Rs.50000/- 389234
2nd Prize Rs.7000/- 78795
3rd Prize Rs.3500/-
12797 23922 34150 34663 45205
56291 67728 78528 89546 91562
4th Prize Rs.200/-
0465 1042 3903 6674 6942 7311 8625
8879 9115 9991
5th Prize Rs.100/-
1747 1795 1812 2427 3094 3978 4748
4756 5112 5738
6th Prize Rs.50/-
0179 2014 3033 4603 6003 7387 9094
0261 2027 3478 4716 6083 7484 9140
0435 2164 3547 4727 6150 7536 9266
0479 2179 3589 4974 6192 7560 9294
0582 2185 3628 5069 6211 7587 9403
0966 2244 3777 5267 6269 7712 9421
1206 2477 3814 5455 6330 7795 9620
1264 2507 3826 5592 6448 8065 9753
1408 2511 4087 5605 6491 8161 9860
1525 2729 4298 5626 6584 8403 9861
1662 2754 4387 5780 6613 8717
1672 2820 4402 5821 6646 8791
1817 2854 4413 5957 6911 8817
1863 2874 4581 5964 6923 9064
1976 2905 4583 5979 7346 9093

# గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నేడే

≫ ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించనున్నారు. జనరల్ స్టడీస్, మెంటల్ ఎబిలిటీలో కలిపి 150 ప్రశ్నలకు పరీక్షను నిర్వహించనున్నారు.అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి ఉదయం 8.30 గంటల నుంచే అనుమతిస్తారు. పరీక్షకు 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రం గేట్లు మూసివేయబడతాయని.. కాబట్టి అభ్యర్థులు 15 నిమిషాలు ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని అధికారులు సూచించారు. అభ్యర్థుల హాల్ టికెట్స్‌లో ఫోటో సరిగా కన్పించకపోతే మూడు పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటోలను తీసుకొని.. గెజిటెడ్ అధికారితో సంతకం చేయించుకొని పరీక్షా కేంద్రంలోని ఇన్విజిలేటర్‌కు ఇవ్వాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. అభ్యర్థులు బూట్లను ధరించరాదు. మెహందీ పెట్టుకోవడం.. ఆభరణాలను ధరించడం అనుమతి లేదు. అభ్యర్థులు తమ ఐడెంటీ కోసం.. ఏదో ఒక ప్రభుత్వ గుర్తింపు కార్డును తమ వెంట తీసుకెళ్లాల్సి ఉంటుంది. పాన్‌కార్డు, పాస్‌పోర్టు, ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ప్రభుత్వ ఉద్యోగి గుర్తింపు కార్డు ఇలాంటి వాటిల్లో ఏదో ఒకటి ఒరిజినల్ కార్డును తీసుకెళ్లాలని సూచించారు. రాష్ట్రంలో 1019 కేంద్రాల్లో పరీక్షను నిర్వహిస్తుండగా.. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోనే సుమారు 1.50లక్షల మందికి పైగా పరీక్షకు హాజరు కానున్నారు. ఈ మూడు జిల్లాల్లోనే పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో సుమారు సగం మంది పరీక్షకు హాజరు కానున్నారు.

# బిసిలకు అడగడం నేరమా?

≫ పేర్కొన్నారు. తెలంగాణలో బిసిలను వివక్షకు గురిచేస్తున్నారంటూ వ్యాఖ్యానించారు. మునుగోడు అభ్యర్థి విషయంలో తనను ఎవరూ సంప్రదించలేరన్నారు. ఆత్మగౌరవ సభలకు ఉద్దేశ్యపూర్వకంగానే తనకు సమాచారం ఇవ్వలేదన్నారు. బిసి అభ్యర్థికి టికెట్ పరిశీలించాలని అడగటం నేరమ అన్నారు. బిసిలు ఆర్థిక, రాజకీయ రంగాల్లో వివక్షకు గురికావడం బాధకరం అంటూ అభిప్రాయం వ్యక్త ంచేశారు. కెసిఆర్‌పై అభిమానంతో ఇప్పటి వరకు పార్టీలో ఉన్నానని, అయితే అభిమానానికి, బానిసత్వానికి చాలా తేడా ఉందన్నారు. మీ నాయకత్వంలో రాష్ట్రసాధన కోసం శక్తివంచన లేకుండా పనిచేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధించుకోవడం ద్వారా అందరి కలలు నెరవేరాయన్నారు. అప్పుడు భువనగిరి ఎంపిగా పోటీ చేసేందుకు మీరు అవకాశం కల్పించారన్నారు. ఎంపిగా గెలిచిన తరువాత ప్రజల కోసం ఎంతో కష్టపడ్డానన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేశానని, ఎలాంటి అవినీతి ఆరోపణలు లేకుండా పనలు చేశానన్నారు. తెలంగాణ ప్రగతిలో పాటు పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేశానన్నారు. మళ్లీ ఎంపిగా పోటీ చేసేందుకు అవకాశం ఇచ్చారన్నారు. ఐదు సంవత్సరాలలో చేసిన అభివృద్ధి పనులు మరోసారి గెలిపిస్తామని అనుకున్నా కానీ స్వల్ప మెజార్టీతో ఓటమి పాలు అయ్యానన్నారు. బుల్డోజర్ గుర్తు, అంతర్గత కుట్రలతో ఓడిపోయానన్న విషయం మీకు తెలుసునని లేఖలో పేర్కొన్నారు. నాకు పోటీ చేసే అవకాశం ఇచ్చినందుకు ఇన్నాళ్లు కృతజ్ఞతా భావంతో అవమానాలు భరిస్తూనే పార్టీలో కొనసాగానన్నారు. నేను ఎప్పుడు వ్యక్తిగత సమస్యలు కాకుండా కేవలం ప్రజా సమస్యలు మాత్రమే మీ దృష్టికి తీసుకుని వచ్చానన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కొన్ని నిర్ణయాలు ప్రభుత్వానికి, పార్టీకి చెడ్డ పేరు తీసుకుని వస్తున్నాయని అనిపించింది. వాటిని మీ దృష్టికి తీసుకురావడానికి అవకాశం లేకుండా పోయిందన్నారు. ఇక నేను టిఆర్ఎస్‌లో ఉండి ఏమి చేయాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న సన్నిహితులు, సహచర ఉద్యమకారులు మిమ్మల్ని కలవాలంటే ఒక ఉద్యమమే చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా ఒక మాజీ ఎంపి అయినప్పటికీ నాతో ఒక్కసారి కూడా సంప్రదించలేదన్నారు. ఆత్మగౌరవ సభలకు సమాచారం ఇవ్వకున్నా, అవమానాలను దిగమింగానని, ఆ విషయం మీకు తెలిసి మౌనంగా ఉన్నారు. దీంతో మునుగోడు ఉప ఎన్నికల్లో నా అవసరం పార్టీకి లేదనిపించింది. అందుకే బాధరతో రాజీనామా చేస్తున్నానని లేఖలో పేర్కొన్నారు.



శనివారం మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

# ఇతర రాష్ట్రాల్లో కన్నీరు.. తెలంగాణలో పన్నీరు

≫ అనుకూల విధానాలు లేవన్నారు. రైతు కండువాను చూపి దేశంలో ఓట్లకోసం తిరిగే నాయకులు చాలామంది ఉన్నారన్నారు. నూకలు తినమన్న వారి తోకలు కత్తిరించాలని సూచించారు. ఆహార సూచీలో దేశాన్ని 107వ స్థానంలో నిలబెట్టారని, దక్షణాసియాలో భారత్‌ను పాకిస్తాన్, బంగ్లాదేశ్, నేపాల్ తరువాత స్థానంలో నిలబెట్టిన ఘనత కేంద్రానిదేనని విమర్శించారు. రాజకీయాల్లో బొడ్డూడని వారు సైతం కేసీఆర్‌ను విమర్శించడం సిగ్గుచేటన్నారు. గతంలో రైతు ఆత్మహత్యలలో పాలమూరు, నల్లగొండ జిల్లాలది అగ్రస్థానమని, కానీ ప్రస్తుతం వరి దాన్యం ఉత్పత్తిలో నల్లగొండ అగ్రస్థానం దక్కించుకుందని దీనికి కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన రైతు అభివృద్ధి కార్యక్రమాలే కారణమన్నారు. నాడు కరెంటు ఉంటే వార్త... నేడు కరెంటు పోతే వార్త. స్వాతంత్ర భారతదేశంలో రైతుబంధు ఇవ్వాలని ఆలోచన చేసిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని చెప్పారు. రైతుబంధు కింద 68వేల కోట్లు ఇచ్చామని, రైతుబీమా కింద 5 లక్షలు ఇస్తున్నామని వివరించారు. 24 గంటల ఉచిత కరెంటుకు ఏటా 10,500 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. 2014లో తమకు అధికారం ఇస్తే రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని మోడీ చెప్పారని, కానీ వేలు, లక్షల రెట్లు ఆదాయం మాత్రం ఆదానికి పెరిగిందన్నారు. ఒక్కడు ధనవంతుడు అయితే ప్రజలు ధనవంతులు కారని, పల్లెజీవితాలను బలోపేతం చేయడం ద్వారా ప్రజలను బలోపేతం చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. తెలంగాణలో ఉత్పత్తి అయ్యే దాన్యాన్ని కొనలేక కేంద్రం చేతులెత్తేసిందని విమర్శించారు. తాము వడ్లు కొనమని, తెలంగాణ ప్రజలకు నూకలు తినడం నేర్పమని కేంద్ర మంత్రి అవహేళన చేశారని ఆయన మండిపడ్డారు. రైతుల చైతన్యాన్ని మోడీ తక్కువ అంచనా వేశారన్నారు. మోటర్ల వద్ద మీటర్లు పెట్టాలని మోడీ చెప్పారని తన గొంతులో ప్రాణం ఉండగా... మీటర్లు పెట్టమని కేసీఆర్ తెగేసి చెప్పారన్నారు. ప్రీపెయిడ్ మీటర్లు రైతాంగానికి గొడ్డలిపెట్టుగా ఆయన వర్ణించారు. దాన్యం కొనుగోళ్లను ప్రైవేటీకరిస్తామని కేంద్రం చెబుతోందని, అలా జరిగితే మన మరణ శాసనం మనమే రాసుకోవడమేనన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖామాత్యులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, విద్యాశాఖా మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.

# ప్రాంతీయ భాషల్లోకి రావాలి

≫ న్యాయం అందుతుందని అన్నారు. ప్రాంతీయభాషల అన్వయింపువల్ల నిరుపేద ప్రజలుకూడా న్యాయపరిభాషను సులువుగా అర్థంచేసుకోగలుగుతారని అన్నారు. అలాగే రాష్ట్రాల్లోని వివిధ జైళ్లలో మగ్గుతున్న అండర్‌ట్రయల్ ఖైదీలపట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని రాష్ట్రప్రభుత్వాలకు ప్రధానిసూచించారు. కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరెన్ రిజిజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మోడీ మాట్లాడుతూ ప్రజలకు ప్రజలపై నమ్మకం పెరగాలని, ప్రభుత్వం తమ ప్రభుత్వం అన్న భావన కలగాలని సూచించారు. గడచిన ఎనిమిదేళ్లలో సుమారు 1500కిపైగా అసంబద్ధమైన చట్టాలను రద్దుచేసామని ఈ చట్టాలన్నీ బ్రిటిష్ పాలననాటి చట్టాలని, సులభశైలి జీవనం కోసం సృజనాత్మక ఒరవడిని పెంచేందుకుగాను సుమారు 32వేలకుపైగా పత్రాలను కూడా తగ్గించామన్నారు. సత్వరన్యాయం జరిగితే ప్రజల్లో రాజ్యాంగసంస్థలపట్ల మరింత విశ్వాసం పెరిగి బలపడతాయన్నారు. ఆజాదీకా అమృత్‌కాల్ తరుణంలో మనం సత్వర న్యాయంయఅందించే దిశగా సమిష్టికృషిచేయాలనిసూచించారు. గ్రామాల్లో ఇప్పటికే ప్రత్యామ్నాయ వివాదాలపరిష్కార యంత్రాంగాన్ని సుదీర్ఘకాలంగా కొనసాగిస్తున్నామని రాష్ట్రస్థాయిలో కూడా ఈ వ్యవస్థను అన్వయింపచేయాలన్నారు.

కొన్ని దేశాల్లో అయితే ఒక చట్టం చేసేముందు న్యాయసూత్రాలను సాంకేతికపరిభాషతో సహా ముందు సమగ్రంగా వివరిస్తారని, రెండో వ్యవస్థలోప్రాంతీయభాషల్లో వీటిని అనువదింపచేయడంవల్ల సామాన్యమానవుడుసైతం అర్థంచేసుకునేరీతిలో రూపొందిస్తారని అన్నారు. ఇదే వ్యవస్థ ఇపుడు భారత్‌కు సైతం అవసరం అవుతుందని కొత్తచట్టాలను రూపొందించేక్రమంలోప్రాంతీయ భాషల అన్వయింపు ఎంతైనా అవసరమన్నారు. ప్రభుత్వం, పార్లమెంటు, న్యాయస్థానాలు ఈమూడూ కూడా ఒకే తల్లి బిడ్డలని చెప్పినమోడీ మూడింటా విభిన్నరీతిలో విధులున్నప్పటికీ రాజ్యాంగంలో వీటిపాత్ర కీలకమన్నారు. న్యాయవ్యవస్థలో ఆధునిక సాంకేతికత ముఖ్యమని మహమ్మారికాలంలో ఆధునిక టెక్నాలజీ సాయంతోనే కేసుల విచారణజరిగిందన్నారు.

ఇకోర్టుల మిషన్ దేశంలో శరవేగంగా రూపొందుతోందని, వర్చువల్ విచారణ ఇపుడు న్యాయవ్యవస్థలోభాగంగా మారిందన్నారు. కేసులు ఈఫైలింగ్‌కూడా వేగవంతం అయిందన్నారు. దేశంలో 5జి రాక వేగవంతం అవుతున్నందున ఈ వ్యవస్థలు కూడా మరింత వేగంగా మారతాయన్నారు. కొన్ని రాష్ట్రాలు ఇప్పటికే అప్‌డేట్ అయ్యాయని మరికొన్ని రాష్ట్రాలు ఆధునిక సాంకేతికతకు అప్‌డేట్ అవుతున్నాయని ప్రధాని మోడీ పేర్కొన్నారు.

### వారం - వర్జ్యం

**16-10-2022 ఆదివారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తె చిత్త
సప్తమి పూర్తి; ఆరుద్ర రా.01-15
వర్జ్యం ఉ.08-04 ల 09-49
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

### వార్తాఫలం

**మేషం:** శుభ వార్తలు వింటారు. సాహస నిర్ణయాలు అమలు చేస్తారు. గృహ ప్రాప్తి.

**వృషభం:** ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వృధా ఖర్చులుంటాయి.

**మిథునం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభించకపోవచ్చు. సమన్వయం పాటించండి.

**కర్కాటకం:** వాక్చాతుర్యంతో అన్ని పనులు పూర్తి చేస్తారు. నూతన వాహన యోగం.

**సింహం:** అన్ని వ్యవహారాల్లో మీదే పైచేయి. మొండి బాకీలు వసూలవుతాయి.

**కన్య:** వ్యవసాయదారులకు బాగుంటుంది. కుటుంబంలో కలతలకు ఆస్కారం.

**తుల:** సాహిత్య సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. కళాకారులకు సన్మాన యోగం.

**వృశ్చికం:** మొండి బాకీలు వసూలు. విద్యార్థులకు శ్రమ అధికం.

**ధనుస్సు:** శక్తి సామర్థ్యాలకు తగిన గుర్తింపు లభిస్తుంది. క్రీడాకారులకు బాగుంటుంది.

**మకరం:** చోర భయం పొంచి వుంది. ఉద్యోగులకు స్థాన చలనం/పదోన్నతి.

**కుంభం:** అదనపు ఆదాయ మార్గాలు లభిస్తాయి. ఆలోచనలు ఫలిస్తాయి.

**మీనం:** పెట్టుబడులు లాభిస్తాయి. నూతన విషయాలు తెలుసుకుంటారు.గృహ యోగం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 'సుప్రీం' స్టే

≫ దాంతో,వారంతా జైలులో ఉండాల్సిందే.. తన శారీరక వైకల్యాన్ని దృష్టిలో ఉంచుకొని తనను గృహ నిర్బంధానికి పరి మితం చేయాలన్న సాయిబాబా అభ్యర్థనను కూడా సుప్రీంకోర్టు తిరస్కరించింది. బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో శుక్రవారం పిటిషన్ వేసింది. దానిపై విచారించిన జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ బేల ఎం త్రివేది ధర్మాసనం హైకోర్టు తీర్పు అమలుపై స్టే విధిస్తూ శనివారం ఆదేశాలు జారీచేసింది. తమ విడుదల విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వ అభ్యంతరాలపై నాలుగు వారాల్లోగా స్పందన తెలియజేయాలని సాయిబాబా తోపాటు మిగతా ఐదుగురిని సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశించింది. దీనిపై తదుపరి విచారణను డిసెంబర్ 8కి వాయిదా వేసింది. సుప్రీంకోర్టు తాజా ఆదేశాలతో ఈ కేసులో ఇప్పటికే జీవిత ఖైదు పడిన వీరంతా జైలులోనే ఉండాల్సి ఉంటుంది.సాయిబాబాతోపాటు మిగతా ఐదుగురికీ ఈ కేసులో 2017లో గడ్చిరోలీ సెషన్స్ కోర్టు జీవిత ఖైదు విధించింది. ఈ కేసులోని నిందితులకు మావోయిస్టులతో సంబంధాలున్నాయని, దేశంపై యుద్ధం చేస్తున్నారంటూ పోలీసులు అభియోగాలు నమోదు చేశారు. దాంతో, పలు సెక్షన్ల కింద వీరికి సెషన్స్ కోర్టు జీవిత ఖైదు విధించింది.

# ఆకలో రామచంద్రా!

≫ నిలువగా, ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న పాకిస్థాన్ 99వ స్థానంలో నిలిచింది. నేపాల్ 81, బంగ్లాదేశ్ 84 స్థానాల్లో నిలిచాయి. చివరిదైన 121వ స్థానంలో యెమెన్ నిలిచింది. గతేడాది 116 దేశాల్ని లెక్కలోకి తీసుకోగా భారత్ 101వ స్థానంలో నిలిచింది. జిహెచ్ఐ వార్షిక నివేదికను కన్‌సర్న్ వరల్డ్‌వైడ్, వెల్తుంగర్‌లైఫ్ సంయుక్తంగా రూపొందించాయి. ప్రపంచ దేశాల్లో ఆకలిస్థాయిలు, పోషకాహార లోపాలులాంటివాటిని పరిగణనలోకి తీసుకొని ర్యాంకులిస్తారు. ప్రపంచ ఆకలి సూచీలో చైనా, టర్కీ, కువైట్‌సహా 17 దేశాలు మెరుగైన స్థానాల్లో నిలిచాయి. ఈ దేశాల జిహెచ్ఐ స్కోర్ 5 కంటే తక్కువగా ఉంది. ఎంత తక్కువ ఉంటే అంతగా ఆదేశ ప్రజలు బాగున్నట్లు లెక్క. భారత్ జిహెచ్ఐని పరిశీలిస్తే 2000 సంవత్సరంలో 38.8గా ఉంది. 2007లో 36.4గా నమోదైంది.2014 నుంచి2022 వరకు 28.2 నుంచి 29.1 పాయింట్లు స్కోర్ చేసింది. 2022లో 29.1 పాయింట్లు నమోదయ్యాయి. గతేడాది ఆకలి సూచీ నివేదికను రూపొందించినతీరును భారత్ తప్పు పట్టింది. కాగా, తాజాగా వెల్లడైన నివేదికపై కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం ట్విట్టర్ వేదికగా స్పందించారు. చిన్నారుల్లో కనిపిస్తున్న పోషకాహార లోపం, ఆకలి, ఎదుగుదల లోపంవంటి వాటిని ప్రధానిమోడీ ఎప్పుడు ప్రస్తావిస్తారు..? అంటూ ఆయన ప్రశ్నించారు. దేశంలో 22 కోట్ల 40 లక్షల మంది ప్రజలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారని చిదంబరం పేర్కొన్నారు.

# దేశ ఆర్థిక వ్యవస్థలో మానవవనరుల అధికారుల పాత్ర కీలకం

- గవర్నర్ తమిళిసై సౌందరరాజన్
- నల్సార్‌లో హెచ్ఆర్‌లకు శిక్షణ ఇవ్వటం అభినందనీయం

**శామీర్‌పేట, అక్టోబరు 15, ప్రభాతవార్త:** భారత దేశ ఆర్థిక వ్యవస్థలో కాలానుగుణంగ త్వరితగతిన మానవ వనరుల నైపుణ్యాలను తీర్చి దిద్దాల్సిన అవసరం ఎంతో ఉందని, మానవ వనరుల అధికారుల పాత్ర కీలకమని రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం మేడ్చల్ జిల్లా శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలో నల్సార్, సొసైటీ ఫర్ హ్యూమన్ రిసోర్సు డవలప్‌మెంట్ (ఎస్‌హెచ్‌ఆర్‌డి) సంయుక్తంగ 2020 నూతన కార్మిక చట్టాలపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమం ముగిసింది. ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న 100 ప్రముఖ పారిశ్రామిక సంస్థల్లోని సుమారు 200మంది మానవ వనరుల అధికారులకు సర్టిఫికెట్స్‌ను, అవార్డులను గవర్నర్ డాక్టర్ తమిళిసై అంద జేశారు. ఈ సందర్భంగ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ మాట్లాడుతూ అతివేగంగ పురోగమిస్తున్న భారత దేశం ఆర్థిక వ్యవస్థలో మానవ వనరుల అధికారుల పాత్ర ముఖ్యమైందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించిన నల్సార్ వారిని గవర్నర్ అభినందించారు. దేశంలో యువతదే కీలకంగ మారిందని అన్ని రంగాలల్లో రాణిస్తున్నారన్నారు. స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసు కోవాలన్నారు. దేశ పురోభివృద్ధి కొనసాగుతుందని, ప్రజలను చైతన్యం చేయాల్సిన అవసరం ఉందని గవర్నర్ అన్నారు. నల్సార్ ఇన్‌చార్జి వైస్‌చాన్స్‌లర్ ప్రొ.వి. బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ సామాజిక బాధ్యత కేవలం పరిశ్రమలకే పరిమితం కాకుడదని, విద్యాలయాలు కూడ చొరవ తీసుకోని తమ వంతుగా కృషి జరగాలని, తరగతి గదులకే పరిమితం కాకుండ సామాజిక అభివృద్దిలో భాగస్వాములు కావాలన్నారు. నల్సార్ చేపట్టినటు వంటి పలు సామాజిక అభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు. హెచ్ఆర్ లీడర్స్ శిక్షణా కార్యక్రమాన్ని డిఒఎంఎస్, నల్సార్, ఎస్‌హెచ్ఆర్‌డి వారు జాయింట్‌గ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్సార్ లా యూనివర్సిటీ ఆ హెడ్ డిపార్ట్‌మెంట్ నల్సార్ ప్రొ.విధులతారెడ్డి, హెచ్ఆర్ ఆపరేషన్స్,టెక్నాలజీస్, వైస్‌ప్రసిడెంట్ రమేశ్ మంతన, ఎస్‌హెచ్ఆర్‌డి కో-ఫౌండర్ ఇందు మాదవి, పలువురు ప్రొఫెసర్స్,సిబ్బంది, ప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



నల్సార్‌లో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, నల్సార్ ఇన్‌చార్జి వైస్‌చాన్స్‌లర్ వి.బాలకిష్టారెడ్డి తదితరులు

## తెలంగాణలో పిఎఫ్ఐ దాడులకు అవకాశం.. జాగ్రత్తలు తీసుకోండి

### రాష్ట్ర పోలీసులను అప్రమత్తం చేసిన ఇంటెలిజెన్స్ అధికార వర్గాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 15:** తెలంగాణ ఇంటెలిజెన్స్ అధికారులు అప్రమత్తమయ్యారు. పిఎఫ్ఐ(పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా) కార్యకర్తలు దాడులు చేసే ప్రమాదముందని తెలంగాణ ఇంటెలిజెన్స్ అధికారులు హెచ్చరించారు. కేరళ, తమిళనాడులో ఆర్ఎస్ఎస్, హిందూ ధార్మిక సంస్థలకు చెందిన ప్రతినిధులు, కార్యకర్తలపై దాడులకు పిఎఫ్ఐ ప్రణాళిక రచించినట్లు తెలుస్తోంది. ఈ రెండు రాష్ట్రాల్లో పిఎఫ్ఐ కార్యకర్తలు పన్నిన కుట్రను అక్కడి పోలీసులు భగ్నం చేశారు. ఈ మేరకు తెలంగాణలో కూడా దాడులు జరిగే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ అధికారులు హెచ్చరించారు. టిఆర్ఎస్‌ను టార్గెట్ చేసుకొని దాడులు చేసే ప్రమాదం ఉందని నిఘా వర్గం దర్యాప్తులో తేలింది. పిఎఫ్ఐ.అనుబంధ సంస్థలపై నిఘా ఉంచాలని పోలీసులను ఇంటెలిజెన్స్ అధికారులు తెలియపరిచారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని, ఈ మేరకు జాగ్రత్తలు తీసుకోవాలని నిఘా అధికారులు సూచించారు..ఈ నేపథ్యంలో ఆర్ఎస్ఎస్,హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధులను పోలీసులు అప్రమత్తం చేశారు. పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా దాని అనుబంధ సంస్థలు చట్ట విరుద్ధమైన సంస్థలు అని కేంద్రం ప్రకటించిన సంగతి తెలిసిందే. చట్ట విరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం(యుఏపీఏ) కింద పీఎఫ్ఐపై అయిదేళ్ల పాటు నిషేధం విధిస్తున్నట్లు కేంద్ర హోమ్‌శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. పిఎఫ్ఐ రహస్య అజెండాను అమలు చేస్తూ ఒక వర్గాన్ని ప్రభావతం చేస్తోందని ఈ నోటీసులో పేర్కొంది.

గత నెల ఎన్ఐఏ అధికారులు దేశ వ్యాప్తంగా పలు చోట్ల దాడులు చేసి పీఎఫ్ఐ కార్యకర్తలను అరెస్ట్ చేశారు. నగరంలోని పాతబస్తీలో ఉన్న పిఎఫ్ఐ కార్యాలయాన్ని సీజ్ చేశారు. విదేశాల నుంచి నిధులు అందుకుంటున్న పిఎఫ్ఐ ప్రతినిధులు... మత ఘర్షణలు సృష్టించేందుకు వాటిని వినియోగిస్తున్నట్లు ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది. దేశ వ్యాప్తంగా పలువురు పిఎఫ్ఐ కార్యకర్తలను అరెస్ట్ చేసిన ఎన్ఐఏ అధికారులు వాళ్ల నుంచి కీలక సమాచారం సేకరించారు. పిఎఫ్ఐని నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతీకారంగా పిఎఫ్ఐ కార్యకర్తలు దాడులకు దిగే ప్రమాదం ఉందని ఇప్పటికే కేంద్ర ఇంటెలిజెన్స్ అధికారులు సైతం రాష్ట్రాలను అప్రమత్తం చేశారు.

## కన్నుల పండువగా తిరుమలేశుని పుష్పయాగం

- ముగిసిన శ్రీవేంకటేశ్వరస్వామి వైభవోత్సవాలు
- శ్రీనివాసుని కళ్యాణానికి భారీగా తరలివచ్చిన భక్తులు



శ్రీనివాసునికి పుష్పయాగం

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 15, ప్రభాతవార్త:** ఈనెల 11 నుండి అత్యంత వైభవంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన శ్రీవేంకటేశ్వర వైభవోత్సవాలు శనివారం రాత్రితో ముగిశాయి. ఆఖరి రోజు కావటంతో శ్రీవేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, కళ్యాణం నిర్వహించారు. ఉదయం నిర్వహించిన పుష్పయాగంకు, రాత్రి నిర్వహించిన స్వామి వారి కళ్యాణంకు భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ప్రకృతి వైపరిత్యాల నుండి భక్తులను కాపాడాలని ప్రార్థిస్తూ భూమాతను ప్రసన్నం చేసుకునేందుకు వైష్ణవాలయాలలో ఈ పుష్పయాగం నిర్వహిస్తూ ఉంటారు. అంతేకాకుండా ఉత్సవాలలో స్వామి వారికి ఏమైనా లోపాలు జరిగిఉన్నా, ఏవైనా పొరపాట్లు జరిగినా వాటికి ప్రాయశ్చిత్తంగా కూడా ఈ పుష్పయాగం నిర్వహిస్తూ ఉంటారు. ఈ సందర్భంగా 108 సార్లు విష్ణు గాయత్రి మంత్రాన్ని పఠించటంతోపాటు అర్చకుల వేదమంత్రోచ్చారణలతో మూడు టన్నులు రకరకాల సుగంధ పరిమళ పుష్పాలతో శ్రీదేవీ, భూదేవీ సమేత శ్రీనివాసునికి జరిగిన పుష్పార్చనను చూసి భక్తులు మైమరిచిపోయారు. ఈ ముగింపు వేడుకలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ ఓబీసీ మోఆర్చ జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్ హాజరయ్యారు.

## పోలీసులను సైతం వదలని సైబర్ నేరగాళ్లు!

**కుషాయిగూడ అక్టోబరు 15, ప్రభతవార్త:** సైబర్ నేరగాళ్ళ అరాచకాలు పోలీసులను సైతం వదలని విధంగా అభివృద్ధి చెందుతున్న సంఘటన కుషాయిగూడ పోలీస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చర్లపల్లి కేంద్ర కారాగారంలో డిప్యూటీ సూపరింటిండెంట్‌గా పనిచేస్తున్న చింతల దశరథంకు ఈ నెల 14న వాట్సప్ కాల్ వచ్చింది. ఓ అందమైన అమ్మాయి డీఎస్పిని సైతం ఫోన్ కాల్ ద్వారా మాయ చేసి తను బట్టలు విప్పుతూ మీరు సైతం ఇవ్వాలంటూ ప్రేరేపించిన సంఘటన ఆశ్చర్యానికి గురి చేసింది. సదరు డీఎస్పిని సైతం నగ్నంగా ఉండమంటూ ప్రేరేపాలతో వీడియోలు తీసి సైబర్ నేరగాల్ళు సదరు డీఎస్పిని 35వేల రూపాయలు ఇవ్వమని మొదటగా బ్లాక్‌మెయిల్ చేసి అట్టి డబ్బులు తీసుకున్నారు. అంతటితో ఆగకుండా మరో 65వేలు ఇవ్వకపోతే మీ నగ్న చిత్రాలు యూట్యూబ్‌లో పెడతామంటూ సైబర్ నేరగాళ్ళు బ్లాక్‌మెయిల్ చేయడంతో తప్పనిసరి పరిస్థితుల్లో మరో 65వేల రూపాయలను ఫోన్‌ద్వారా పంపె పరిస్థితి ఏర్పడింది. సైబర్ నేరగాళ్ళ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్తున్న పోలీసులకు సైతం సైబర్ నేరగాళ్ళ మోసానికి గురవుతున్న సంఘటన తీవ్ర ఆందోళనకు గురి చేస్తుంది. తనకు జరిగిన బ్లాక్‌మెయిల్ సంఘటన విషయమై చర్లపల్లి కేంద్ర కారాగారం డీఎస్పి కుషాయిగూడ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## 18 నుంచి ఎడ్‌సెట్ కౌన్సెలింగ్ ప్రారంభం

### రేపు నోటిఫికేషన్ జారీ

### నవంబర్ 14 నుంచి క్లాసులు ప్రారంభం

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 2 సంవత్సరాల బీఈడీ కోర్సులో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎడ్‌సెట్-2022 కౌన్సెలింగ్ ఈ నెల 18 నుంచి ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ రేపు(సోమవారం) విడుదల కానుంది. ఎడ్‌సెట్ అడ్మిషన్ల కమిటీ సమావేశం శనివారం తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఉన్నత విద్యా మండలి కార్యదర్శి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, ఎడ్‌సెట్ అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు పాల్గొన్నారు. ఎడ్‌సెట్-2022 కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను శ్రీనివాసరావు శనివారం విడుదల చేశారు. రేపు(సోమవారం) నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. 18 నుంచి 26 వరకు అభ్యర్థులు తమ వివరాలను ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి అవకాశం కల్పించారు. ఇదే సమయంలోనే ఆన్‌లైన్ సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేయనున్నారు. 26 నుంచి 28 వరకు స్పెషల్ కేటగిరీ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేశారు. అనంతరం 28న అర్హులైన అభ్యర్థుల లిస్టును ప్రకటిస్తారు. 28 నుంచి 30 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. అక్టోబర్ 31న వెబ్ ఆప్షన్ల ఎడిటింగ్‌కు అవకాశమిచ్చారు. నవంబర్ 4న మొదటి ఫేజ్ సీట్ల కేటాయింపు చేస్తారు. సీటు పొందిన విద్యార్థులు నవంబర్ 5 నుంచి 11 వరకు ఆయా కాలేజీల్లో ఒరిజినల్ సర్టిఫికెట్లను సమర్పించి చేరాల్సి ఉంటుంది. నవంబర్ 14 నుంచి రెగ్యులర్ క్లాసులు ప్రారంభం కానున్నాయి.

## 19 నుంచి పిఇసెట్ కౌన్సెలింగ్

### 26, 27 స్పెషల్ కేటగిరీల సర్టిఫికెట్ వెరిఫికేషన్

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించి ఫిజికల్‌ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్(పీఈసెట్)-2022 కౌన్సెలింగ్‌ను ఈ నెల 19 నుంచి ప్రారంభించనున్నారు. కౌన్సెలింగ్‌కు సంబంధించిన షెడ్యూల్‌ను తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యదర్శి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు శనివారం విడుదల చేశారు. పీఈసెట్ అడ్మిషన్ల కమిటీ సమావేశంలో శనివారం తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఉన్నత విద్యా మండలి కార్యదర్శి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, పీఈసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ వి సత్యనారాయణ, అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 19 నుంచి 26 వరకు విద్యార్థులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. 26, 27 తేదిల్లో స్పెషల్ కేటగిరీ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను చేపట్టనున్నారు. 28న అర్హుల అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. 29, 30 తేదిల్లో అర్హులైన అభ్యర్థులు వెబ్ ఆప్షన్లను ఇవ్వడానికి అవకాశం కల్పించారు. 31న అభ్యర్థులు పెట్టిన వెబ్ ఆప్షన్లకు ఎడిట్ ఆప్షన్ కల్పించారు. నవంబర్ 2వ తేదీన మొదటి విడత సీట్ల కేటాయింపు చేస్తారు. నవంబర్ 3 నుంచి 11 వరకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. నవంబర్ 14 నుంచి క్లాసులు ప్రారంభమవుతాయని పీఈసెట్ కన్వీనర్ తెలిపారు.

## వచ్చే ఏడాది డిగ్రీలో కొత్త కోర్సులు

> ఎమర్జింగ్ అండ్ ట్రెండింగ్ కోర్సులు ప్రారంభం
> అధ్యయనానికి ముగ్గురు విసిలతో కమిటీ
> వారి సమావేశంలో నిర్ణయం

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వచ్చే ఏడాది డిగ్రీలో కొత్త కోర్సులను ప్రారంభించనున్నారు. ప్రస్తుత తరుణంలో ఎమర్జింగ్ ఉన్న కోర్సులను ట్రెండింగ్‌లో కొనసాగుతున్న కోర్సులను ప్రవేశ పెట్టాలని తెలంగాణ ఉన్నత విద్యా మండలి భావిస్తోంది. ఇందుకు సంబంధించి ఎమర్జింగ్ అండ్ ట్రెండింగ్‌లో ఉన్న కోర్సులపై అధ్యయనం చేయడం కోసం ముగ్గురు ఉపకుపలతుల(వీసీ)తో కమిటీని ఏర్పాటు చేసింది. శనివారం సాంప్రదాయ డిగ్రీ కోర్సులను అందిస్తున్న 6 యూనివర్సిటీల వీసీల సమావేశం తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో జరిగింది. సమావేశంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ వెంకటరమణ, ఓయూ వీసీ ప్రొఫెసర్ డి రవీందర్, మహాత్మాగాంధీ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ సీహెచ్ గోపాల్‌రెడ్డి, పాలమూరు యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ లక్ష్మికాంత్ రాథోడ్, తెలంగాణ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ రవీందర్ గుప్తా, శాతవాహన యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో ప్రధానంగా వచ్చే ఏడాదిలో డిగ్రీ కొత్త కోర్సులను ప్రారంభించాలని నిర్ణయించారు. అయితే ఏ కోర్సులను ప్రారంభించాలనే దానిపై అధ్యయనం చేయడానికి ముగ్గురు వీసీలతో కమిటీని ఏర్పాటు చేసినట్లు ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి తెలిపారు. ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్, ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ గోపాల్‌రెడ్డి, శాతవాహన యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ మల్లేశంతో కమిటీని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఎమర్జింగ్ అండ్ ట్రెండింగ్‌లో ఉన్న కోర్సులపై అధ్యయనం చేయనుంది. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కొనసాగుతున్న కోర్సులను.. అలాగే ట్రెండింగ్‌లో ఉన్న ఇతర దేశాల్లోని కోర్సులను కూడా అధ్యయనం చేసి వాటిల్లో తెలంగాణ రాష్ట్రంలోని పరిస్థితులకు. విద్యార్థులకు ఏ కోర్సులు ఉపయోగపడతాయో నివేదికను సమర్పించాల్సి ఉంటుంది. వచ్చే ఏడాది(2023) ఫిబ్రవరిలో లోగా నివేదికను పూర్తి చేసి ప్రభుత్వ ఆమోదం తీసుకొని 2023-24 విద్యా సంవత్సరం నుంచి ఆయా కోర్సులను తెలంగాణ రాష్ట్రంలోనూ ప్రారంభించనున్నారు. డిగ్రీ మొదటి సంవత్సరం క్లాసులను ఈ ఏడాదికి సంబందించి ఈ నెల 10 నుంచి ప్రారంభించినట్లు తెలిపారు. అలాగే పీజీ మొదటి సంవత్సరం క్లాసులను ఈ నెల 31 నుంచి ప్రారంభించాలని నిర్ణయించారు. వీసీల సమావేశంలో మాదక ద్రవ్యాలు మరియు సైబర్ నేరాల నివారణకై యూనివర్సిటీల్లో కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. యూనివర్సిటీ స్థాయిలో అవగాహన కల్పించడం కోసం కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కమిటీలో లీగల్‌సెల్ అధికారులు, పోలీస్ అధికారులతోపాటు యూనివర్సిటీ అధికారులు ఉంటారు. యూజీసీ జారీ చేసిన మర్గదర్శకాలను అనుసరించి సైబర్ నేరాలు మరియు డ్రగ్స్ నిరోధించేందుకు గాను విశ్వవిద్యాలయాల స్థాయిలో రెండు క్రెడిట్స్ కోర్సులను ప్రవేశ పెట్టాలని సమావేశంలో నిర్ణయించారు.

## రేపటి నుంచి బిసి స్టడీ సర్కిల్‌లో సివిల్స్ ఉచిత కోచింగ్

### ఎంపికైన అభ్యర్థులు హాజరు కావాలి

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** యూని యన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) నిర్వహించే సివిల్స్ పరీక్షలకు సిద్ధమయ్యే పేద అభ్యర్థులకు టీఎస్ బీసీ స్టడీ సర్కిల్ ఉచిత కోచింగ్ ఇస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా వచ్చే ఏడాది నిర్వహించే సివిల్స్ ఎగ్జిమినేషన్-2023కి ఇచ్చే ఉచిత కోచింగ్‌ను రేపటి(సోమవారం) నుంచి ప్రారంభిస్తున్నట్లు టీఎస్ బీసీ స్టడీ సర్కిల్ డైరక్టర్ కె అలోక్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సివిల్స్ లాంగ్‌టర్మ్ కోచింగ్‌ను ప్రిలిమ్స్‌తోపాటు మెయిన్స్‌కు కూడా ఇవ్వనున్నట్టు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఉచిత కోచింగ్‌ను ఈ నెల 17(సోమవారం) నుంచి ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్న టీఎస్ బీసీ స్టడీ సర్కిల్‌లో కోచింగ్‌ను ఇస్తున్నట్టు చెప్పారు. ఉచిత కోచింగ్‌కు ఇప్పటికే ఎంపికైన అభ్యర్థులు ఉచిత కోచింగ్‌కు హాజరు కావాలని కోరారు. సివిల్స్‌కు సిద్ధమవుతున్న అభ్యర్థులు సక్సెస్ కావడానికి స్పెషల్ యాక్షన్ ప్లాన్‌ను రూపొందించినట్టు అలోక్ కుమార్ తెలిపారు. సివిల్స్‌లో విజయం సాధించడం కోసం అభ్యర్థులకు మోటీవేషన్ క్లాసులను నిర్వహించడానికి మెంటర్స్‌గా గత ఏడాది సివిల్స్ టాపర్స్‌ను ఎంపిక చేసినట్టు తెలిపారు. అలాగే సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతోనూ మోటీవేషన్ క్లాసులను ఇప్పించనున్నట్టు చెప్పారు.


తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (భూసేకరణ) శాఖ

ఫారం-VI
(ప్రాథమిక నోటిఫికేషన్)

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013, కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) మరియు రూల్ 19 సబ్ రూల్(1)ను అనుసరించి

కలెక్టర్ గారి కార్యాలయం ఫైల్ నం. జి1/3842/2022 తేది: 10.10.2022
రెవిన్యూ డివిజనల్ అధికారి ఫైల్ నం. బి/17/2022 తేది: 28.09.2022
గెజిట్ నెంబరు. 108/2022 తేది: 10.10.2022

తెలంగాణ ప్రభుత్వము/జిల్లా కలెక్టర్, సిద్దిపేటగారి ఆదేశానుసారం దిగువ నిర్దిష్ట పరచిన సిద్దిపేట జిల్లాలోని, చిన్నకోడూర్ మండలములోని గోనెపల్లి గ్రామములో ఉన్న భూమి విస్తీర్ణం ఎ.3.10 గుంటలు ప్రజా ప్రయోజన నిమిత్తం అనగా కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా రంగనాయకసాగర్ రిజర్వాయర్ యొక్క RMC-LD4-LM5 కాలువ నిర్మాణం నిమిత్తం కొరకు ఈ దిగువ చూపిన భూమి అవసరం అయి ఉన్నదని భావించినందున భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013లోని సెక్షన్ 11(1) అనుసరించి ఈ ప్రకటన జారీ చేయనైనది. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 35, తేది: 30.06.2017 ద్వారా నీటి పారుదల మరియు కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ శాఖ వారు 10-A అనుసరించి సోషల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ (ప్రజాభిప్రాయ సేకరణ) మరియు ఆహార భద్రతను మినహాయింపు ఇవ్వనైనది.

కావున సిద్దిపేట జిల్లాలోని చిన్నకోడూర్ మండలములోని గోనెపల్లి గ్రామములో విస్తీర్ణం ఎ.3.10 గుంటలు గల భూమి యొక్క వివరములు, ఈ క్రింద చూపిన వారికి భూసేకరణ పనుల ప్రారంభ నిమిత్తం, ప్రాథమిక నోటిఫికేషన్ జారీచేయనైనది.

షెడ్యూల్-I

గ్రామము : గోనెపల్లి మండలం : చిన్నకోడూర్ జిల్లా : సిద్దిపేట

| వ. సం ఖ్య | సర్వే నం. | పట్టా/ ప్రభుత్వ | భూసేకరణ చేయు విస్తీర్ణం | భూమి పట్టాదారు మరియు తండ్రి/ భర్త పేరు | భూమి అనుభవదారు మరియు తండ్రి/ భర్త పేరు | సరిహద్దులు: తూర్పు | పడమర | ఉత్తరం | దక్షిణం | నిర్మాణాలు (రకము, సంఖ్య) బోర్లు/ పైపులు ఏరియా/ బావి/బోర్/ వృక్షములు ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 90 | పట్టా | 0.10 | తాళ్లపల్లి సురేష్ తండ్రి: జంపయ్య | తాళ్లపల్లి సురేష్ తండ్రి: జంపయ్య | VB | 93, 94 | 86, 89 | 91, 92 | - |
| 2 | 90 | పట్టా | 0.10 | తాళ్లపల్లి గణేష్ తండ్రి: జంపయ్య | తాళ్లపల్లి గణేష్ తండ్రి: జంపయ్య | VB | 93, 94 | 86, 89 | 91, 92 | - |
| | మొత్తము | | 0.20 | | | | | | | |
| 3 | 91 | పట్టా | 0.14 | తాళ్లపల్లి సాయవ్వ భర్త: మల్లయ్య | తాళ్లపల్లి సాయవ్వ భర్త: మల్లయ్య | VB | 92 | 90 | VB | - |
| | మొత్తము | | 0.14 | | | | | | | |
| 4 | 92 | పట్టా | 0.04 | గజ్జెల నర్సయ్య తండ్రి: మల్లయ్య | గజ్జెల నర్సయ్య తండ్రి: మల్లయ్య | VB | 187 | 90, 93 | 188 | - |
| | మొత్తము | | 0.04 | | | | | | | |
| 5 | 93 | పట్టా | 0.16 | బండి లింగం తండ్రి: రాములు | బండి లింగం తండ్రి: రాములు | 90, 92 | 186 | 94, 185 | 187 | - |
| | మొత్తము | | 0.16 | | | | | | | |
| 6 | 187 | పట్టా | 0.13 | అమర్ జీత్ రాధాకృష్ణ తండ్రి: కెజి.రాధాకృష్ణ పిళ్ళై | అమర్ జీత్ రాధాకృష్ణ తండ్రి: కెజి.రాధాకృష్ణ పిళ్ళై | 92, 188 | 186, 195 | 93 | 190 | - |
| 7 | 187 | పట్టా | 0.13 | బండి రాజయ్య తండ్రి: పాపయ్య | బండి రాజయ్య తండ్రి: పాపయ్య | 92, 188 | 186, 195 | 93 | 190 | - |
| | మొత్తము | | 0.26 | | | | | | | |
| 8 | 195 | పట్టా | 0.04 ½ | ముస్కిరి జ్యోతి భర్త : రాజు | ముస్కిరి జ్యోతి భర్త : రాజు | 190, 191 | 196, 198 | 186, 197 | VB, 194 | 10-వేప |
| 9 | 195 | పట్టా | 0.07 ½ | ముస్కిరి నర్సయ్య తండ్రి: యాదయ్య | ముస్కిరి నర్సయ్య తండ్రి: యాదయ్య | 190, 191 | 196, 198 | 186, 197 | VB, 194 | - |
| 10 | 195 | పట్టా | 0.11 | మునలి కనుకయ్య తండ్రి: బాలమల్లు | మునలి కనుకయ్య తండ్రి: బాలమల్లు | 190, 191 | 196, 198 | 186, 197 | VB, 194 | - |
| | మొత్తము | | 0.23 | | | | | | | |
| 11 | 196 | పట్టా | 0.14 | బత్తుల మహేష్ తండ్రి: మల్లయ్య | బత్తుల మహేష్ తండ్రి: మల్లయ్య | 195 | 198 | 197 | 195 | - |
| | మొత్తము | | 0.14 | | | | | | | |
| 12 | 198 | పట్టా | 0.05 | సిద్దెంకి మల్లయ్య తండ్రి: ఎల్లయ్య | సిద్దెంకి మల్లయ్య తండ్రి: ఎల్లయ్య | 197, 196 | రోడ్డు | 182, 183 | VB | - |
| 13 | 198 | పట్టా | 0.07 | సిద్దెంకి రాములు తండ్రి: మల్లయ్య | సిద్దెంకి రాములు తండ్రి: మల్లయ్య | 197, 196 | రోడ్డు | 182, 183 | VB | 10-సీతాఫల |
| 14 | 198 | పట్టా | 0.01 | బి.టి. రోడ్డు | బి.టి. రోడ్డు | 197, 196 | రోడ్డు | 182, 183 | VB | - |
| | మొత్తము | | 0.13 | | | | | | | |
| | మొత్తము విస్తీర్ణం | | 3.10 | | | | | | | |

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013, సెక్షన్ 11(1) ప్రకారం సంబంధిత భూయజమానులకు చట్టప్రకారం భూనష్టపరిహారం చెల్లించుటకు గాను నోటిఫికేషన్ జారీచేయనైనది.

భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, సిద్దిపేట మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ భూసేకరణ యూనిట్-1 సిద్దిపేట వారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పని దినములలో కార్యాలయాల పనివేళలలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/జిల్లా కలెక్టర్ సిద్దిపేటగారు ప్రత్యేక ఉప కలెక్టర్, భూసేకరణ యూనిట్-1, సిద్దిపేటగారిని మరియు వారి సిబ్బంది ఇట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్ -12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదేని ప్రదేశములో ప్రవేశించి సర్వే జరిపి భూ కమతాన్ని కొలిచే అధికారం, భూమిని త్రవ్వటానికి లేదా భూ స్వరూపం తెలుపు బోర్ వెయ్యటానికి మరియు అవసరమైన ఇతర చర్యలు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, సిద్దిపేటగారి అనుమతి లేకుండా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిన తేది నుండి ఆ నోటిఫికేషన్‌లో ఉదహరింపబడిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి కొనుగోలు/అమ్మకాలు/తాకట్లకు సంబంధించిన చర్యలు చేపట్టరాదు.

ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ అనంతరం పైన చూపిన భూములలో ఎలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైన భూసేకరణ పై సెక్షన్ 15(1) ప్రకారం అభ్యంతరములు ఉన్నచో, ఇట్టి నోటిఫికేషన్ జారీ చేసిన (60) దినములలో భూసేకరణ అధికారి ముందు వారి అభ్యంతరములు వ్రాతపూర్వకంగా తెలియజేయవచ్చును.

సం/- తహసీల్దారు, చిన్నకోడూర్ మండలము | సం/- ప్రత్యేక ఉప-కలెక్టర్,(భూ.సే.) యూనిట్-1,కాళేశ్వరం ప్రాజెక్ట్, సిద్దిపేట జిల్లా | సం/- అడిషనల్ కలెక్టర్ సిద్దిపేట జిల్లా | సం/-జిల్లా కలెక్టర్, సిద్దిపేట జిల్లా

DIPR Ro.NO: 759/LA/PP/Advt/Pub/2022-23


### ఆదివాసీల హక్కులను హరించే చట్టాల ఉపసంహరణకు

# రైతు ఉద్యమం తరహాలో మరో ఉద్యమం రావాలి

- సామాజిక ఉద్యమకారిణి మేధాపాట్కర్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 15, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ఆదివాసీల హక్కులను హరించే విధంగా చట్టాలను తెచ్చారని, వాటిని తక్షణమే ఉపసంహరించేందుకు దేశవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేయబోతున్నట్లు సామాజిక ఉద్యమకారిణి మేధాపాట్కర్ అన్నారు. శనివారం సాయంత్రం ఆటవీ హక్కుల చట్టాన్ని నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తూ అఃలభారత స్థాయి ఆదివాసీ, రైతు సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం మీడియా ప్రతినిధులతో మేధాపాట్కర్ మాట్లాడుతూ గ్రామసభలకు అధికారాలను ఇచ్చినట్లే ఇచ్చి నిర్వీర్యం చేస్తున్నాయని, అడవిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. అడవి ఉంటేనే నదులుంటాయని, నదుల ప్రవాహం అడవులపై ఆధారపడి ఉందని, కాని ఆ అడవులను లేకుండా చేయడానికి కేంద్రం కుట్ర పన్నుతోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆటవీ సంరక్షణ నియమాలను ఆటవీ సంపద కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టే విధంగా చేసిందని అన్నారు. కేంద్రంతెచ్చిన చట్టాలు ఆదీవాసీలకు ఎటువంటి న్యాయం జరగదని, రక్షించబడదని, అడవి సంపద సంరక్షణకు అందరం ఏకం కావాలన్నారు. 2014 నుంచి ఆటవీ సంపద, ఆటవీ భూముల చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నిస్తే అర్బన్ నక్సల్' అనే ముద్ర మోదీ ప్రభుత్వం వేస్తోందని, ఆటవీ చట్టాల సంరక్షణకు దీర్ఘకాలో ఢిల్లీ రైతు ఉద్యమం'ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగితే తప్ప ప్రభుత్వం దిగివచ్చేలా లేదని అన్నారు. ఎఐకెఎంఎస్ అధ్యక్షుడు వేములపల్లి వెంకట్రామయ్య మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తోందని, ఇందులలో భాగంగానే అడవులను కూడా ప్రైవేటీకరణ చేసే ప్రయత్నం చేస్తోందని అన్నారు. ఇప్పటివరకు దేశంలో ఆదివాసీలు అనుభవిస్తున్న హక్కుల్ని నిర్వీర్యం చేసే విధంగా చట్టాలున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఫలితంగా కొత్తగా పోడు భూములకు పట్టాలు లభించడం ఎండమావిలేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్‌ప్రభుత్వం గడచిన 8 ఏళ్ళలో ఒక్క పోడు భూమికి కూడా పట్టా ఇవ్వలేదని, ఇంతదుర్మార్గం దేశంలో ఏ రాష్ట్రంలో లేదని అన్నారు. 23శాతం పోడు భూములు తెలంగాణలో ఉన్నాయని, కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే పోడు భూముల సమస్యలు గుర్తుకొస్తున్నాయని, కాగా దీనికి సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జీవో 140 సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఉందని, ఈ జీవో వల్ల ఎటువంటి ఉపయోగం లేకుండాపోయిందన్నారు. ఈ సందర్భంగా సమావేశం పలు డిమాండ్‌లను ఆమోదించింది. ఆదీవాసీలకు, పోడు భూములను సాగు చేసుకుంటున్నవారికి హక్కుపత్రాలు ఇవ్వాలనని, ఆదివాసీలపై వేధింపులను ఆపాలని, వారిపై పెట్టిన నిర్భంధ, ఉపా కేసులు ఎత్తివేయాలనని, ఈమూడు ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేసిందది. ఆయా డిమాండ్ల సాధన కోసంఁ అఃలభారత స్థాయిలో సమన్వయ కమిటీ' ద్వారా త్వరలో జాతీయస్థాయిలో సదస్సు ఏర్పాటు చేసుకుని ముందుకు సాగాలని సమావేశం నిర్ణయించింది.

రాష్ట్రస్థాయిలో అన్ని రాష్ట్రాలలో కూడా సదస్సులు నిర్వహిస్తామని, గ్రామస్థాయినుంచి ఈప్రచార కార్యక్రమాన్ని తీసుకెళ్తామని, సదస్సులు నిర్వహించి, తీర్మాణాలు చేసి రాష్ట్రపతితో పాటు గిరిజన శాఖ మంత్రికి, ఎస్టీకమిషన్‌కు పంపించాలని సమావేశం నిర్ణయించింది. ఏ విధంగానైతే రైతు చట్టాలను కార్పొరేట్‌వర్గాలకు అనుకూలంగా తీసుకొచ్చారో అటువంటిదే ఆటవీ సంరక్షణ నియమాలని, ఆ నియమాలను వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేసిందది. అన్ని రాష్ట్రాల్లో సమన్వయకమిటీలు ఏర్పాటు చేయాలని, రైతు ఉద్యమం స్ఫూర్తిగా తీసుకుని అదేస్థాయిలో ఉద్యమాన్ని నిర్మించాలని సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశంలో మాజీ ఎంపి, ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంఛ్ అధ్యక్షుడు మిడియం బాబూరావు, జాగ్‌రిత్ ఆదివాసీ దళిత్ సంఘటన్ ప్రతినిధి మాధురి, మల్కాన్‌గార్జిల్లా ఆదివాసీ సంఘ్ ప్రతినిధి బిజయ్ ఉపాధ్యాయ్, ప్రతిభా షిండే, దయామతిబోర్న్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో ప్రసంగిస్తున్న సామాజిక ఉద్యమకారిణి మేధాపాట్కర్

ప్రస్తుత ఖరీఫ్ (వానాకాలం సాగు) సీజను ఆశ నిరాశల మధ్య కొట్టుమిట్టాడుతోంది. ఖరీఫ్‌సాగు సీజను ముగియగా, దానికి సంబంధించి దిగుబడి అయిన వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా కొన్ని చోట్ల అతి భారీవర్షాలు, మరికొన్ని చోట్ల కరవు పరిస్థితుల నేపథ్యంలో ఈ ఖరీఫ్ సీజను రైతులకు పెద్ద సవాల్‌గా నిలుస్తోంది. ఈ సీజనులో ఆహారధాన్యాలఉత్పత్తి తగ్గే ప్రమాదం ఏర్పడింది. సాగు విస్తీర్ణంతగ్గగా, దీనికి తగినట్లుగా కొన్నిరాష్ట్రాల్లో కురిసిన భారీ వర్షాలతో వివిధ పంటలు దెబ్బతిన్నాయి. వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న తదితర పంటలు నీటి పాలయ్యాయి. ఇక వాతావరణ మార్పుల కారణంగా వివిధ పంటలపై పురుగులు దాడి చేస్తున్నాయి. తెగుళ్ల బారినపడి లక్షలాది రూపాయలు ఖర్చుచేసి ఎన్ని మందులు వాడినా ఫలితం కనిపించక పంట దెబ్బతింటోంది. దీంతో రైతులు మరింత అప్పుల పాలుకావాల్సి వచ్చింది. కాగా తుఫాన్లు, వరదలు, అకాల వర్షాలు, వడగళ్ల వానలు, సహజంగా జరిగే అగ్ని ప్రమాదాలు, తెగుళ్ల వంటి వాటి వల్ల జరిగే పంట నష్టాలకు బీమా రైతులకు తోడ్పాటునిస్తుంది. అయితే రెండేళ్లుగా బీమా పథకాన్ని అమలు చేసేందుకు తెలంగాణ వ్యవసాయ శాఖ ఆసక్తి చూపలేదు. ఆంధ్రప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్, గుజరాత్, జార్ఖండ్ తదితర కొన్ని రాష్ట్రాలు కేంద్ర బీమా పథకస్థానంలో తమ సొంత పథకాలను ప్రారంభించి అమలు చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు కేవలం ఒక్క రూపాయి ప్రీమియంతోనే పంటల బీమాను అమలు చేస్తోంది. కానీ తెలంగాణలో మాత్రం కేంద్ర బీమా పథకాన్ని అమలు చేయకుండా, సొంత బీమా పథకాన్ని తీసుకురాపోవడంతో పంటలు దెబ్బతిన్న రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. ఇటువంటి కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్న అన్నదాతలకు మిగిలిన పంటలకు ఏ మేరకు మద్దతు ధర వస్తుందనేది కలవరానికి గురి చేస్తోంది.

# ఆశ నిరాశల మధ్య ఖరీఫ్

సిహెచ్ వి వి రఘుబాబు

ఈ ఖరీఫ్ సీజనులో వరి తదితర ఆహార ధాన్యాలను ఎక్కువగా పండించే రాష్ట్రాల్లో ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా 2022–23 ఖరీఫ్ సీజనుకు దేశవ్యాప్తంగా మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తి 149.92 మిలియన్ టన్నులకు తగ్గనుంది. ఆహార ధాన్యాల్లో ప్రధానమైన వరిసాగు విస్తీర్ణం దేశంలో 6శాతం తగ్గింది. ఫలితంగా బియ్యం ఉత్పత్తి 104.99 మిలియన్ టన్నులకు పడిపోయే అవకాశం ఉంది. గత ఏడాది ఇదే ఖరీఫ్ సీజనులో 111.76 మిలియన్ టన్నులుగా ఉంది. జార్ఖండ్‌లో ఈ ఖరీఫ్ సీజనులో 23.42 లక్షల ఎకరాలలో వరిసాగు తగ్గింది. మధ్యప్రదేశ్‌లో 15.80 లక్షల ఎకరాలు, పశ్చిమబెంగాల్‌లో 9.12 లక్షల ఎకరాలు, ఉత్తరప్రదేశ్‌లో 6.20 లక్షల ఎకరాలు, బీహార్‌లో 4.92 లక్షల ఎకరాల్లో వరి సాగు తగ్గింది. అయితే ఇదే సమయంలో తెలంగాణలో వరి సాగు 154 శాతం మేర సాగు కావడం విశేషం. ఇక్కడ వరి సాధారణ విస్తీర్ణం42.04 లక్షల ఎకరాలు కాగా, 64.55 లక్షల ఎకరాల్లో సాగైంది. ఇది గత ఏడాది కంటే 2 లక్షల ఎకరాల కంటే ఎక్కువ. ఆంధ్రప్రదేశ్‌లో 36 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. దేశ వ్యాప్తంగా ఈ ఖరీఫ్ సీజన్‌లో పప్పు ధాన్యాల ఉత్పత్తి గత ఏడాది స్థాయి అయిన 8.37 మిలియన్ టన్నులకు చేరుకుంది. కందిపప్పు, మినపప్పు ఉత్పత్తి స్వల్ప తగ్గదల ఉంది. తృణ ధాన్యాల ఉత్పత్తి ఈ ఖరీఫ్ సీజనులో 35.91 మిలియన్ టన్నుల నుండి 36.56 మిలియన్ టన్నులకు చేరుకునే వీలుంది. ఈ కాలంలో మొక్కజొన్న ఉత్పత్తి 22.63 మిలియన్ టన్నుల నుండి రికార్డు స్థాయిలో 23.10 మిలియన్ టన్నులకు చేరుకుంది. ఇక ప్రధాన వాణిజ్య పంట పత్తి సాగు అయితే రికార్డు స్థాయిలో నమోదైంది. ప్రస్తుత 2022–23 సంవత్సరంలో పత్తి ఉత్పత్తి 34.19 మిలియన్ బేళ్లకు పెరుగుతుందని అంచనా. ఇది గత సంవత్సరం 31.20 మిలియన్ బేళ్లుగా ఉంది. అలాగే చెరుకు ఉత్పత్తి ఈ కాలంలో 431.8 మిలియన్ టన్నుల నుండి రికార్డు స్థాయిలో 465.05మిలియన్ టన్నులకు చేరుకోనుంది. తెలంగాణలో ఈ వానాకాలం సీజనులో అన్ని పంటలూ కలిపి 1.36 కోట్ల ఎకరాలు సాగయ్యాయి. ఇది గత ఏడాది కంటే 6 లక్షల ఎకరాలు ఎక్కువ. ఇందులో ఆహార ధాన్యాలు 77.78 లక్షల ఎకరాల్లో సాగు కాగా, వీటిలో ప్రధానంగా వరి రికార్డు స్థాయిలో 64.54 లక్షల ఎకరాల్లో వేశారు. కందులు, పెసర్లు, మినుములు వంటి పప్పు ధాన్యాలు 6.59 లక్షల ఎకరాలు, మొక్కజొన్న 6.21 లక్షల ఎకరాల్లో, పత్తి 50 లక్షల ఎకరాలు, సోయాబీన్ 4.33 లక్షల ఎకరాల్లో సాగయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఈ సీజనులో 1.15 కోట్ల ఎకరాల్లో వివిధ పంటల



సాగయ్యాయి. వీటిలో ఆహార ధాన్యాలు 47.50లక్షల ఎకరాలు కాగా, ఇందులో వరి ఒక్కటే 36 లక్షల ఎకరాల్లో సాగైంది. అలాగే పత్తి 15.62 లక్షల ఎకరాలు, వేరుశెనగ 12.67 లక్షల ఎకరాలు, కంది 5.87 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. కాగా అతి భారీవర్షాలు, వరదల కారణంగా తెలంగాణ వ్యాప్తంగా దాదాపు 14 లక్షల ఎకరాల్లో పత్తి, వరి, సోయా, మిర్చి, మొక్కజొన్న తదితర పంటలుదెబ్బతిన్నాయి. మరో 2.5 లక్షల ఎకరాల్లో పంటలపై ఇసుక, బురద మేటలు వేశాయి. విత్తిన, మొలక దశలో ఉన్న వివిధ రకాల పంటలు నీటిలో నానిపోయాయి. మొలక దశలో ఉన్న సమయంలో కుండపోత వర్షాలతో పత్తి పంటలో వరద నీరు నిలిచిపోయింది. పత్తి, సోయా, మొక్కజొన్న వంటి పైర్లు చిన్న మొక్కల దశలో ఎక్కువ రోజులు నీటిలో మునిగి ఉన్న కారణంగా అధిక తేమను తట్టుకోలేక అవి చనిపోయాయి. మొక్కజొన్న మొలక దశ నుండి మొక్కలు ఎత్తు దశలో ఉండగా ముంపు నీటిని తట్టుకునే పరిస్థితి లేకుండా పోయింది. చేలల్లో నీరు చేరడంతో పెసర, కంది తదితర ఆరుతడి పంటలు మురిగి పోయాయి. ఈవిధంగా వర్షాలతో దెబ్బతిన్న పంటల విలువ సుమారు రూ.1,200 కోట్ల రూపాయల వరకూ ఉంటుందని అంచనా. దీనికి తగినట్లుగా పంటల మద్దతు ధరలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని రైతులకు గిట్టుబాటయ్యే పరిస్థితి లేకుండా పోయింది. పంటల సాగు నిమిత్తం రైతులు పెడుతున్న పెట్టుబడి వ్యయానికి, మద్దతు ధరలకు ఎక్కడా పొంతన కుదరడం లేదు. డీజిల్, ఎరువుల ధరల కారణంగా ఒక్క ఏడాదిలోనే రైతుకు పెట్టుబడి వ్యయం దాదాపు 30 శాతం పెరిగింది. కానీ పెంచిన మద్దతు ధరకేవలం 6 శాతం లోపే ఉన్నాయి. పంటల సాగు నిమిత్తం అయ్యే ఖర్చులను లెక్కలోకి తీసుకోకుండా మద్దతు ధరలను నిర్ణయిస్తుండడంతో అన్నదాతలు దగాకు గురవుతున్నారు. వ్యవసాయ ఉత్పత్తులను అమ్ముకునే వ్యాపారులు తామే కొనుగోలు చేసిన దానిపై రవాణా, గ్రేడింగ్, లాభం వంటి వాటిని పరిగణలోకి తీసుకుని వాటికి ధరలను నిర్ణయిస్తూ లాభాలను ఆర్జిస్తుండగా, వాటిని పండించిన రైతులకు మాత్రం మద్దతు ధరలు నిర్ణయించుకునే అధికారం లేకపోవడంతో వారికి కనీసం పెట్టుబడివచ్చే పరిస్థితి లేకుండాపోయింది. వరి మద్దతు ధర గత ఏడాది కంటే పెరిగింది క్వింటాలుకు కేవలం రూ.100 మాత్రమే. గత ఏడాది రూ.1,940 ఉండగా, ఇపుడు రూ.2,040 మద్దతు ధరగా ఉంది. మద్దతు ధర ప్రకటించిన వాటిల్లో గరిష్ఠంగా నువ్వులకు రూ.523 పెంచగా, కనిష్ఠంగా మొక్కజొన్నకు రూ.92 పెరిగింది. వ్యవసాయ ఉత్పత్తుల వ్యయం, ధరల కమిషన్ (సిఏసిపి) ప్రతీ ఏటా పంటలకు మద్దతు ధర ఎంత ఉండాలో నివేదిస్తుంది. ఇది అసమగ్రమే అయినా దీన్ని సైతం కేంద్రం పరిగణనలోకి తీసుకోవడం లేదు. 2022 నివేదికలో క్వింటా ధాన్యాన్ని పండించడానికి రైతుకు అయ్యే సమగ్ర ఖర్చుకు అదనంగా 50శాతం మేర మద్దతు ధరను ప్రకటించాలని స్పష్టం చేసింది. అయితే దీన్ని పట్టించుకోకుండా కేవలం ఉత్పాదకాలకు పెట్టే ఖర్చు, దానికి రైతు కుటుంబ శ్రమను మాత్రమే పరిగణలోకి తీసుకుని మద్దతు ధరను నిర్ణయించింది. క్వింటా సాధారణ రకం వరిధాన్యాన్ని ఉత్పత్తి చేయడానికి రైతుచేసే సమగ్ర వ్యయం రూ.1,805గా పేర్కొనగా, దానికి 50 శాతం కలిపి మద్దతు ధరను నిర్ధారిస్తే క్వింటా వరి ధాన్యం మద్దతు ధర రూ.2,707.50 అవుతుంది. కానీ ఉత్పాదాలకు పెట్టే ఖర్చు, రైతు కుటుంబ శ్రమను కలిపి రూ. 1,360లనే ప్రామాణికంగా తీసుకుని క్వింటా వరికి రూ. 2,040 నిర్ణయించడంతో క్వింటాలుకు 667.50 రూపాయల మేర కోత పడుతోంది. ఎకరానికి 20 క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వస్తే రైతుకు రూ.13,350 నష్టం వస్తుంది. ఈ విధంగా ఈ ఖరీఫ్ సీజనులో ఆంధ్రప్రదేశ్‌లో వరి రైతులకు కలిగే నష్టం సుమారు రూ.5 వేలకోట్లు, తెలంగాణలో రూ.9,100 కోట్లు ఉంటుందని అంచనా. ఒక్క సోయా బీన్ మినహా మిగిలిన అన్ని పంటలది ఇదే పరిస్థితిగా ఉంది. పెసరలు క్వింటా సాగుకు రూ.10,217 వ్యయం అవుతుంటే మద్దతు ధర మాత్రం రూ. 7,755 ఉంది. గత ఏడాదితో పోలిస్తే పెసరకు మద్దతు ధర 6.5 శాతమే పెరిగింది. అలాగే కంది క్వింటా సాగుకు రూ.12,016 ఖర్చవుతుండగా, మద్దతు ధర రూ.6,600, వేరుశెనగకు రూ.6,615 రూపాయలు వ్యయం చేస్తుండగా, 5.4 శాతం రూ.5,850, జొన్నకు రూ.12,595 ఖర్చవుతుండగా, 8.4 శాతం రూ. 2,970, పత్తికి రూ.6,500 వ్యయం చేస్తుండగా, 6.1 శాతంగా రూ.6,080, మొక్కజొన్న పంటకు రూ.2,258 పెట్టుబడి పెడుతుండగా, 4.9 శాతంగా రూ.1,962 మద్దతు ధరలు ఉన్నాయి. అయితే సోయాబీన్ సాగుకు మాత్రం ప్రాధాన్యత నిచ్చింది. సోయాబీన్‌కు రూ.3,664 ఖర్చు చేస్తుండగా, 8.8 శాతం మేర మద్దతు ధరను రూ.4,300 ఉంది. ఈవిధంగా అత్యధికంగా సాగు చేసే పంటలకు నామమాత్రంగానే మద్దతు ధర ఉండటంతో ఈ ఖరీఫ్ రైతులకు ఎంత వరకూ కలిసొస్తుందనేది అనుమానమే అవుతోంది. ●

# పిల్లిపోరు, పిల్లిపోరు..

మహారాష్ట్ర

ఎ.వి.వి ప్రసాద్

ఉద్ధవ్ ఠాకరే, ఏక్‌నాథ్ షిండేల మధ్య నలుగుతున్న శివసేన పార్టీని తాజాగా వచ్చిన ఉప ఎన్నికలు కొత్త మలుపు తిప్పాయి. పార్టీ నాదంటే నాదని వారిద్దరు తన్నుకొంటున్న దశలో ఉపఎన్నిక రావడంతో, ఎవరు ఏ పేరుతో పోటీకి దిగాలనేసంశయం ఏర్పడింది. మా నాన్న స్థాపించిన పార్టీ గనుక నాకే చెందాలంటూ ఉద్ధవ్ హైకోర్టుకు వెళ్లారు. వారసత్వంగాపార్టీ తనకే చెందాలన్నది ఆయన డిమాండ్. అయితే మెజారిటీ శివసైనికులు తనతో ఉన్నందున పార్టీపై హక్కు తనకే ఉన్నదని షిండే పోరాటం. ఇద్దరూ కోర్టులో తేల్చుకుందామనుకుంటుండగా ఉపఎన్నిక రావడంతో పిల్లిపోరు, పిల్లిపోరు పిట్ట తీర్చిందన్నట్లుగా ఎన్నికల కమిషన్ వారిద్దరికి కొత్తపేర్లు, కొత్త గుర్తులు కేటాయించడంతో కథ కొత్త మలుపు తిరిగింది. వారిద్దరిలో ఎవరు శివసేనాధిపతులన్నది ఇక ఓటర్లు తేల్చవలసి ఉంది. అసలు శివసేన పేరుగాని, ఆ పార్టీ ఎన్నికల గుర్తు అయిన విల్లంబులను పక్కన పెట్టి ఆ రెండు వర్గాలకు కొత్త పేర్లను, కొత్త ఎన్నికల గుర్తులను ఇసి కేటాయించడంతో వారిప్పుడు కొత్తగా ఓటర్ల వద్దకు వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడింది. కొన్ని దశాబ్దాల క్రితం బాల్‌థాకరే 1966లో శివసేన పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత మహారాష్ట్రలోనే గాక, జాతీయంగా కూడా ఆ పార్టీ పలురికార్డులనే సృష్టించింది. పార్టీ స్థాపకుడుగా బాల్‌థాకరే చక్రం తిప్పినా, ముఖ్యమంత్రి పదవి కోసం ఆయన ఏనాడూ అర్రులు చాచలేదు. అయితే ఆయన మరణాంతరం పార్టీకి అధ్యక్షుడైన ఉద్ధవ్ ముఖ్యమంత్రి పదవికూడాస్వీకరించడంతో పార్టీలో క్రమంగా పెరిగిన వ్యతిరేకత చివరికి ముక్కలయ్యే పరిస్థితి తెచ్చిపెట్టింది. ఇప్పుడు అదికూడాదాటి, పార్టీపేరును కూడా ఎవరూ ఉపయోగించుకోలేని పరిస్థితి ఏర్పడడంతో వారిద్దరికి ఈ ఉపఎన్నికల నుంచే కొత్త చిక్కులు మొదలయ్యాయనిపిస్తుంది. మరో రెండు వారాలలో జరిగే అంధేరీ నియోజక వర్గం ఉపఎన్నిక, తర్వాత జరిగే ముంబయి కార్పొరే షన్‌ఎన్నికలే ఇప్పుడు ఉద్ధవ్, షిండే వర్గాలకు అసలైన పరీక్షలు. పార్టీ పేరు, విల్లంబుల గుర్తు తనకే వస్తాయని భావించిన ఉద్ధవ్ తొలుత ఆ విధంగానే ప్రచారబరిలోకి దిగారు. తాను అధికారంలో ఉన్న కారణంగా ఓటర్లు తనవెంటే ఉంటారని భావించిన షిండే ఇసి కూడా తనకేమద్దతు ఇస్తుందని భావించారు. అయితే రెండు వర్గాలను సమదూరంపెట్టి ఇసి చాలా తెలివైన నిర్ణయమేతీసుకొంది. నాలుగు నెలల క్రితం ఏక్‌నాథ్‌షిండే తిరుగుబాటులో శివసేనరెండుగా చీలిపోయింది. శివసేన, బిజెపి మధ్య పెరిగిన వైష మ్యాలు గతంలోనే ఆ రెండు పార్టీల మధ్య పొత్తును విచ్ఛిన్నం చేశాయి. సిద్ధాంత రీత్యా ఆ రెండు పార్టీలు అనేక విషయాలలో ఏకోన్ముఖంగా సాగుతూంటాయి.



ఉద్ధవ్ ఠాకరే

తొలుత అలాగే సాగినా, ఉద్ధవ్‌తో వచ్చిన విభేదాల వల్ల బిజెపి దూరం జరిగింది. అయితే శివసేనలో చీలికకు బిజెపియే కారణమనే అభిప్రాయం కూడా ఉంది. తర్వాత దానికి తగినట్లుగానే షిండే వర్గంతోకలిసి ప్రభుత్వం ఏర్పడింది. ఎక్కువసీట్లున్న బిజెపి, తక్కువసీట్లున్న షిండేవర్గంతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసినా, సమస్యలు మాత్రం సహజీవనం చేస్తూనే ఉన్నాయి. పైకి అధికార దర్పంతో కనిపించినా, షిండేవర్గం భయపడుతూనే కాలం గడుపుతోంది. శివసేనపై అధికారం పూర్తిగా తనకు దఖలు పడితే ఆ ధైర్యంతో ఆయన కొన్ని కచ్చితమైన నిర్ణయాలు తీసుకోవచ్చు. కానీ శివసేనపార్టీ అటు ఉద్ధవ్‌కు వెళ్తుందో, లేక తనకువస్తుందో తెలియక సమతమవుతున్న షిండేకు ఇసి తీసుకొన్న తాజా నిర్ణయం కొత్త తలనొప్పిని తీసుకువచ్చినట్లుగానే కనిపిస్తోంది. ఎన్నికల కమిషన్ ఉద్ధవ్ థాకరే వర్గానికి 'శివసేన–ఉద్ధవ్ బాలా సాహెబ్ థాకరే'గా పేరు కేటాయించి, షిండేవర్గానికి, 'బాబా సాహెబంచి శివసేన'గా పేరు నిర్ధారించింది. ఉద్ధవ్ వర్గానికి కాగడా గుర్తుఇచ్చి, షిండేవర్గానికి రెండు కత్తులు, డాలు గుర్తు కేటాయించింది. వీటిలో ఉద్ధవ్‌వర్గానికి కేటాయించిన పేరు, గుర్తులు ఆకర్షణీయంగా ఉండడం, షిండే గ్రూపు పేరు, గుర్తులు కొంత ఇబ్బందికరంగా ఉండడంతో ఎన్నికల ఫలితం ఏవిధంగా ఉంటుందనే ఆలోచన మొదలైంది. అంధేరీ నియోజకవర్గం ఫలితం ఏవర్గానికి అనుకూలంగా వస్తే ఆ వర్గానికి పైచేయి అవుతుందనీ, వారిదే అసలు శివసేనగా కార్యకర్తలు భావించవచ్చనీ అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ కారణంగానే కొత్తపేరు, గుర్తుల పట్ల షిండే గ్రూపు అసంతృప్తితోఉన్నట్లు తెలుస్తోంది. అంధేరీ తూర్పునియోజకవర్గం ఉపఎన్నికలో ప్రధానంగా బలాబాలాలు తేల్చుకోనున్నవి ఈ రెండువర్గాలే. ఆ నియోజకవర్గం ఉపఎన్నిక అనడంకంటె, ఇది శివసేనరెండు వర్గాల బలపరీక్ష అనవచ్చు. విజయ దశమికి ఉద్ధవ్, షిండేవర్గాలు పోటాపోటీ ప్రదర్శనలు జరిపినప్పుడే ఉపఎన్నిక చాలారసవత్తంగా ఉంటుందనే విషయం అందరికి అర్థమైంది. ఉద్ధవ్‌వర్గానికి చెందిన ఎమ్మెల్యే మరణించడంతో ఆయన భార్యనే బరిలోకి దింపారు. అయితే ఆమె పోటీ చివరివరకు సందిగ్ధంగానే ఉంది. ఆమెపోటీలోకి దిగకుండా షిండేవర్గంఎన్ని అవరోధాలు కల్పించాలో అన్నీకల్పించినా, చివరకు హైకోర్టు జోక్యంతో లతికె పోటీ ఖాయమైంది. ఇది ఉద్ధవ్‌కుకొంత ఆశాజనకంగా కనిపించింది. ఆమె విజయం సాధిస్తే తనగ్రూపు బలోపేతమవుతుందని థాకరే ఆలోచన. ఆ సీటు తమదేఅయినా షిండేగ్రూపు విజయం సాధిస్తే లెక్కలుమారుతాయని ఆయన భావిస్తున్నారు. మరాఠా రాజకీయాలను అర్థశతాబ్దంపైగా శాసించిన బలమైన పార్టీ ఇవాళ ఉనికిని నిరూపించుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. అంధేరీలో సాధించే విజయంఏగ్రూపుకైనా, శివసేన భవిష్యత్ కార్యాచరణకు అదే దారిచూపుతుంది. అంధేరీ విజయం షిండేగ్రూపునకు మారితే శివసైనికులు మరింత ఎక్కువగా ఆవైపుచూడవచ్చు. ఏదిఏమైనా ఈ ఎన్నికల రెండువర్గాలకు తొలి బలపరీక్ష. పిల్లిపోరు, పిల్లి పోరును ఈ ఉపఎన్నిక పరిష్కరిస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ●

# 'నాటో' వ్యూహాలకు పుతిన్ చెక్!

రష్యా

గన్ని మోహన్

నాటో సభ్యత్వం కోసం దరఖాస్తు చేసిందన్న ఒకే ఒక్క అక్కసుతోనే ఉక్రెయిన్‌పై దాడికి పూనుకున్న రష్యా గడచిన ఏడెనిమిది నెలలుగా విధ్వంసం సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. ఉక్రెయిన్ నుంచి రష్యా స్వాధీనంలో ఉన్న క్రిమియాకు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన అతిపొడవైన వంతెనను పేల్చివేసిందన్న కక్షతో ఇపుడు రష్యా అధ్యక్షుడు పుతిన్ తన అసలు నియంతృత్వ ధోరణిని ప్రదర్శించారు. రాజధాని నగరం క్యీవ్‌పై ఇరాన్ తయారీ డ్రోనుల, బాంబులు, క్షిపణులతో మోతమోగిస్తున్నారు. ఒకదశలో ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ అధ్యక్ష భవనంపైనా దాడులు జరిగాయని, ఉక్రెయిన్ అధ్యక్షుడి పరిస్థితిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొన్న తరుణంలో జెలెన్‌స్కీ విడుదల చేసిన విడియోతో కొంతమేర ప్రపంచానికి ఊరట లభించింది. నాటో సైనిక కూటమిపైనా, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ ఇతర యూరోపియన్ దేశాల కూటమిపైనా రష్యా అధ్యక్షుడు ఇపుడు ఒంటికాలిపై లేస్తున్నారు. ఈ దేశాల మద్దతులేకుండా ఉక్రెయిన్‌ను ఏనాడో తన ఆధీనంలోకి తెచ్చుకునేవాడినన్న భావనలో ఉన్నారు. ఇప్పటికీ యుద్ధంలో స్వాధీనం చేసుకున్న ప్రాంతాలను మళ్లీ ఉక్రెయిన్ స్వాధీనం చేసుకుంటున్న తరుణంలో హఠాత్తుగా మొత్తం నాలుగు నగరాలను రష్యాలో విలీనం చేసుకున్నట్లు ప్రకటించిన పుతిన్ ఈ ప్రాంతాలపై దాడులకు పూనుకుంటే రష్యాతో యుద్ధం చేసినట్లే భావిస్తామని ప్రకటించి ప్రపంచాన్ని మరోసారి ఆశ్చర్యానికి గురిచేసారు. ఉక్రెయిన్‌లో ఉన్న లుహాన్స్క్, దోనెట్స్క్, ఖెర్సన్, జపోరిజ్జియా ప్రాదేశిక ప్రాంతాలను రష్యాలో విలీనం చేసేసుకున్నారు. 2014లో ఉక్రెయిన్ నుంచి సైనిక చర్యతోనే క్రిమియాను కూడా కలుపుకున్న పుతిన్ ఇపుడు ఉక్రెయిన్‌పై మొత్తం పట్టుసాధించేందుకు తన శాయాశక్తులు ఒడ్డుతున్నారు. అతిచిన్న స్వతంత్ర దేశంగా భాసిల్లుతున్న ఉక్రెయిన్‌పై ఇంత అమానుష దాడికి ఎందుకు? ఉక్రెయిన్‌పై పుతిన్‌కు ఉన్న కక్ష దేనికి? అవసరమైతే అణుయుద్ధం తప్పదన్న భావనను పాశ్చాత్యదేశాలకు పరోక్షంగా హెచ్చరికలు జారీచేయడం వెనుక ఆంతర్యం ఏమిటి అన్న అంశాలు ఇపుడు ఎవ్వరికీ అంతుబట్టకపోయినా ఉక్రెయిన్ నాటోలో సభ్యత్వం తీసుకుంటే రష్యా భౌగోళిక సార్వభౌమత్వానికి విఘాతం కలుగుతుందన్న ఏకైక భావనతోనే ఇలా వ్యవహరిస్తోంది. ఇప్పటికే నెదర్లాండ్స్, ఫిన్‌ల్యాండ్, స్వీడన్ దేశాలు సభ్యత్వం కోసం దరఖాస్తు చేసాయి. పొరుగున ఉన్న దేశాలు వ్యతిరేకించినా నాటో సభ్యత్వానికి ఈ దేశాలకు సానుకూలత లభించింది. ఇపుడు ఉక్రెయిన్ పట్ల నాటోసైతం సైనికసాయం, ఆర్థికసాయం, రక్షణసాయం అందిస్తున్నప్పటికీ సభ్యత్వం ఎందుకు అనుమతించడం లేదన్నది ఎవ్వరికీ అంతు బట్టడంలేదు. ఇక సభ్యత్వం మాట అటుంచితే చైనా తరహాలోనే మిత్రదేశంగా ఉన్న రష్యా అధ్యక్షుడికిసైతం ఇపుడు సామ్రాజ్య విస్తరణ కాంక్ష పెరిగిందా? అన్న అనుమానాలు కలుగుతున్నాయి. పాత రష్యా కూటమిని పునరుద్ధరించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఉక్రెయిన్ తర్వాత మరే ఇతర దేశాలపై రష్యా ఫోకస్ ఉంటుందన్నదే ఇపుడు అందరినోటా నలుగుతున్న ప్రశ్న. అదే జరిగితే ప్రపంచ విపత్తుకు దారితీస్తుంది. ప్రపంచ దేశాల్లో మరింత ఆందోళన పెరుగుతుంది. ద్రవ్యోల్బణం పెరుగుదల, ఆర్థికవ్యవస్థలు కుప్పకూలడం వంటివి మనం మరోసారి చవిచూడాల్సి ఉంటుందని ఆర్థికరంగ నిపుణులు హెచ్చరికలు చేస్తున్నా పుతిన్ మాత్రం తనధోరణిని తాను వీడటంలేదు. ఇపుడు తాజాగా నాటో బలగాలు ఉక్రెయిన్‌కు మద్దతుగా యుద్ధంలో పాల్గొంటే అదిప్రపంచ విపత్తుకు దారితీస్తుందని చెప్పడంతోపాటు ఉక్రెయిన్‌పై యుద్ధం కొనసాగించడంలో తనకు ఎలాంటి పశ్చాత్తాపం లేనేలేదని స్పష్టం చేయడం వంటివి చూస్తే ఉక్రెయిన్‌ను మొత్తం తన గుప్పిట్లోకి తీసుకునే లక్ష్యంతోనే ఉన్నట్లు తెలుస్తోంది. పైకి మాత్రం ఉక్రెయిన్‌ను నాశనం చేయడం రష్యా లక్ష్యం కాదని చెపుతున్న పుతిన్ నలువైపులా దాడులతో ఉక్రెయిన్‌ను ధ్వంసం చేస్తున్నారన్నది నిర్వివాదాంశం. ఉక్రెయిన్‌లోని కొన్ని భాగాలను రష్యా విలీనం చేసుకున్న తర్వాత జెలెన్‌స్కీ నాటోకోసం మళ్లీ దరఖాస్తు చేయడంతో ఖచ్చితంగా నాటోవైపు నుంచి తనకు ముప్పు ఉంటుందని భావించిన రష్యా అధ్యక్షుడు నాటో సైనిక కూటమితోపాటు పశ్చిమ దేశాలకు సైతం తీవ్రస్థాయి హెచ్చరికలు చేస్తున్నారు. ఇందులో భాగమే నాటో యుద్ధంలోకి వస్తే ప్రపంచ విపత్తు అన్న ప్రకటన. అంతేకాకుండా ఈ హెచ్చరికలతోపాటు ఇప్పటికే అగ్రరాజ్యాలకు ఉక్రెయిన్‌పై సైనిక చర్యకు పశ్చిమ దేశాల మద్దతును ఉపసంహరించకుంటే అవసరమైతే రష్యా రక్షణకు అణుయుద్ధం అయినా తప్పదని సంకేతాలిచ్చారు. హిరోషిమా, నాగసాకి అణు విధ్వంసం మరోసారి గుర్తుకు తెస్తున్నట్లుగా పుతిన్ వైఖరి ఉంది. ఎవరు ఎలాపోయినా సరే తనపని తాను చేయాల్సిందే, తనలక్ష్యం తాను సాధించాల్సిందే అన్నట్లుగా ఉంది ప్రస్తుతం పుతిన్‌వైఖరి. ఇపుడు ఉక్రెయిన్‌పై చేస్తున్న యుద్ధం ఒకవిధంగా చెప్పాలంటే నాటోకు వ్యతిరేకంగా చేస్తున్న యుద్ధంగానే పరిగణించాల్సి వస్తోంది. అదే జరిగితే నాటో ఇక ప్రత్యక్ష కార్యాచరణకు దిగక తప్పదన్నది జగమెరిగిన సత్యం. ఏది ఎలా ఉన్నా ప్రపంచంలో ఎక్కడో ఉన్న ఒక చిన్న దేశంపై రష్యా సాగిస్తున్న యుద్ధకాండను ప్రపంచదేశాలు ముక్త కంఠంతో ఖండించడం కంటే ఉక్రెయిన్‌కు మద్దతుగా మొత్తం కదిలిరాకుంటే ఏడెనిమిదినెలలుగా సాగుతున్న ఈ యుద్ధకాండ మరికొంతకాలం కొనసాగక తప్పదు. అదే జరిగితే ఉక్రెయిన్‌ను రష్యా భూస్థాపితం చేయాలనుకుంటున్నదని ఆదేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చేస్తున్న వ్యాఖ్యలకు మరింత బలం చేకూరినట్లవుతుంది. ●



పుతిన్

# అంగన్‌వాడీలపై తగ్గుతున్న పర్యవేక్షణ

డా.యం.సురేష్‌బాబు

రాష్ట్రాలలో సుపరిపాలన అందించడానికి వినూత్న పథకాలు ప్రవేశపెడుతున్నామని చెబుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణలో అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నాయి. కొన్నిరాష్ట్రాల్లో ప్రభుత్వశాఖల్లో అవినీతిని అంతం చేసేందుకు ఐఐఎం అహ్మదాబాద్ మధ్య అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నారు. అవినీతిరహిత పాలన అందించేందుకు సూచనలు, సలహాలు ఇవ్వడానికి ఇలాంటి కన్సల్టెన్సీలకు కోట్లు ఖర్చుపెడుతున్నారు. కిందిస్థాయి నుంచి పై స్థాయి వరకు అన్నిప్రభుత్వశాఖల్లో ఎక్కడెక్కడ అవినీతి జరుగుతోంది? ఎక్కడ ఆస్కారం ఉంది? దాన్ని కంట్రోల్ చేయడానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు ఏమిటి? ఇలాంటి అంశాలపై ఎక్కడో కూర్చొని ఒక రిపోర్టు ఇవ్వడం జరుగుతుంది. ప్రభుత్వం చెల్లించాల్సిన బిల్లులు, సంక్షేమం కోసం విడుదల చేయాల్సిన నిధులలో తీవ్ర జాప్యం జరుగుతున్నా పట్టించుకునేవారు కరవయ్యారు. 34 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 33.23 లక్షల మంది పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారని పోషక ట్రాక్‌యాప్‌లో పొందుపరచిన సమాచారం. అంతేకాకుండా గర్భస్థ శిశువుతో పాటు తల్లుల మరణాలు కూడా ఎక్కువగా ఉన్నాయి. మూడు పూటలు పిల్లలకు సరిపడ తిండిలేక న్యూమోనియాతో బాధపడుతూ 28.9 శాతం పిల్లలు ప్రతియేటా చనిపోతున్నారు. గర్భిణీ స్త్రీలు పౌష్టికాహార లోపంతో శరీరంలో కాల్షియం, ఐరన్ లోపం వల్లప్రసవం కాకుండా 32శాతంమంది చనిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నిరుపేదలు పిట్టల్లా రాలిపోతున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు పేదలకు పూర్తిస్థాయిలో ఆదుకోవడం లేదని తెలుస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో ప్రజాపంపిణీ వ్యవస్థద్వారా మన రాష్ట్రంలో రూపాయికే కిలోబియ్యం పంపిణీ చేస్తున్నామని, దీనివల్ల ఆకలి చావులను నివారించవచ్చునని ప్రభుత్వం చెబుతున్నది. కానీ రూపాయికి కిలో బియ్యం పంపిణీ చేసినప్పటికీ వాటికితోడు నిత్యావసర వస్తువులు అందుబాటులో లేవు. పైగా రాష్ట్రవ్యాప్తంగా 49 శాతం మంది కుటుంబాలకు మూడు పూటలతిండి దొరకడం లేదని సమాచారం. ఒకవేళ దొరికినా అన్నం కారంపొడి వేసుకొని తింటున్నారని పలు అధ్యయన నివేదికల్లో బయటపడింది. దీంతో ఆయా కుటుంబాలుపౌష్టికాహార లోపంతో బాధపడుతున్నట్లు తెలిసింది. అంగన్‌వాడీ కేంద్రాల్లో కూడా పిల్లలకుసరైన పోషక విలువలున్నఆహారం అందించడం లేదని తేలింది. చాలావరకు అంగన్ వాడీ కేంద్రాలు పెద్దగా నడవడం లేదని, ఈ కేంద్రాలకు సరఫరా చేసే ఆహారంలో నాణ్యత లేదని పలువురు ఆరోపించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు మితిమీరిన అవినీతిఉండటంవల్ల గర్భిణీలు, పిల్లలకు పౌష్టికాహారం అందక మృత్యువాత పడుతున్నారని తెలిసింది. దేశం అభివృద్ధి చెందాలంటే ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనేది అక్షరసత్యం. ఆరోగ్యవంతమైన ప్రజలు ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం, రాష్ట్రం, దేశం ఉంటుంది. అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారమే ప్రధానపాత్ర పోషిస్తోంది. పోషకాహారం, ఆహారం ఈ రెండూ కవల పిల్లల వంటివి. శరీరం విధులు నిర్వహించేందుకు కావాల్సినశక్తిని అందిస్తూ ఎదుగుదలకు, ఆరోగ్యంగా ఉండటానికి, రోగాలతో పోరాడటానికి అవసరమైన శక్తినిఅందించేనిజమైన పోషకాహారం. ఎదిగే వయసులో తగినంత పోషకాహారం లభించకపోతే ఆ ప్రభావం జీవితాంతం ఉంటుంది. పిల్లలకు శరీర పెరుగుదల చాలా ఎక్కువగా ఉంటుంది. కనుక వారి ఆహారం పట్ల ప్రధానశ్రద్ధపెట్టాలి. పోషకాహార లోపంగల పిల్లలకు రెట్టింపు ఆహారం ఇవ్వాలి. మన పిల్లలు పోషకాహారలోపం లేకుండా ఉన్నప్పుడే మనదేశం మంచి ఆరోగ్యకరమైన దేశంగా అభివృద్ధి చెందుతుంది. బడికివెళ్లే వయసు కంటే ముందున్న శైశవ దశలో పిల్లలు ఎక్కువగా పోషకాహార లోపం, అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు ఉంటాయి. వీరిలో పోషకాహారలేమి, అంటువ్యాధులను ఆకర్షిస్తాయి. పోషకాహారలోపం ఉన్నప్పుడు అంటురోగాల తీవ్రత ఎక్కువగా ఉంటాయి. పోషకాహార లోపం వల్ల పల్లెల్లో ఎక్కువగా డయేరియా, శ్వాసకోశ వ్యాధులు వచ్చే అవకాశాలున్నాయి. అంతేగాక పోషకాహార లోపం వల్ల రక్తహీనత, పొంగు, ఆటలమ్మ మొదలైన అంటువ్యాధుల బారిన పిల్లలు పడతారు. శరీరానికి కావాల్సినపోషకాలు, పిండిపదార్థాలు, మాంసకృతులు, కొవ్వు, విటమిన్లు, ఖనిజ లవణాలు, వీటితోపాటు శరీరానికి నీరు కూడా ఎంతోఅవసరం. అంగన్‌వాడీ కేంద్రాలకు సప్లయ్ చేస్తున్న బాలామృతం, అటుకులు, జొన్నపిండి, రాగిపిండి, చిక్కీ, బెల్లం ఖర్జురాలు, పాలు, గుడ్లు అన్నీ సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్మెంట్ ద్వారా



ఆరునెలల క్రింద సేకరించి వీటిని ప్రాసెస్ చేసి ప్యాకెట్ల ద్వారా సరఫరా చేస్తున్నారు. వీటి షెల్ఫ్‌టైమ్ చాలా తక్కువ. మారుమూల గ్రామాలకు చేరేలోపు ఇవి ఎక్స్పైయిర్ అవుతున్నాయి. అంగన్‌వాడీ టీచర్లకు 2017నుండి ఇప్పటిదాకా ట్రావెలింగ్ అలవెన్సులు ఇవ్వలేదు. ఇక వంట చేయడానికి ప్రతి పిల్లవాడికి రూపాయి, గర్భిణీ స్త్రీలకు రెండు రూపాయల పావలా ఇస్తున్నామని చెప్పి సంవత్సరాలు దాటినా ఇంతవరకు ఒక్క రూపాయి విడుదల చేయలేదు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 35వేల568 అంగన్‌వాడీల్లో 12824 అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. 2021 ఏప్రిల్ నుంచి సుమారు 33 కోట్ల రూపాయల అద్దె బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో సంబంధిత యజమానులు తమ భవనాలు ఖాళీచేయాలని ఒత్తిడి చేస్తున్నారు. ఇదే విషయం అధికారులకు చెబితే క్రమశిక్షణ అతిక్రమణ, విధుల్లో నిర్లక్ష్యం పేరిట మెమోలు జారీచేస్తామని హెచ్చరించడంతో వెనక్కు తగ్గుతున్నారు. రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు అద్దెకష్టాలు ఎదురవుతున్నాయి. నెలలతరబడి అద్దె నిధులు రాకపోవడంతో అంగన్‌వాడీ కేంద్రాలు కొనసాగుతున్న భవనయజమానులు ఖాళీ చేయాలని ఒత్తిడిచేస్తున్నారు. బాలింతలు, గర్భిణులు, పిల్లలకు పౌష్టికాహారానికి ఆటంకం కలగకుండా కొంత మంది అంగన్‌వాడీసిబ్బంది తమ వేతనాల నుంచి అద్దెలు చెల్లిస్తున్నారు. అంగన్‌వాడీకేంద్రాల నిర్వహణకు అదనపు నిధులు ఇవ్వాలంటూ ఇప్పటికే ఆర్థికశాఖకు ప్రతిపాదనలు పంపినా నేటికీ ఆమోదం లభించలేదు. అంగన్‌వాడీలను దగ్గర్లోని ప్రభుత్వ, పరిషత్ పాఠశాలలకు మార్చాలని ఇటీవల ప్రభుత్వం నిర్ణయించింది. అద్దె భవనాల్లో అంగన్‌వాడీ కేంద్రాలకు బదలీల్లో తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ఇటీవల మంత్రి ఆధ్వర్యంలోని ఉన్నతస్థాయి కమిటీ సూచించింది. పాఠశాలలోనే ఒక గదిని అంగన్‌వాడీ కేంద్రానికి కేటాయించాలని తెలిపింది. ఒకే గదిలోవంట, పిల్లలకు ఆటపాటలు సాధ్యంకాదని, బాలింతలు, గర్భిణులు దూరంగా ఉన్న పాఠశాలలకు రాలేరని అంగన్‌వాడీ సిబ్బంది పేర్కొంటున్నారు. కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మించి, ఆధునిక హంగులతో పిల్లలకు అవసరమైన పరికరాలు అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు. ఐసిడిఎస్ అక్రమార్కులకు కల్పతరువుగా మారింది. పథకాలలో అంతులేని అవినీతి కొనసాగుతోంది. తొలి నుంచి ఈ పథకాలను కొందరు ఆదాయ వనరులుగా మార్చుకొని దోపిడీ చేస్తున్నారు. నాసిరకం పౌష్టికాహారం సరఫరా చేయడంతోపాటు కుళ్లినగుడ్లు, కాలంచెల్లిన పాలు పంపిణీ చేసి కాసులు దండుకుంటున్నారు. గర్భిణులు, బాలింతలు, పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. చివరకు ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు సైతం వంతపాడుతుండడంతో అక్రమార్కులు మరింత బరితెగించి దోపిడీ సాగిస్తున్నారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందించి ఆరోగ్యంగా ఉంచాలని ప్రభుత్వం ఐసిడిఎస్ ద్వారా ఈ పథకాలు తీసుకొచ్చింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇందుకోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో పాల సరఫరాకే యేటా రూ.82కోట్లకుపైగా వ్యయం చేస్తున్నారంటే ఏస్థాయిలో అంగన్‌వాడీపథకాలకు ప్రాధాన్యత ఉందో తెలుస్తుంది. పౌష్టికాహారం కింద ప్రస్తుతం పోషకాహార కిట్లు పంపిణీ చేస్తున్నారు. ఒక కేజీ అటుకులు, ఒక కేజీ రాగిపిండి, ఒక కేజీ జొన్నపిండి, పావుకిలో బెల్లం, పావుకిలో కర్జూరం, వేరుశనగ బర్ఫీలు అందచేస్తున్నారు. ఈసరుకులను కాంట్రాక్ట్ ఏజెన్సీ సరఫరాచేస్తోంది. అయితే నాసిరకం సరకులు సరఫరా చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అటుకులు దుర్వాసనవస్తున్నాయని, తినలేకపోతున్నామని పిల్లలు గర్భిణీలు అంగన్‌వాడీ వర్కర్ల వద్ద వాపోతున్నారు. అయినా వాటిని ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో ఆ నాసిరకం సరుకులనే లబ్ధిదారులు తీసుకొని తినాల్సివస్తుంది. కొందరైతే కొన్ని సరుకులు తినలేక పశువులకు వేస్తున్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. చాలా గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు కాలం చెల్లిన బాలామృతం చెత్తకుండీలలో పడేయడం జరుగుతోంది. కోడిగుడ్లు, పాల సరఫరాలోను అనేక అక్రమాలు, అవినీతి జరుగుతున్నాయని తెలుస్తోంది. ఒక్కో లీటర్ రూ.37తో కొనుగోలుచేసి సరఫరా చేస్తున్నారు. అనేక కేంద్రాలలో కాలంచెల్లిన పాలను అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లబ్ధిదారులకు అందచేస్తున్నారు. పర్యవేక్షణ అధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తుండడంపై తీవ్రవిమర్శలు వ్యక్తంఅవుతున్నాయి. కేవలం అంగన్‌వాడీ సిబ్బందిని బలిపశువులని చేసి కాంట్రాక్టర్‌లను వదిలేస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ఉన్నతాధికారులు సైతం ఈ అక్రమ వ్యవహారాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించకపోవడం వల్ల అంగన్‌వాడీ పథకాలలో అంతులేని అవినీతి యధేచ్ఛగా సాగుతోందన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ●

# పుట్టిన వెంటనే ఇకపై ఆధార్, బర్త్‌సర్టిఫికెట్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** ఆధార్‌వ్యవస్థను మరింత విస్తృతం చేసేపనిలో భాగంగా యుఐడిఎ సంస్థ ఇక పుట్టిన వెంటనే ఆధార్ నమోదు, ధృవపత్రం జారీచేసేందుకు సిద్ధం అవుతోంది. ఆధార్‌కార్డు అంటే ఈరోజు మన సాధారణ గుర్తింపు, బ్యాంకింగ్ అవసరాల నుంచి ప్రభుత్వ పథకాల దాకా దేనికైనా ఆధార్ కావాల్సిందే. దేశ




వ్యాప్తంగా ఆధార్‌నమోదును విస్తృతంగా చేపట్టిన కేంద్ర ప్రభుత్వం అటు కొత్తగా సంస్కరణలు తీసుకువచ్చింది. కొత్తగా జన్మించే శిశువులకు ఆధార్ నమోదు విష యంలో ఇబ్బందులు పడకుండా బర్త్ సర్టి ఫికేట్లతోపాటే ఆధార్ నమోదుచేసేలా చర్యలు చేపట్టింది. ఇప్పటికే 16 రాష్ట్రాల్లో పిల్లలకు బర్త్‌సర్టిఫికేట్‌తోపాటే ఆధార్ నమోదుచేసి ఇచ్చేందుకు ఏడాదికింద తొలుత పైలట్‌ప్రాజెక్టును చేపట్టిన కేంద్ర ప్రభుత్వం తర్వాత వివిధ రాష్ట్రాలకు విస్తరించుకుంటూ వచ్చింది. ఇప్పటివరకూ సుమారు 16 రాష్ట్రాల్లో ఈవిధానం అమలుచేస్తుంటే త్వరలోనే మొత్తంగా దేశంలోని అన్ని రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లో పూర్తిస్థాయిలో అమలుచేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈమేరకు విశిష్ట గుర్తింపుప్రాధికారసంస్థయుఐడిఎఐ ఏర్పాట్లుచేసింది. ప్రస్తుతం ఐదేళ్లలోపు వయసు ఉన్న పిల్లలకు ఆధార్‌నమోదుకోసం ఎలాంటి బయోమెట్రిక్ తీసుకోవడంలేదు. తల్లితండ్రుల ఆధార్‌నంబర్లు, చిరునామాలు పిల్లల ఫోటోనుమాత్రమే తీసుకుంటున్నారు. శిశువులకు ఆధార్‌విషయంలోనూ ఇదేవిధానాన్ని అనుసరించనున్నారు. బర్త్‌సర్టిఫికేట్ ఇచ్చే సమయంలోనే తల్లితండ్రుల ఆధార్‌తీసుకుని ఆ వివరాలు ఆధారంగా చిన్నారులకు ఆధార్‌జారీ చేయనున్నారు. పిల్లలు ఐదేళ్ల వయసుకు వచ్చాక బయోమెట్రిక్ నమోదుచేయించాల్సి ఉంటుంది. మళ్లీ 15 ఏళ్లు వచ్చాక బయోమెట్రిక్ వివరాలను విధిగా అప్‌డేట్‌చేసుకోవాలి.



## ఎపి విభజనకు వైసిపి కూడా మద్దతు

## కాంగ్రెస్ సీనియర్‌నేత జైరామ్ రమేష్

**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** ఆంధ్రప్రదేశ్ విభజనకు కాంగ్రెస్‌పార్టీయే కారణమని, ఎపిని కాంగ్రెస్ పార్టీ విభజించిందన్న వైసిపి రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డికి కాంగ్రెస్ సీనియర్‌నాయకుడు కేంద్రమాజీ మంత్రి జైరామ్ రమేష్ కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్ర ఎపిలోప్రవేశిస్తున్న నేపథ్యంలో ట్విట్టర్‌ద్వారా విజయసాయి విమర్శలు చేసారు. ఎనిమిదేళ్లక్రితం ఎపిని కాంగ్రెస్ విభజించిన విషయాన్ని రాహుల్‌కు రాష్ట్రప్రజలు గుర్తుచేయాలని అన్నారు. ఎపిలో కాంగ్రెస్‌కు మిగిలింది ఏమీలేదని ఎద్దేవాచేసారు. విజయ సాయి వ్యాఖ్యలకు జైరామ్ రమేస్ కౌంటర్ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ విభజనకు అనుకూలంగా అప్పటి కేంద్రహోం మంత్రి సుశీల్‌కుమార్‌షిండేకు వైసిపి లేఖరాసిందని చెప్పారు. 2012 డిసెంబరులో వైసిపి తరపున మీ సీనియర్‌సహచరులు లేఖరాసారని తెలిపారు. మీ పార్టీ అధినేత జగన్ ఆమోదంతోనే ఈ లేఖరాసారని వివరించారు. ఆవిషయం మీకు గుర్తులేదా అని ప్రశ్నించారు. మైసూరారెడ్డి, కెకెమహేంద్రర్‌రెడ్డిల సంతకాలతో ఉన్న లేఖను జైరామమ్‌రమేష్ ట్విట్టర్‌లోషేర్ చేసారు. అంతేకాదు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి మద్దతు తెలిపిన జగన్ అంటూ ఎకనమిక్ టైమ్స్‌లో వచ్చిన వార్తను కూడా జైరామ్ పోస్టుచేసారు. ఇపుడు వీటిపై ఏం చెపుతారు విజయసాయిాజీ అంటూ ఎద్దేవాచేసారు.

## ప్రపంచదేశాల్లో 62.95 కోట్లకు పెరిగిన కేసులు

## 65.70 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, అక్టోబరు 15:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు 63 కోట్లకు చేరుకుంటున్నాయి. శనివారం నాటికి 62.95 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 65.70 లక్షలమంది చనిపోయారు. మరో 41,688 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 60.85 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.44 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.12 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 19.30 లక్షలమంది చనిపోయారు. మరో 10,046 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.36 కోట్లకు పైగా నమోదుకాగా మరో 57.47 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడు తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.72 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 15.46 లక్షలమంది చనిపోయారు. మరో 7873 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.12కోట్లకుపైగా నమోదుకాగా మరో 32.64 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తంకేసులు 19.16 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 14.83 లక్షలమంది చని పోయారు. మరో 12, 485 మందిపరిస్థితి ఆందో ళన కరంగా మారింది. రికవరీలు 18.57 కోట్లకు పైగా నమోదు కాగా మరో 45.14 లక్షల మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.42కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.31 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో ఆసుపత్రుల్లో చేరి సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 2,57,736 మందిచనిపోయారు. రికవరీలు 1. 20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.04,047 మంది ఇప్పటికీ మృత్యువుకు చేరు వగా ఉన్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.25 కోట్లమందికిపైగా క రోనా బాధితు లుంటే వారిలో 21,282 మంది చని పోయారు. రికవ రీలు 1.23 కోట్లకు పైగా నమోదుకాగా మరో 1, 62, 128 మంది ఆసుపత్రుల్లో ఐసి యుల్లో కొనసాగుతున్నట్లు ఆదేశాలు ప్రకటించాయి.

# మూడోసారి అధ్యక్ష పదవి కోసం జిన్‌పింగ్ తహతహ



**నేడు చైనా కమ్యూనిస్టు పార్టీ సర్వ ప్రతినిధుల సభ**

**బీజింగ్, అక్టోబరు 15:** చైనా కమ్యూనిస్టుపార్టీ సమావేశాలనుంచే ప్రస్తుత అధ్యక్షుడు జిన్‌పింగ్ మూడోసారి ఎన్నికయ్యేందుకు సన్నాహకాలు అన్నీ పూర్తి అయ్యాయి. ఐదేళ్లకోసారి జరిగే చైనా కమ్యూనిస్టుపార్టీ (సిపిసి) 20వ విడత సమావేశంలో ఆదివారంనుంచి ప్రారంభం అవు తున్నాయి. ఇప్పటికే ఈనెల 12వ తేదీ 400 మంది ప్రతినిదులతో జరిగిన అంతర్గత సమావేశంలోనే జిన్‌పింగ్‌మూడోసారి అధ్యక్షుడ య్యేందుకు అవసరమైన అన్ని ప్రామాణికాలపైనా చర్చలుజరిపారు. 2012నుంచి అధికారపగ్గాలు చేపట్టిన జిన్‌పింగ్ తనకు అనుకూలంగా రాజ్యాంగసవరణలు కూడా చేసేసారు. 2018లో పార్టీలో రెండుపర్యాయాలకంటే అధ్యక్షపదవి ఏ ఒక్కరూ చేయకూడదన్న నిబంధనను సవరించు కుని తనకు అనుకూలంగా మార్చుకున్నారు. చైనాలో అవినీతిపై ఉక్కుపాదం పేరిట జిన్‌పింగ్‌చేపట్టిన అవినీతి వ్యతిరేక జాతా అనేక మంది రాజకీయ ప్రత్యర్థులను అణిచివేసేందుకు జిన్‌పింగ్ ఉపయోగించారు. ఈ దశాబ్దకాలంలో సుమారు 48 లక్షలమంది అధికారులు సిబ్బందిపై చర్యలు తీసుకున్నారు. ఉన్నతస్థానాల్లో తనకు అనుకూలమైనావారిని నియమించుకోవడం, తనకు ప్రతికూలంగా ఉన్నవారిని అవినీతివిచారణ కేసులతో జైళ్లపాలు చేసారన్న ఆరోఫణలు జిన్‌పింగ్ ఎదుర్కొన్నారు. ప్రపంచదేశాల్లో తిరుగులేని నేతగా జిన్‌పింగ్ కొనసాగుతున్నా స్వదేశంలో మాత్రం నిరసనలు ఎదుర్కొం టున్నారు. జీరో కొవిడ్‌పాలసీ వల్ల దేశంలో ఆర్థికవ్యవస్థ మందగించిందని, నిరుద్యోగం 19శాతానికిపెరిగిందన్న విమర్శలు వెల్లువెత్తాయి. భావప్రకటనా స్వేచ్ఛను అణిచి వేయడం, మీడియాను కూడా తన అధీనంలోకి తెచ్చుకోవడం వంటి చర్యలతో జిన్‌పింగ్ చైనాలో అత్యంత క్రూరంగా వ్యవహరించారని పరిశీలకుల అంచనా. ప్రస్తుతం 69 ఏళ్ల జిన్‌పింగ్‌తోపాటు ఇప్పటి వరకూ కొనసాగిన అందరు ఉన్నత స్థాయి నాయకులను కొనసాగిస్తారని అంచనా. ఆయనతోపాటు నెంబర్‌టూగా ఉన్న లి కెకియాంగ్‌కూడా మళ్లీ అధికారంలోకి వస్తారు. విదేశాంగమంత్రి వాంగ్‌యీని మాత్రం మారుస్తారన్న ప్రచారంజరుగుతోంది. చైనా రాజధానికి వాయవ్యంవైపున ఉన్న వంతెన మార్గాల్లో జిన్‌పింగ్‌కు వ్యతిరేకంగా బ్యానర్లను వేలాడదీసారు. కొవిడ్‌పాలసీపైనా, మరికొన్ని అంశాలపై జిన్‌పింగ్‌కు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలురాసారు. హైదియన్ జిల్లాలోని వంతెనపై ఈ బ్యానర్లు దర్శనమిచ్చాయి. యూనివర్సిటీలకు కేంద్రంగా ఉన్న ఈ జిల్లాలో ఆహారం, కొవిడ్‌పరీక్షలే కాదని, సంస్కరణలు ఎంతమాత్రం సాంస్కృతిక విప్లవం కాదని, స్వేచ్ఛ అణచివేయడం కాదని, లాక్‌డౌన్లు స్వతంత్రతపై ఉక్కుపాదానికి నిదర్శనమని అనానరు. ఒక నాయకుడికి హుందాతనం కల్లబొల్లి హామీలు, అవాస్తవాలు కాదని, పౌరులు బానిసలు కాదన్న పేరిట నినాదాలురాసిన బ్యానర్లు లెక్కకుమించి వేలాడదీసారు. జీరోకొవిడ్‌పాలసీకి వ్యతి రేకంగాను, జిన్‌పింగ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న బ్యాటరీ ఆధారిత లౌడ్‌స్పీకర్లు అనేకచోట్ల కనిపించాయి. ఈ సంఘటనలతో బీజింగ్‌లో భద్రతా చర్యలను మరింతపెంచారు. బీజింగ్‌లోని కొన్ని ప్రాంతాలను ఒకవిధంగా షట్‌డౌన్‌చేసారు. అనేక ఓవర్‌పాస్‌లవద్ద లెక్కకుమించిన పోలీసులు మొహరించారు. అవినీతినిర్మూలన కార్యాచరణకింద ఈ దశాబ్దంలో లక్షలాదిమందిపై చర్యలు తీసుకున్న జిన్‌పింగ్ ఆరుగురు సీనియర్ సెక్యూరిటీ అధికారులకు మరణ శిక్షను కూడా విధించారు. వారిలో ఒక మాజీ న్యాయశాఖమంత్రికూడా ఉన్నారు. దీనికితోడు ఇపుడు చైనాపై అమెరికాతోపాటు యూరోపియన్ యూనియన్ దేశాలు కూడా గుర్రుగా ఉన్నాయి. భారత్, జపాన్‌తోపాటు ఈ దేశాలనుంచి కూడా ఎదురవుతున్న నిరసన ఇపుడు చైనా సార్వభౌమత్వానికిసైతం మచ్చతెచ్చేదిగా ఉందని కొందరిలో భావన కలుగుతోంది. రాజ్యాంగసవరణల ద్వారా జిన్‌పింగ్ అవసరమైతే శాశ్వత అధ్యక్షుడిగా కొనసాగే వెసులుబాటు ఇపుడు కలుగుతోంది. ముచ్చటగా ఇపుడు మూడోసారి జిన్‌పింగ్ అధ్యక్షపదవిని ఆశిస్తున్నారు. ఐదేళ్లకోపర్యాయజరిగే ఈ కమ్యూనిస్టుసమావేశాల్లోనే మిలిటరీ అధ్యక్షబాధ్యతలు, మొత్తం రక్షణరంగ బాధ్యతలను కూడా అధ్యక్షుడిగా నిర్ణయం జరిగాక జిన్‌పింగ్‌కు మళ్లీ సంక్రమిస్తాయి. ఇప్పటికే తనకు ప్రతికూలంగా వ్యవహరించిన మిలిటరీ అధికారులనుసైతం జిన్‌పింగ్ అత్యంత నిరంకుశంగా అణిచివేసిన సంగతి తెలిసిందే. మొత్తంగాచూస్తే జిన్‌పింగ్ మరోసారి చైనా అధ్యక్షుడుగా కొనసాగేందుకు శక్తివంచలేకుండా వ్యూహాలను అమలుచేస్తున్నారు. ఆదివారంనాటి సమావేశాల్లోనే చైనాపరంగా ఒకనిర్ణయం వెలువడుతుందని అంచనా. ఇపుడు ప్రపంచదేశాలన్నీ ఈ కమ్యూనిస్టుపార్టీఆఫ్‌చైనా ఐదేళ్లకోసారి జరిగే సమావేశాల తీర్మానాలకోసమే ఎక్కువ ఉత్కంఠతో ఎదురుచూస్తున్నాయి.



# పన్నులకోత నిర్ణయం తప్పే

# బ్రిటన్ కొత్త ఆర్థిక మంత్రి జెరేమీ హాంట్

**లండన్, అక్టోబరు 15:** బ్రిటన్‌కొత్తప్రధాని లిజ్‌ట్రస్ ప్రభుత్వం వివాదాస్పద పన్నులకోట ప్రణాళికలు ప్రకటించి తప్పుచేసిందని బ్రిటన్ కొత్త ఆర్థిక మంత్రి జెరెమీహంట్ పేర్కొన్నారు. దీనివల్లనే ఆర్థిక మార్కెట్లలో పతనం పెరిగిందని, అందువల్లనే తనకంటే ముందుపనిచేసిన ఆర్థికమంత్రి క్వాసి క్వార్టెంగ్‌ను తొలగించాల్సి వచ్చిందన్నారు. పన్నులపరంగా నిర్ణయాలు తీసుకునేముందు విస్తృత స్థాయిలో చర్చలుజరగాలని, సంపన్నులు పన్నుల చెల్లించగలిగే స్థితిలో ఉన్నపుడు వారికి పన్నురేటు కోత విధించడం పెద్ద తప్పిదమేనని హాంట్ మీడియాకు వెల్లడించారు. ఆర్థిక మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన మొదటిరోజు విధులకు హాజరయ్యారు. గుడ్డిగా పన్నులకోత విధించడం ఆర్థిక వ్యవస్థకు మంచిది కాదన్నారు. కొన్ని పన్నులు పెరుగుతాయని, ప్రభుత్వ వ్యయం కూడా పెరుగుతున్నందున గతంలో తీసుకున్న సమస్యాత్మక నిర్ణయాలపై పునఃపరిశీలనచేయాల్సిన అవసరం ఉందన్నారు. అంతేకాకుండా బ్రిటన్ ఆర్థికవ్యవస్థను పూర్తిస్థాయిలోమెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న రోజుల్లో కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటామన్నారు. అన్ని శాఖల్లోను ప్రభుత్వ వ్యయం పెరగదని, ప్రభుత్వశాఖలు వాటి సామర్థ్యం మేరకు నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. కొన్ని పన్నులను ఎట్టిపరిస్థితుల్లోను తగ్గించలేమని, ప్రజలు కోరుకున్నంత సత్వరమే తగ్గించడం సాధ్యం కాదన్నారు. కొన్ని పన్నులు పెంచక తప్పదన్నారు. రానున్న రోజుల్లో కొంత కష్టతరమైన వాతావరణం ఎదుర్కొనక తప్పదని జెరేమీ హాంట్ స్పష్టంచేసారు.

## మన బాహుబలి రాకెట్ ద్వారా

# అంతరిక్షంలోకి అగ్రరాజ్యం ఉపగ్రహాలు

**ప్రయోగ వేదికకు క్షేమంగా చేరిన జీఎస్ఎల్‌వీ మార్క్3 రాకెట్ - 23 తెల్లవారుజామున ప్రయోగం - యూకేకు చెందిన 36 ఉపగ్రహాలు నింగిలోకి**

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 15 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు బ్రిటన్‌కు చెందిన ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నారు. ఒకప్పుడు అగ్రరాజ్యాలపై ఆధారపడిన మన అంతరిక్ష విజ్ఞానం ప్రస్తుతం ఆ దేశాల ఉపగ్రహాలను వారి అవసరాల కోసం ప్రయోగించగలుగుతున్నాం. పూర్తి వాణిజ్య ప్రయోజనం కోసం ఒకేసారి 36 యూకే ఉపగ్రహాలను మన తెలుగు నేల శ్రీహరికోట నుంచి ఈ నెల 23న తెల్లవారుజామున ప్రయోగిస్తున్నారు. యూకేకు చెందిన గ్లోబల్ కమ్యూనికేషన్స్ నెట్‌వర్క్ వన్ వెబ్ సంస్థ ఇదివరకే మన ఇస్రోతో ఒప్పందం కుదుర్చుకొని ఉంది. ఒక్కోసారి 36 ఉపగ్రహాల చొప్పున మూడుసార్లు మూడు జీఎస్ఎల్‌వీ మార్క్3 రాకెట్ల ద్వారా ఈ ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నాం. శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్ ప్యాడ్‌పై ప్రస్తుతం యూకే ఉపగ్రహాల శ్రేణిని శీర్షభాగాన ఉంచుకొని మన బాహుబలి రాకెట్ జీఎస్ఎల్‌వీ మార్క్3 నింగికి నిచ్చెన వేయడానికి సిద్ధంగా ఉంది. శనివారం ఉదయం ఈ రాకెట్ ఇంటిగ్రేషన్ ఫెసిలిటీ నుంచి లాంచ్ ప్యాడ్‌కు క్షేమంగా చేరుకుంది. షార్ డైరెక్టర్



ఎ.రాజరాజన్‌తో పాటు ఇతర శాస్త్రవేత్తలు, ఇస్రో అధికారుల సమక్షంలో రాకెట్‌ను లాంచ్‌ప్యాడ్‌కు తరలించారు. లియో బ్రాడ్‌బ్యాండ్ కమ్యూనికేషన్ శాటిలైట్లు వన్‌వెబ్ సంస్థ రూపొందిస్తోంది. గతంలో యూకేకు చెందిన ఉపగ్రహాలను ఫ్రెంచి గయానా నుంచి ప్రయోగించే వారు. అయితే ఈ వాణిజ్య మార్కెట్ మనకు దగ్గరైంది. భూమికి 550 కిలోమీటర్ల దూరంలోని వృత్తాకార కక్ష్యలో ఈ ఉపగ్రహాల శ్రేణిని విడిచిపెడితే దగ్గర దూరం నుంచి ఎక్కువ వేగం కలిగిన ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. గతంలో పెద్ద రాకెట్ల ద్వారా భూమికి 36వేల కిలోమీటర్ల దూరంలోని కక్ష్యలో కమ్యూనికేషన్ ఉపగ్రహాలను విడిచిపెట్టేవారు. అయితే ఇప్పుడూ దగ్గర దూరం కావడంతో సిగ్నల్స్ బాగా వస్తాయని వీటిని రూపొందించే వారు అంచనా వేస్తున్నారు. యూకే దేశ సమయాన్ని బట్టి మన కాలమానం అర్ధరాత్రి 12.07 గంటలకు ఈ రాకెట్ ప్రయోగం నిర్వహిస్తున్నారు. కేవలం 22 నిమిషాల వ్యవధిలో 36 ఉపగ్రహాలను ఒక్కొక్కటిగా అంతరిక్షంలో విడిచిపెట్టి ప్రయోగాన్ని పూర్తి చేసేలా ప్రణాళికలు రచించారు. ఈ ప్రయోగం విజయవంతమైన తర్వాత మరో రెండు జీఎస్ఎల్‌వీ మార్క్3 రాకెట్లను సిద్ధం చేసుకొని మిగిలిన 72 యూకే ఉపగ్రహాలను ప్రయోగించనున్నారు. ఇప్పటికే ఉపగ్రహాలను మోసుకెళ్లడానికి ఎస్ఎల్‌వీ, ఎఎస్ఎల్‌వీ, పీఎస్ఎల్‌వీ, జిఎస్ఎల్‌వి, జిఎస్ఎల్‌వి మార్క్3, ఎస్ఎల్ఎల్‌వి తరహా రాకెట్లను రూపొందించిన భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ న్యూ జనరేషన్ లాంచ్ వెహికల్ నిర్మాణానికి శ్రీకారంచుట్టనుంది. పీఎస్ఎల్‌వీ రాకెట్ల తరహాలో ఈ సరికొత్త రాకెట్‌లో చిన్నదైన క్రయోమోటారును అమర్చి ప్రయోగించే అవకాశముంది. రాకెట్‌లోని కొన్ని దశలను తిరిగి పున:ప్రయోగం చేసుకునేలా దీన్ని రూపొందిస్తున్నారు. దీనివల్ల ఖర్చు, సమయం కలిసొస్తాయని, మన దేశీయ ఉపగ్రహాలతో పాటు వివిధ దేశాలకు చెందిన ఉపగ్రహాలను పదే పదే ప్రయోగించి వాణిజ్య లాభాలను ఆర్జించవచ్చని అంచనా వేస్తున్నారు. ఈలోగా ప్రైవేటు వారికి అప్పగించిన ఐదు పీఎస్ఎల్‌వీ రాకెట్ల నిర్మాణం కూడా పూర్తయి శ్రీహరికోట నుంచి వివిధ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రయోగించనున్నారు. హెచ్ఏఎల్, ఎల్అండ్‌టీ సంస్థలకు ఈ ప్రైవేటు రాకెట్ల తయారీని ఇస్రో, ఎన్ఎస్ఐఎల్‌లు అప్పగించి ఉన్నారు.

## టర్కీ బొగ్గుగనుల్లో పేలుడు, 40 మంది కార్మికుల మృతి

**అంకారా, అక్టోబరు 15:** ఉత్తర టర్కీలోని ఒక బొగ్గుగనిలో చోటుచేసుకున్న పేలుడులో మృతులసంఖ్య 40కి పెరిగింది. బొగ్గువెలికితీసేక్రమంలో మొత్తం 110 మంది కార్మికులు గనుల్లో పనిచేస్తున్నారు. టర్కీలోని అమస్రా పట్టణంలోని ప్రభుత్వపరిధిలో ఉన్న టిటికె అమస్రా మ్యూస్సీ ముదుర్లుగు మైన్ సంస్థలో ఈప్రమాదంచోటుచేసుకుంది. నల్లసముద్రంతీర ప్రాదేశిక ప్రాంతంలో ఈ పట్టణం ఉంది. బార్టిన్‌ప్రావిన్స్‌లోని




ఈ ప్రమాదంజరగడంతో కుటుంబాలన్ని వణుకుతున్న చలిలో తమ వారికోసం అలాగే వేచి ఉన్నాయి. అంతర్గత వ్యవహారాలమంత్రి సులేమాన్ సోయిలు మాట్లాడుతూ సుమారు 40 మంది చనిపోయినట్లు ధృవీకరణజరిగిందని, మరో 11 మంది తీవ్రంగా గాయపడితే వారిని ఆసుపత్రులకు తరలించామన్నారు. 58 మంది కార్మికులను అతికష్టంమీద గనులనుంచి బయటికిరాగలిగారని చెప్పారు. ఇక మిగిలినవారి పరిస్థితి తెలియరాలేదు. ఇంధనశాఖ మంత్రి ఫతీ డాన్‌మెజ్ మాట్లాడుతూ పునరావాసచర్యలు పూర్తి అయ్యాయని గనుల్లోని గ్యాలరీలో ఇప్పటికీ మంటలు చెలరేగుతున్నట్లు తెలిపారు. డజనుమందికిపైగా కార్మికులు ఈ గనుల్లో చిక్కుకున్నారని మంటలను ఆర్పివేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మండేగుణం కలిగిన గ్యాస్ గనుల్లో కనిపించిందని, గనుల తవ్వకంలో రాపిడికి ఈ గ్యాస్ మండలి మంటలు చెలరేగినట్లు భావిస్తున్నట్లు డాన్‌మెజ్ చెప్పారు. పగటిపూట విధుల్లో ఉండే ఒకకార్మికుడు ఈ వార్త విని గనులవద్దకు పరిగెత్తానని, అక్కడ భయానక దృశ్యం కనిపించిందని, దాన్ని వర్ణించలేమని చెప్పాడు. వారంతా నాస్నేహితులని వారందరికీ కుటుంబంపై కలలు ఉన్నాయని 14 ఏళ్లుగా ఈ గనిలో కార్మికుడుగా పనిచేస్తున్నట్లు చెప్పుకొచ్చాడు. ప్రమాదం ప్రాంతంలో అంబులెన్స్‌లను సిద్ధంచేసారు. రక్షణబృందాలు ఆప్రాంతానికి తరలించారు. ఇతర ప్రావిన్స్‌లనుంచి కూడా అక్కడకెఉ చేరుకున్నాయని టర్కీ ఉపద్రవ నివారణ సంస్థ వెల్లడించింది. టర్కీ అధ్యక్షుడు రెసిప్ తయ్యిప్ ఎర్డోగాన్ అమాస్రా పట్టణాన్ని సందర్శించి పరిస్థితిని అడిగితెలుసుకున్నారు. అలాగే ఈ సంఘటనపై రెచ్చగొట్టేవిధంగా ఆన్‌లైన్‌పోస్టులుపెట్టినందుకుగాను 12 మందిపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. 2014లో ఒకపర్యాయం టర్కీలో ఇదేవిధంగాజరిగింది. 301 మంది చనిపోయారు. పశ్చిమ టర్కీలోని సోమా పట్టణంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.



## బీహార్ సిఎంకు తృటిలో తప్పిన ప్రమాదం

**పాట్నా, అక్టోబరు 15:** బీహార్‌ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌కు తృటిలో పెనుప్రమాదం తప్పింది. మరికొందరితోకలిసి ఆయన పడవలో ప్రయాణిస్తున్న సమయంలో ప్రమాదం సంభవించింది. గంగా నదిలో నిర్మాణంలో ఉన్న జెపిసేతు వంతెన పిల్లర్‌ను పడవ ఢీకన్నది. అయితే ప్రమాదంనుంచి అందరూ సురక్షితంగా బయటపడ్డారు. గంగానదిలో ఉన్న చాత్‌పూజా ఘాట్‌లను పరిశీలించేందుకు వెళ్లిన సమయంలోనే ఈప్రమాదం జరిగింది. ప్రమాదంలో ఎవ్వరికీ ఎలాంటి హాని జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంపై పాట్నా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ పడవలో చిన్న సాంకేతిక సమస్య తలెత్త డంవల్ల ఈఘటన జరిగిందన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌తోపాటు అందులో ఉన్న ఇతర ప్రముఖులు అందరినీ మరొక స్టీమ్‌బోట్‌లోకి తరలించామని కలెక్టర్ వివరించారు.

## అత్యంత ప్రమాదకర దేశాల్లో పాకిస్థాన్ ఒకటి

## అమెరికా అధ్యక్షుడు జోబైడెన్

**వాషింగ్టన్, అక్టోబరు 15:** ప్రపంచంలోని అత్యంత ప్రమాదకర దేశాల్లో పాకస్థాన్ ఒకటని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ అన్నారు. పాక్ వద్ద ఉన్న అణ్వాయుధాల పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాలిఫోర్నియాలో జరిగిన డెమోక్రటిక్ కాంగ్రెస్ ప్రచార కమిటీ సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. చైనా, రష్యా, పాకిస్థాన్‌తో అమెరికా దౌత్య సంబంధాల గురించి వివరిస్తూ బైడెన్ ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ 1998 నుంచి అణ్వాయుధ ప్రయోగాలు జరుపుతోంది. పాక్ వద్ద ఉన్న అణ్వాయుధాలు ఉగ్రవాదుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదమున్నదని గత కొంతకాలంగా పాశ్చాత్య దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే రష్యా, చైనా వల్ల తమ దేశానికి ప్రమాదమున్నదని అమెరికా ఇటీవల విడుదల చేసిన తమ దేశ భద్రతకు సంబంధించిన వ్యూహా పత్రంలో పేర్కొన్నది.



పాకిస్థాన్‌కు ఎఫ్..16 యుద్ధ విమానాలకు మరమ్మతులు చేయడం, విడి భాగాలను సరఫరా చేయడం, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ ఆధునీకరణ, ఎలక్ట్రానిక్ పోరాట సామర్థ్యాన్ని పెంపొందించుకోవడంలో సహాయ పడాలని గత నెలలో అమెరికా నిర్ణయించింది. ఈ ఒప్పందం విలువ 45 కోట్ల డాలర్లు. అమెరికా నిర్ణయం పట్ల భారత్ నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమైంది. దాంతో, అమెరికా వివరణ ఇచ్చింది. ఉగ్రవాదంపై పోరులో భాగంగానే పాక్‌కు తమ సహకారమందిస్తున్నామని తెలిపింది.

# షోపియాన్‌లో కాశ్మీరీపండిట్ కాల్చివేత

**కాశ్మీర్, అక్టోబరు 15:** దక్షిణ కాశ్మీర్‌లోని షోపియాన్ జిల్లాలోని చౌద్రీగుండ్‌ప్రాంతంలో మిలిటెంట్లు ఒక కాశ్మీరీ పండిట్‌ను కాల్చి చంపారు. బాధితుడి నివాసగృహంలోని పచ్చిక బయళ్లపై ఉగ్రవాదులు కాల్పులుజరిపారని ప్రాథమిక నివేదికలు వెల్లడించాయి. షోపియాన్‌లో చౌదరిగుండ్ పండ్లతోటకు వెళుతుండగా ఉగ్రవాదులు పౌరుడిపై కాల్పులుజరిపారని పోలీసులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న వెంటనే పోలీసులురక్షణ దళాలు ఆప్రాంతాన్ని చుట్టుముట్టారు. శోధన పురోగతిలో ఉందని తెలిపారు. బాధితుడిని తారక్‌నాథ్‌భట్‌కుమారుడు పూరన్‌క్రిషన్‌భట్‌గా గుర్తించారు. ఈ ఏడాదిలోనే కాశ్మీరీ మైనార్టీ వర్గానికి చెందిన అనేకమంది సభ్యులను మిలిటెంట్లు కాల్చి చంపారని, వీరిలో ఒక పాఠశాల ఉపాధ్యాయుడు, ప్రభుత్వ ఉద్యోగి కూడా ఉన్నట్లు భద్రతా బలగాలుప్రకటించాయి. తరచూ కాశ్మీరీ పండిట్‌లపై జరుగుతున్న దాడులతో భయకం పితుల వుతున్న నాలుగువేలమందికిపైగా కాశ్మీరీపండిట్‌లు రాష్ట్రం వీడివెళ్లిపోయేందుకు సంసిద్ధులవుతున్నారు. ఈహత్యల కారణంగా పండిట్లు తీవ్ర నిరాశలో ఉన్నారు. కాశ్మీర్‌లో తమ పిల్లల భవిష్యత్తు సందిగ్ధంగా ఉందని ఉపాధ్యాయుని హత్య మరింత కృంగదీసిందని వారు వాపోతున్నారు. ప్రభుత్వం కఠిన కార్యాచరణ అమలుచేయకపోతే భారీఎత్తున జమ్ముకి వలసపోవాల్సిందేనని వారంతా చెపుతున్నారు. శ్రీనగర్‌లోయలోనే ఈ తరహా మిలిటెంట్లప్రాబల్యం కాశ్మీరీ పండిట్లపై ఎక్కువ ఉంది. ఇప్పటికే ట్రాన్సిట్ క్యాంపుల్లో నివసిస్తున్న వారికి మరింతభద్రత కల్పించారు. కుపావరాలోని నట్నుసా, గందర్‌బల్‌లోని తుల్మల్లా, పుల్వామాలోని హాల్; బారాముల్లాలోని ఖాన్‌పూర్, అనంత్‌నాగ్‌లోని మట్టన్, కుల్గాంలోని వెస్సులో అన్ని క్యాంపులవద్ద కూడా భద్రత కట్టుదిట్టంచేసారు. ఇందిరానగర్, షేక్‌పోరాలోని పండిట్ ఉద్యోగుల ఇళ్లకు వెళ్లే మార్గాల్లో మొబైల్ బంకర్లు ఏర్పాటుచేసారు. 1990 మిలిటెన్సీ నేపథ్యంలో కాశ్మీరీ పండిట్లు భారత ఎత్తున వలసలుపోయారు. అప్పటిప్రధాని మన్మోహన్‌సింగ్ 2008లో పండిట్లను స్వస్థలాలకు తిరిగిరావడానికి ఒక ప్రణాళికరూపొందించారు. వసలదారులకు ఆరువేలకుపైగా ఉద్యోగాలిచ్చారు. 3800 మంది కాశ్మీర్‌లోని వివిధ విభాగాల్లో ఉద్యోగాల్లో జాయిన్ అయ్యారు. డిసెంబరు 2020 వరకూ ప్రశాంతంగానే ఉంది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 2421, మృతులు 8

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,26,427

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్15:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2421 కేసులు నమోదయ్యాయి. 8 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,26,427కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,70,935 మంది కోలుకోగా 26,618మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,874కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,26,797కి చేరగా, 79,75,667మంది వరకు కోలుకున్నారు. 1,48,371మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,16,187కి చేరింది. అందులో 67,40,124మంది కోలుకున్నారు. 71,290మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,66,542కి చేరింది. అందులో 40,23,300మంది కోలుకున్నారు. 40,292మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,88,449కి చేరింది. అందులో 35,46,178మంది కోలుకున్నారు. 38,048మంది మరణించారు.



## భారత్ జోడో యాత్రను విజయవంతం చేయాలి

### పిసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని టిపిసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు పిలుపునిచ్చారు. శనివారం నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వరలక్ష్మి అధ్యక్షతన మహిళా కాంగ్రెస్ సమావేశం ఇందిరాభవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా 23 తేదీ నుంచి తెలంగాణాలో ప్రారంభమవుతున్న భారత్ జోడోయాత్రలో మహిళా కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున పలుపంచుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. భారత్ జోడో యాత్రలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనే అవసరమైన చర్యలు తీసుకుని మహిళలు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో నగర వైస్ ప్రసిడెంట్ సునీతరెడ్డి, జనరల్ సెక్రటరీ లావణ్య, ఇంచార్జ్ సదాలక్ష్మి, కో ఆర్డినేటర్ పద్మ, బ్లాక్ ప్రసిడెంట్ షబానా, రోజి, ఇందిరా, ఇస్రాజ్, జరీనా, అనిత, కృపారెడ్డి, రమాదేవి, అన్నపూర్ణ, షనాజీబేగంలు పాల్గొన్నారు.

## మునుగోడు ఉపఎన్నికల్లో భయపడుతున్న టిఆర్ఎస్

### బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికతో టిఆర్ఎస్ నేతలు, శ్రేణులు భయడపడుతున్నారని బిజెపి ఓబిజి మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డా.లక్ష్మణ్ అన్నారు. రాష్ట్రంలో ఉప ఎన్నికలు వస్తే టిఆర్ఎస్ జడుసుకుంటుందన్నారు. టిఆర్ఎస్‌కు చెందిన 86 మంది ఎమ్మెల్యేలు మునుగోడులో మకాం వేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. కులాలు, గ్రామాల వారీగా మద్య, డబ్బులు పంచుతూ ప్రజాభిప్రాయాన్ని కూడగట్టుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. మునుగోడు ఉప ఎన్ని ప్రజల ఆత్మగౌరవానికి, కెసిఆర్ కుటుంబ అహంకారానికి మద్య జరుగుతుందన్నారు. కెసిఆర్ అసహనంతో మునుగోడులో లబ్ది పొందేందుకు కొత్త మండలాలతోపాటు గిరిజనబంధు ప్రకటించారన్నారు. కుల వృత్తులపైన ఆధారపడిన బిసి ఫెడరేషన్, కార్పోరేషన్లకు నిధులు ఎందుకు ఇవ్వడం లేదన్నారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో తోక పార్టీలని విమర్శించిన కమ్యునిస్టులతో కెసిఆర్ జతకట్టారన్నారు. కెసిఆర్, కెటిఆర్ దత్తత తీసుకుంటేనే ఎక్కడైనా అభివృద్ధి జరుగుతుందా? టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అభివృద్ధి చేసేందుకు పనికిరారా అంటూ ప్రశ్నించారు.

### దేశవ్యాప్తంగా బిఆర్ఎస్ ప్రజాదరణ ఆకాంక్షిస్తూ

## అజ్మీరాదర్గాకు టిఎస్ఐఐసి చైర్మన్ బాలమల్లు

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో భారత రాష్ట్ర సమితి(బిఆర్ఎస్) దేశ వ్యాప్తంగా ప్రజాదరణ పొందాలని అజ్మీరా దర్గాలో మొక్కు చెల్లించుకోనున్నట్లు టిఎస్ఐఐసి చైర్మన్ గ్యాదరి బాలమల్లు తెలిపారు. అందులో భాగంగానే తాను ప్రత్యేకంగా తయారు చేయించిన చాదర్ సమర్పించి షరీఫ్ దర్గాలో మొక్కు చెల్లిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశయం, ఆకాంక్షలు వందశాతం ఫలితంచేలా ఆయనకు సంపూర్ణంగా ఉండాలని ఈ ప్రత్యేక చాదర్‌ను సమర్పిస్తున్నట్లు తెలిపారు. నగరానికి చెందిన పలువురు ముస్లిం పెద్దల టిఎస్ఐఐసి చైర్మన్‌కు ప్రత్యేకంగా తయారు చేయించిన చాదర్‌ను అందించారు. ఈ చాదర్‌ను ఆదివారం అజ్మీరా దర్గాలో సమర్పిస్తున్నట్లు బాలమల్లు తెలిపారు.

## ఓ ఆడబిడ్డను ఓడించేందుకు వందల కోట్ల ఖర్చా?

### ట్విట్టర్‌లో పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రి కెటిఆర్‌పై టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఐదు సంవత్సరాలు మహిలలకు మంత్రి వర్గంలో స్థానం ఇవ్వని మీరు, మునుగోడు ఉప ఎన్నికల్లో ఒక ఆడబిడ్డను ఓడించడానికి వందల కోట్ల రూపాయలతో వేల మంది వందిమాగదులతో దండ కాకుండా నిజాయితీగా ఎన్నికలను ఎదుర్కొంటామని యాదగిరిగట్టు లక్ష్మీనరసింహా స్వామి మీద ఒట్టేసి చెప్పగలరా అంటూ ట్విట్టర్‌లో ప్రశ్నించారు.

### లైంగిక వేధింపులపై

## మంచిర్యాల వ్యవసాయాధికారి సస్పెన్షన్

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** వ్యవసాయ శాఖలో లైంగిక వేధింపులు వెలుగు చూశాయి. మహిళా వ్యవసాయ విస్తరణాధికారులను (ఏఈవో) ఇదే శాఖలో పనిచేస్తున్న మరో అధికారి లైంగికంగా వేధింపులకు పాల్పడుతున్నట్లు వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. రాష్ట్రంలోని మంచిర్యాల జిల్లా వ్యవసాయ శాఖలో ఇది వెలుగు లోకి వచ్చింది. మహిళా ఏఈవోలను మండల వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ వేధింపులకు గురి చేశారనే ఆరోపణలు చోటు చేసుకున్నాయి. ఈ విషయం వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి రావడంతో దీనిపై వెంటనే చర్యలు తీసుకున్నారు. సుధాకర్‌ను విధుల నుండి సస్పెండ్ చేస్తూ వ్యవసాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి టిఎన్జీఓ వినతిపత్రం

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికార్ల సంఘం (టిఎన్జీవో) డిమాండ్ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్‌కు శనివారం హైదరాబాద్‌లో టిఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు ఎం రాజేందర్, ప్రధాన కార్యదర్శి ఆర్ ప్రతాప్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న 123 మంది తెలంగాణ ఉద్యోగులను వెనకకు తీసుకురావాలని కోరారు. అలాగే సస్పెన్షన్‌లో రెండు సంవత్సరాలకు పైగా ఉన్న ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని తెలిపారు. అంతేకాకుండా 317 జీవో అమలు వల్ల ఉత్పన్నమైన సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగుల ఆరోగ్య బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయడం కోసం రెండు శాతం చందాతో ఈహెచ్ఎస్ సౌకర్యాన్ని కల్పించాలని పేర్కొన్నారు. అలాగే అన్ని జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో టిఎన్జీవో కార్యాలయానికి ఆఫీసును కేటాయించాలని కోరారు.

# కెసిఆర్ కుటుంబ పాలనకు నూకలు చెల్లు

- మునుగోడు అభివృద్ధి కోసం రాజగోపాల్‌రెడ్డితో రాజీనామా చేయించింది నేనే
- రాజగోపాల్‌రెడ్డి గెలుపుతో కెసిఆర్ పతనం ఖాయం: మాజీ మంత్రి ఈటల రాజేందర్

**చౌటుప్పల్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీకి, కేసిఆర్ కుటుంబ పాలనకు నూకలు ఇక నూకలు చెల్లాయని మాజీ మంత్రి, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా శనివారం ఆయన నేలపట్ల, కుంట్లగూడెం, జైకేసారం, ఎస్.లింగోటం, అంకిరెడ్డిగూడెం, పంతంగి, ఆరెగూడెం గ్రామాల్లో పర్యటించి ఇంటిటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కేసిఆర్ శకం ముగిసిందని, వందలాది మంది యువజనులు, ఉద్యోగుల బలిదాలతో సాధిం చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ నియంత, నిజాం నిరంకుశ, కుటుంబ పాలన సాగించి రూ.లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారన్నారు. ఇక తెలంగాణలో కేసిఆర్ మాటలకు, ప్రభుత్వానికి తావు లేదని తెలుసుకున్న కేసిఆర్ టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్‌గా పేరు మార్చుకున్నారని, అవినీతికి నిదర్శనం పార్టీ పేరు మార్పిడేనన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆరు నెలల పాటు కొట్లాడి ప్రజల ఆశీర్వాదంతో బయట పడిన వ్యక్తిని తానేనని, మునుగోడులో రాజగోపాల్‌రెడ్డి గెలుపుతో కేసిఆర్ ప్రభుత్వం పథకం ఖాయమన్నారు. మోటార్ సైకిల్‌పై రాజగోపాల్‌రెడ్డి స్టిక్కర్ కన్పించిందని వ్యక్తుల మీద దాడులు చేస్తున్నారని, ఈ సంస్కృతి టిఆర్ఎస్‌కు మంచిది కాదన్నారు. దేశంలో 19 రాష్ట్రాల్లో పాలిస్తున్నది బిజెపి ప్రభుత్వాలేనన్నారు. ప్రపంచంలోనే అధిక మెంబర్‌షిప్ ఉన్న పార్టీ బిజెపి అన్నారు. ఇప్పటి వరకు నేను నలుగురు ముఖ్యమంత్రులతో కొట్లాడనని, చివరకు బాసినగా బతకుండా 20 ఏళ్ల కలిసి తిరిగిన కేసిఆర్‌తో సైతం కొట్లాడేందుకు భక్తి ఇచ్చినందుకు గర్వపడుతున్నాన్నారు. రాజగోపాల్‌రెడ్డితో రాజీనామా చేయించింది తానేనని ఈటెల రాజేందర్ స్పష్టం చేశారు. మునుగోడు అభివృద్ధి కోసం సిఎం దిగి రావాలి అంటే రాజీమానా చేసి మొఖాన కొట్టమని చెప్పి రాజీనామా చేయించానన్నారు. రాజగోపాల్‌రెడ్డి రాజీనామాతోనే గట్టుప్పల్ మండలం వచ్చిందన్నారు. బిజెపి వచ్చిన తర్వాత ఫామ్ హౌజ్, బెంజ్ కారు ఉన్న వారికి కాదు కౌలు రైతులకు రైతు బంధు ఇస్తామన్నారు. రాజగోపాల్‌రెడ్డి గెలిస్తే తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మునుగోడులో రాజగోపాల్‌రెడ్డి గెలుపుతో దేశంలో ఉన్న తెలుగు వారందరు దీపావళి పండు జరుపుకుంటారన్నారు.



ప్రసంగిస్తున్న మాజీ మంత్రి ఈటల రాజేందర్

40 మంది ఆర్టీసి కార్మికుల ఆత్మమత్యలకు కారణం అయిన వారు కేసిఆర్ అన్నారు. తెలంగాణలో టిఆర్ఎస్‌కు కాలం చెల్లిన విషయాన్ని తెలుసుకున్న కేసిఆర్ దేశ ప్రజలను మోసం చేసేందుకు టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్‌గా పేరు మార్పిడి చేసుకుని కొత్త నాటకానికి తెర లేపారన్నారు. వారసత్వ రాజకీయాలకు స్వప్తి పలకాలన్నారురీ కార్యక్రమంలో బిజెపి నాయకులు కూన శ్రీశైలంగౌడ్, జిట్టా బాలక్రిష్ణారెడ్డి, గూడూరు నారాయణరెడ్డి, కె.రాములు, పివి.శ్యామ్‌సుందర్ రావు, దాసరి మల్లేశం, కొండేటి శ్రీధర్, గోళి మధుసూదన్‌రెడ్డితో పాటు స్థానిక బిజెపి నాయకులు తదితరులున్నారు. కాగా ఎన్నికల ప్రచారంలో గ్రామాలకు వచ్చిన ఈటెల రాజేందర్ బృందానికి పెద్ద సంఖ్యలో మహిళలు ఎదురేగి స్వాగతం పలికారు.

## మళ్లీ 'కోడ్' ఉల్లఘించిన గుత్తా సుఖేందర్‌రెడ్డి

### చర్యల కోసం ఎన్నికల కమిషన్‌కు పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ వినతి

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** రాజ్యాంగ పరమైన పదవిలో ఉండి పార్టీలకు అతీతంగా బాధ్యతలను నిర్వహించాంచాల్సి ఉండగా, అలా చేయకుండా రాజకీయ పార్టీలకు మద్దతు పలకడం దారుణమని, నిబంధనల ఉల్లంఘనే అని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. శాసనమండలి చైర్మన్ గుత్తాసుఖేందర్ శాసనమండలి చైర్మన్‌గా ఉన్నప్పటికీ ఆయన మరొక సారి ఎన్నికల నిబంధనల ఉల్లంచాలన్నారు. ఈమేరకు సిఈఓ వికాస్‌రాజ్‌ను కలిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్, ఎన్నికల కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు రాజేష్‌కుమార్‌తో కలిసి వినతి పత్రం అందించారు. శాసనమండలి చైర్మన్‌గా ఉంటూ శుక్రవారం రాష్ట్ర లెజిస్ట్రేటీవ్ కౌన్సిల్‌లోని తన చాంబర్‌లో మీడియాతో మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ 20 వేల ఓట్లతో గెలుస్తుందని ప్రకటించారన్నారు. ఇది ఎన్నికల కోడ్‌కు పూర్తిగా విరుద్ధం అన్నారు. రాజ్యాంగ పరమైన పదవిలో ఉండి పార్టీలకు అతీతంగా బాధ్యతలను నిర్వహించాల్సిన మండలి చైర్మన్ టిఆర్ఎస్‌కు అనుకూలంగా మాట్లాడటమే కాకుండా అందుకు లెజిస్ట్రేటీవ్ కౌన్సిల్‌లోని తన చాంబర్‌ను ఉపయోగించుకోవడం తీవ్రమైన నేరం అన్నారు. తక్షణమే ఎన్నికల నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 12వ తేదిన టిఆర్ఎస్‌కు ఓటేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారన్నారు.

## పోడు భూములను లాక్కుంటున్న ప్రభుత్వం

**అటవీభూముల హక్కుల రౌండ్‌టేబుల్ సమావేశంలో ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం పోడు భూములను లాక్కుంటుందని కాంగ్రెస్ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. ఇప్పటి వరకు ఒక్క గిరిజనుడికైనా పట్టా వచ్చిందా అంటూ ప్రశ్నించారు. శనివారం గాంధీభవన్‌లో అటవీ భూముల హక్కులపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఉత్తమ్ కుమారెడ్డి మాట్లాడుతూ తాను లంబాడి భాష కూడా మాట్లాడతానన్నారు. నా నియోజకవర్గంలో లంబాడీ గిరిజన సంక్షేమం కోసం బాగా పనిచేశానన్నారు. ప్రతి తండా, గూడెంకు సిసి రోడ్లు వేశానన్నారు. టిఆర్ఎస్ పాలనలో తండాలు ఆగమయ్యాయి. టిఆర్ఎస్ పాలనలో ఒక్క గిరిజనుడు పట్టా వచ్చిందా అన్నారు. పోడు భూములను సర్కారు లాక్కుంటుందన్నారు. అక్రమ కేసులు పెట్టి జైలు పంపించాడన్నారు. మునుగోడులో కూడా ప్రజల్లో అవగాహన కోసం సదస్సు పెట్టండి తాను వస్తానన్నారు. కొత్త గ్రామపంచాయతీలకు బిల్డింగ్‌లు కూడా లేవన్నారు. చెట్ల కింద పాలన నడుస్తుందన్నారు. గిరిజన గ్రామాలకు నిధులు, నీళ్ల కల్పించడంలో కెసిఆర్ ఫెయిల్ అయ్యారన్నారు. బంజారాహిల్స్‌లో బంజరా భవన్ కట్టడం మంచిదే కానీ, గ్రామాల్లో పరిస్థితి ఎట్లా అన్నారు. గిరిజనులు ఐక్యం పోరాటం చేయాలన్నారు. మోడి, కెసిఆర్‌ను నిలదీయడానికి నేను ఉన్నానన్నారు. ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ పోడు భూములపై కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందన్నారు. రిజర్వేషన్ల అమలు కాంగ్రెస్ పార్టీ వల్లే అన్నారు. పోడు బూములపై హక్కులు లేవు అని చెబుతున్నారని, కాంగ్రెస్ హయాంలో లక్షల ఎకరాల భూమి గిరిజనలుకు పంపిణీ చేసిందన్నారు.

## ఆర్టీసిలో ఇక డిజిటల్ చెల్లింపులు

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ(టిఎస్ఆర్టీసీ) లో డిజిటల్ చెల్లింపుల విధానాన్ని అందుబాటులోకి తీసుకొస్తోంది. నవంబర్ నెల నుండి ఇది అమల్లోకి రానుంది. ఇందులో భాగంగా తొలుత గ్రేటర్ హైదరాబాద్‌లో డిజిటల్ చెల్లింపును స్వీకరించేందుకు సంస్థ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్ప టికే దూర ప్రాంతాలకు వెళ్లే బస్సుల్లో ఇంటిలిజెన్స్ టిక్కెట్ ఇష్యూ మెషిన్స్ (ఐటిమ్స్) వాడుతూ వాటి ద్వారా డిజిటల్ చెల్లింపులకు అవకాశం కల్పిస్తోంది. అయితే ఇక నుండి హైదరాబాద్‌లో సిటీ బస్సులతోపాటు, దూర ప్రాంతాలకు వెళ్లే బస్ సర్వీసులకు సంబంధించిన రిజర్వేషన్లు కూడా చేసుకునే వీలు కలుగుతుందని ఆర్టీసీ అధికార వర్గాలు వెల్లడించాయి. అంతేకాకుండా బస్సుపాస్‌ల పునరుద్ధరణ (రెన్యువల్) నిమిత్తం కౌంటర్ల వద్ద బారులు తీరాల్సిన పనిలేకుండా సిటీ బస్సుల్లోనే ఈ అవకాశం కల్పిస్తున్నట్లు చెబుతున్నారు. తొలిదశలో మియాపూర్ 1, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, బీహెచ్ఈఎల్, కుషాయిగూడ డిపోల నుండి దూర ప్రాంతా లకు వెళ్లే బస్సుల్లో ఇటీవల ప్రయోగాత్మకంగా డిజిటల్ చెల్లింపులు విజయవంతంగా అమలు చేసినట్లు పేర్కొంటున్నారు. ఈ విధంగా చిల్లర సమస్యలకు చెక్ పెట్టడమే కాకుండా, ఈ మెషిన్ల ద్వారా మరిన్ని సేవలు బస్సులోనే అందుబాటులోకి తెస్తు న్నారు. ప్రధానంగా క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డులు, ఫోన్‌పే, గూగుల్‌పే ఇలా టికెట్ ధరలను ఆన్‌లైన్‌లో చెల్లింపులకు అవకాశం కల్పిస్తున్నారు.

## అనారోగ్యంతో ఉద్యమ నేత వంటేరు నారాయణరెడ్డి మృతి



వంటేరు నారాయణరెడ్డి (ఫైల్)

**గజ్వేల్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం 2001 నుండి ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్న ఉద్యమ నేత వంటేరు నారాయణరెడ్డి అనారోగ్యంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని క్యాసారం గ్రామానికి చెందిన విశ్రాంత వ్యవసాయాధికారి వంటేరు నారాయణరెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలకంగా పనిచేశారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ తొలి మున్సిపల్ పాలకవర్గంలో ఆయన సతీమణి వంటేరు బుచ్చమ్మ కౌన్సిలర్‌గా గెలుపొం దారు. 2019లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 12వ వార్డు నుండి కౌన్సి లర్‌గా నిలబడి భారీ మెజార్టీతో గెలుపొందారు. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు వంటేరు నారాయణరెడ్డిని చైర్మన్ అభ్యర్థిగా నిలబెడతామని హామీ ఇవ్వడంతో ఎన్నికల్లో కౌన్సిలర్‌గా పోటీ చేశారు. చైర్మన్ పదవి కేటాయింపు సమయంలో పదవి రాకపోవడంతో తన కౌన్సిలర్ పదవికి రాజీనామా చేసి క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉన్నారు. గత వారం రోజులుగా అనారోగ్యంతో ఉండడంతో తన కుటుంబీకులు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తీసుకెళ్లగా చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. వంటేరు నారాయణరెడ్డి మృతి చెందడంతో ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## ఎఇఇ పోస్టుల భర్తీకి దరఖాస్తు గడువు ఈ నెల 20

### టిఎస్‌పిఎస్‌సి కార్యదర్శి అనితా రామచంద్రన్

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లోని ఇంజనీరింగ్ విభాగాల్లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్(ఏఈఈ) పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకోవడానికి గడువును పెంచుతూ తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) నిర్ణయం తీసుకుంది. వివిధ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్స్‌లో ఏఈఈ పోస్టుల భర్తీ కోసం సెప్టెంబర్ 3న నోటిఫికేషన్ నంబర్ 12/2022ను టీఎస్‌పీఎస్సీ జారీ చేసిన విషయం తెలిసిందే. ఏఈఈ పోస్టులకు దరఖాస్తు చేసుకుంటున్న అభ్యర్థుల నుంచి దరఖాస్తు గడువును పెంచాలని ఎక్కువ సంఖ్యలో విజ్ఞాపనలు రావడంతో కమిషన్ ఆన్‌లైన్ దరఖాస్తు గడువును ఈ నెల 20 వరకు పొడిగించినట్టు కమిషన్ కార్యదర్శి అనితారామచంద్రన్ శనివారం పేర్కొన్నారు.

# దళారుల వలలో చేపలు

### అంతంత మాత్రంగానే వసతులు.. నష్టపోతున్న మత్స్యకారులు

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణలో చేపలు సమృద్ధిగాఉన్నా, సరైన వసతులు కల్పించ లేకపోవడంతో మత్స్యకారులు నష్టపోతుండగా, కాంట్రా క్టర్లకు మాత్రం కాసులు కురిపిస్తున్నాయి. ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంగా చేప పిల్లల కోసం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తున్నా మౌలిక వసతులు అంతంతమాత్రంగా ఉండటంతోవాటి ఫలితాలు మత్స్యకారులకు అందడం లేదు. మౌలిక సదుపాయల కల్పనలో అధికార్ల నిర్లక్ష్యం చూపుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రంలో 2013-14 సంవత్సరంలో 2 కోట్ల 49 లక్షల 633 టన్నుల మేర చేపల ఉత్పత్తి జరగ్గా, 2021-22 సంవత్సరానికి అది 3 కోట్ల 89 లక్షల 969 టలన్నులకు ఉత్పత్తి పెరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా అగస్టు నెల వరకూ 13 వేల 43 నీటి వనరుల్లో 32.26 కోట్ల చేప పిల్లలు, వివిధ రిజర్వాయర్లలో 12.60 లక్షల రొయ్య పిల్లలను విడుదల చేయడం జరిగింది.

ఈ యేడాది 26,778 నీటి వనరుల్లో 68 కోట్ల రూపాయల వ్యయంతో 88 కోట్ల 53 లక్షల చేప పిల్లలను విడుదల చేయాలనే లక్ష్యంతో ఉంది. అయితే అవి పెరిగిన తర్వాత దళారుల ప్రమేయం ఉండటంతో మత్స్యకారులు నష్టపోతున్నారు. పెరిగిన చేపలను విక్రయించేందుకు మాత్రం మార్కెట్లు, నిల్వ చేసుకునేందుకు శీతల గిడ్డంగులు, ఎగుమతి చేసుకునేందుకు వాహనాలు పూర్తి స్థాయిలో లేక వివిధ జిల్లాల్లో తక్కువ ధరలకు దళారులకు తెగనమ్ముకోవాల్సిన పరిస్థితిని మత్స్యకారులు ఎదుర్కొం టున్నారు. మత్స్యకారుల నుండి ఒక కిలోకు 50 రూపాయల నుండి 80 రూపాయల వరకూ కొనుగోలు చేస్తున్న దళారులు బయట మాత్రం వాటిని 200 నుండి 300 రూపాయలకు పైగా అమ్మి అడ్డంగా సొమ్ము సంపాదిస్తున్నట్లు పలువురు మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. మరోపక్క మత్స్యకారులపై దళారుల పెత్తనం కొనసాగుతోంది. చెరువులు, ప్రాజెక్టుల్లో చేప పిల్లలను వదలగానే వాటి పరిధిలో మత్స్యకారుల సంఘా లను దళారులు, కాంట్రాక్టర్లు మధ్యపెట్టి లీజుకు తీసుకుంటున్నట్లు సమాచారం. చెరువుల విస్తీర్ణం, నిల్వ సామర్థ్యం తదితర వాటిని పరిగణనలోకి తీసుకుని చెరువులకు లక్ష రూపాయల నుండి 2 లక్షల రూపాయల వరకూ, అలాగే ప్రాజెక్టుల విషయానికి వస్తే 6 లక్షల రూపాయల నుండి 8 లక్షల రూపాయల వరకూ లీజుకు తీసుకుంటున్నారు. నాలుగు నెలలు గడచిన తర్వాత చేపలు పట్టి ఇచ్చినందుకు మత్స్యకారులకు ఒక కిలోకు 50 రూపాయల నుండి 80 రూపాయలు వరకూ మాత్రమే చెల్లించి మార్కెట్లో వాటిని అధిక ధరలకు అమ్ముకుంటున్నారు. ఈ విధంగా కరీంనగర్, నిజామాబాద్, నిర్మల్ తదితర జిల్లాల్లోతక్కువకు లీజుకు తీసుకుని, కిలోకు తక్కువ ధరను నిర్ణయించి, చేపలను భారీ వాహనాల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలించి రెట్టింపు అంతకంటే ఎక్కువ ధరకు అమ్ముకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫలితంగా తమ కు నామ మాత్రంగానే ఆదాయం లభిస్తోందని పలువురు మత్స్యకారులు వాపోతున్నారు.

# రాష్ట్రంలో మలబార్ జెమ్స్ రూ.750 కోట్ల పెట్టుబడులు

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణలో 750 కోట్ల రూపాయల పెట్టుబడులతో మలబార్ జెమ్స్, జ్యువెలరీ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. రంగారెడ్డి జిలల్లా మహేశ్వరంలోని జనరల్ పార్క్‌లో 3.7 ఎకరాల్లో నిర్మిస్తున్న ఈ యూనిట్ ద్వారా ఏటా 10 టన్నుల బంగారు ఆభరణాలు, 1.5 లక్షల క్యారెట్ల వజ్రాభరణాల ఉత్పత్తి సామర్థ్యంతో మలబార్ గ్రూప్ అతి పెద్ద తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోంది. దేశంలో అతి పెద్ద బంగారు, వజ్రాభరణాల రిటైల్ వ్యాపార సంస్థల చైన్లలో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిర్మాణం తలపెట్టిన నేపథ్యంలో ఈ యూనిట్‌కు శనివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు శంకుస్థాపన చేశారు. ఈ యూనిట్ ద్వారా 2,750 మందికి ఉపాధి అవకాశాలు కల్పించనుంది.

ఇప్పటికే తెలంగాణలో మలబార్ జెమ్స్ సంస్థ 17 రిటైల్ షోరూమ్స్‌ను ప్రారంభించింది. తద్వారా వెయ్యి మందికి పైగా ఉపాధి అవకాశాలు కల్పించింది. ఈ షోరూమ్‌ను విస్తరించేందుకు మలబార్ జెమ్స్ సంస్థ చర్యలు చేపట్టింది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో 180 టన్నుల వార్షిక బంగారు శుద్ధి సామర్థ్యం కూడా ఈ తయారీ కేంద్రంలో ఏర్పాటు చేస్తున్నారు. ఈ తయారీ కేంద్రం బంగారం, వజ్రాలు, విలువైన రత్నాలు, ప్లాటినం, అన్‌కట్ డైమండ్స్‌తో సహా అనేక రకాల ఆభణాలను తయారు చేస్తుంది. అమెరికా, ఇటలీ, జర్మనికి చెందిన పరిశ్రమల నిపుణుల సహకారంతో సిఎన్‌సి మ్యాచింగ్, లేటెస్ట్ టెక్నాలజీతో కూడిన చైన్ మేకింగ్ మెషీన్లు, లేజర్ కట్ మెషీన్లు ఈ యూనిట్‌లో అమర్చబడతాయని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఇండియా ఆపరేషన్స్ మేనేజింగ్ డైరక్టర్ ఒ. అషర్, మలబార్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ మాన్యుఫ్యాక్చరింగ్ అండ్ బిజెడ్‌బి గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ నిషాద్ ఎకే తెలిపారు. కాగా మలబార్ గ్రూప్ దేశీయ, విదేశీ విస్తరణ ప్రణాళికలలో భాగంగా మహేశ్వరంలో యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. 2023 సంవత్సరంలో 97 షోరూములను ప్రారంభించాలని యోచిస్తున్నట్లు తెలిపారు. ఇందులో దేశం వ్యాప్తంగా 60 షోరూమ్‌లు, విదేశాలలో 37 షోరూమ్‌లను ప్రారంభించ బోతున్నామన్నారు. మార్చి 2023 నాటికి 13 దేశాల్లో బలమైన ఉనికితో షోరూముల సంఖ్యను 373కు తీసుకెళ్లడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. 2025 సంవత్సరం నాటికి మలబార్ గోల్డ్, డైమండ్స్ ఆదాయంలో 2.5 రెట్ల వృద్ధి




సాధించి 75,000 కోట్ల రూపాయల ఆదాయంతో ప్రపంచంలోనే అతి పెద్ద రిటైలర్ అవతరించే లక్ష్యంతో ఈ విస్తరణ ప్రణాళికను సిద్ధం చేయడం జరిగిందని పేర్కొన్నారు.



# విశాఖ ఉద్రిక్తం

## ఎపి మంత్రుల కార్లపై దాడి

## మంత్రి రోజా కారుపై చీపుర్లు, చెప్పలతో దాడి

## ఘటనపై పోలీసు దర్యాప్తు

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త:** విశాఖలో పొలిటికల్ హీటె క్కింది. శనివారం వైసీపీ, టిడిపి, జనసేన, మూడు కార్యక్రమాలు చేపట్టాయి. దీంతో విశాఖలో హైటెన్షన్ నెలకొంది. విశాఖ గర్జన కోసం వైసీపీ లక్ష మంది 3.4 కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టింది. మరోవైపు జనసేన అధినేత విశాఖలో పర్యటించారు. విశాఖ గర్జనకు పోటీ గా టిడిపి సేవ్ ఉత్తరాంధ్ర సమావేశం నిర్వహిం చడానికి ఉత్తరాంధ్ర నుంచి టిడిపి ప్రజాప్రతినిధులు, నేతలు చేరుకున్నారు. ఒక్కసారిగా మూడు పార్టీల కార్యక్రమాలు ఉండటంతో పోలీసులు ముందస్తుగానే అప్రమత్తమై భద్రతను కట్టు దిట్టం చేశారు. ఇదిలా వుండగా విశాఖ గర్జనకు హాజరైన మంత్రులు కార్యక్రమం పూర్తి చేసుకొని తిరిగెళ్తుండగా విశాఖ ఎయిర్‌పోర్టు దగ్గర జనసైనికులు మంత్రుల కార్లపై దాడికి దిగారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ విశాఖ పర్యటన నేపధ్యంలో విమానాశ్రయం వద్దకు చేరుకొన్న జనసైనికులు మంత్రులు జోగి రమేష్, రోజా, టిటిడి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి కార్లపై విరుచు కుపడడంతో మంత్రులు, నేతలు బిత్తరపో యారు. కార్లపై కర్రలు, రాళ్లతో దాడి చేయడం తో పాటుగా మంత్రులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. జనసేన కార్యకర్తల దాడిలో జోగి రమేష్ కారు అద్దాలు ధ్వంసం అయ్యాయి. జనసైనికుల దాడి లో వైసీపీ కార్యకర్త దిలీప్‌కు గాయాలయ్యాయి. దీనితో మంత్రి జోగి రమేష్ స్పందించి ఇది మంచి పద్ధతి కాదంటూ పేర్కొ న్నారు. జనసై నికు లు జరిపిన దాడిపై పవన్ కళ్యాణ్ సమా ధానం చెప్పాలని పలువురు డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై విశాఖ నగర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మంత్రి రోజా కారుపై చీపుర్లు, చెప్పులతో దాడి..విశాఖ ఊహించని రీతిలో వైసీపీకి జనసేన షాక్ ఇచ్చింది. విశాఖ గర్జన ముగించుకొని తిరిగి వెళ్తున్న మంత్రులపై జనసేన కార్యకర్తలు విరుచుకుపడ్డారు. మంత్రు లు జోగి రమేష్, రోజా కార్ల అద్దాలను జనసై నికులు ధ్వంసం చేశారు.

కార్లపై పిడిగుద్దులతో జనసైనికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఊహిం చని అటాక్‌తో మంత్రులు, వైసీపీ నేతలు బిత్తర పోయారు. రోజా కారుపై జనసేన మహిళా కార్యకర్తలు చెప్పులు, చీపుర్లను విసిరారు.

## 3 రాజధానుల

# విశాఖ గర్జన

## ఉరిమిన ఉత్సాహం, ఉరకలెత్తిన జనం

## ఎడతెరిపిలేని వానలోనూ ఎలుగెత్తిన గొంతులు

## విశాఖకు జైకొట్టిన మూడు ప్రాంతాల నేతలు



శనివారం విశాఖ గర్జనకు హాజరైన అశేష జనవాహిని

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** విశాఖను రాజధానిగా చేసుకోవాలన్న పట్టుదల, వెనకబాటుతనం నుంచి బయటపడాలన్న పంతం.. ఉత్త రాంధ్ర వాసుల్లో బలంగా కనిపించింది. ఎడతెరిపిలేని వర్షాన్ని కూడా లక్ష్యపెట్టకుండా లక్ష్యం దిశగా వయోభేదం లేకుండా జనం ఉద్యమ బాట పట్టడం కనిపించింది. వెరసి మూడు రాజధానులకు మద్దతుగా చేపట్టిన విశాఖ గర్జన గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఉత్త రాంధ్ర, దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల నుంచి తరలివచ్చిన హేమా హేమీలు విశాఖను పరిపాలనా రాజధానిగా చేయాలన్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్ణయాన్ని బలపరుస్తూ దీనికి అడ్డ పడుతూ బాబు చేస్తున్న చేష్టలను దుయ్యబడుతూ నాయకులు చేసిన ప్రసంగాలు ఉద్యమకారులను మరింత ఆలోచింపజేశాయి. విశాఖను రాజధానిగా చేసుకోవాలన్న ఆకాంక్ష జనంలో మరింత బలపడింది. విశాఖ గర్జన ఉద్యమం శనివారం ఉదయం తొమ్మిది గంటలకు స్థానిక ఎల్‌ఐసి భవనం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి ప్రారంభమైంది. జేఏసీ నాయకులు, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఉద్యమకారులకు ఆహ్వానం పలి కారు. వేలాదిగా తరలివచ్చిన జనం అక్కడ నుంచి ర్యాలీగా బయ లుదేరి స్థానిక బీచ్ రోడ్‌లోని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్దకు చేరుకున్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ర్యాలీ సాగింది. అక్కడ ఏర్పాటు చేసిన వేదికపై నుంచి జేఏసీ నాయకులు ప్రసంగించారు. జేఏసీ చైర్మన్ లజపతిరాయ్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఉమ్మడివిశాఖ జిల్లాల వైయస్‌ఆర్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం మూడు రాజధానులు ఏర్పాటు చేయా లని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారని, గత ప్రభుత్వంవారి స్వార్థం కోసం అమరావతిని రాజధానిగా ఎంపిక చేసిందని, న్యాయపరమైన చిక్కులు తొలగి వెంటనే విశాఖ రాజ ధానిగా పాలన, సాగిస్తామని చెప్పారు. మూడు రాజధానులను వ్య తిరేకిస్తూ ఉత్తరాంధ్రాపైకి దండయాత్రగా వస్తున్న వారిని దానికి మద్దతుఇస్తున్న వారికి ఉత్తరాంధ్ర ప్రజలు నిలదీయా లని ఆయన పిలుపునిచ్చారు. అమరావతి అభివృద్ధి అడ్డుపడని మాపైకి మీరెందుకు దండయాత్ర చేస్తున్నారని ప్రశ్నించాలని సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు. మూడు రాజధానులకు మద్దతుగా చేపట్టిన కార్యక్ర మాలకు తాను తప్పనిసరిగా హాజరవుతానని సుబ్బారెడ్డి వెల్లడించారు. శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ గత ప్రభుత్వం వివక్షతవల్ల ఉత్తరాంధ్ర ప్రాంతం వెనుకబడిపోయిందని, భూమి, భుక్తి, విముక్తి కోసం ఇక్కడ పోరాటాలు జరిగాయని, మరోసారి రాష్ట్ర విడిపోకుండా జాగ్రత్త పడటం కోసమే జగన్మోహన్‌రెడ్డి మూడురాజధానుల నిర్ణయం తీసుకున్నారని ఆయన తెలిపారు. మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ ఆంధ్రప్రాంత ప్రజలు ఒకసారి చెన్నైని మరొకసారి కర్నూల్‌ని, ఇంకోసారి హైదరాబాద్‌ని వదులుకోవాల్సి వచ్చిందని ఇకపై అటువంటి పొరపాటు మళ్లీ జరగకుండా జనగ్మో హన్‌రెడ్డి మూడు రాజధానుల నిర్ణయం తీసుకున్నారన్నారు. 130 సంవత్స రాల తర్వాత ఉత్తరాంధ్ర ప్రజలకు ఇటువంటి మంచి అవకాశం వచ్చిందన్నారు. రాజధానులను వ్యతిరేకించేవారిని ద్రోహులుగా భావించాలని, చంద్రబాబునాయుడు మాయలో పడకుండా జనం జాగరూకతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర విభజన సమయంలో ఏర్పాటు చేసిన శివరామకృష్ణ కమిటీ కూడా రాజధానికి విశాఖ సరైనదని చెప్పినా, రాజ్యాంగపరంగా నియమించిన కమిటీ సిఫార్సు లను కాదని, నారాయణ కమిటీకి చంద్రబాబు జై కొట్టారని ధర్మాన అన్నారు. మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు అమరావతిని దోచుకున్నారని మూడు ప్రాంతాలు సుభిక్షంగా ఉం డాలని, మూడు రాజధానుల నిర్ణయాన్ని జగన్మోహన్‌రెడ్డి తీసుకున్నారని అన్నారు. రాజధాని విషయం లో చంద్రబాబు చెప్పే మాటలు నమ్మవద్దన్నారు. మాజీ మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ మూడు ప్రాంతాలు అభివృద్ధి చెందకుండా చంద్రబాబునాయుడు ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొడుతున్నారన్నారు. సంపదనంతా అమరావతిలోనే పెట్టి అభివృద్ధి చేస్తే, ఆ తర్వాతి అమరావతి ప్రాంత ప్రజలు ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంత ప్రజలను తరిమేస్తే పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఊహించుకోవాలని ఆయన అన్నారు. అమరావతిలో చంద్రబాబు నాయుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడని 40 కోట్ల రూపాయలతో అప్పట్లో ఆ భూములు కోన్నారని ఇప్పుడు అవే భూమి 15 వందల కోట్ల రూపాయలు పలుకుతోందని నాని చెప్పారు. చంద్రబాబుకు ఉత్తరాంధ్ర రాయలసీమ ప్రజలపై ప్రేమ లేదని, ఆయనకు మద్దతుగా రాస్తున్న పేపర్లు, ఛానళ్ళను చూడవద్దని పిలుపునిచ్చారు.

మంత్రి రోజా మాటా్లడుతూ తాను రాయలసీమలో పుట్టినా ఉత్తరాంధ్ర ప్రజలకు మద్దతు ఇస్తున్నానంటే జగన్ నిర్ణయం ఎంత బలమైందో అర్థం చేసుకోవాలన్నారు. అమరావతిని మాత్రమే అభివృద్ధి చేస్తే మిగిలిన రెండు ప్రాంతాలు పూర్తిగా దెబ్బతింటాయి అని అన్నారు. చంద్రబాబు నాయుడు దత్తపుత్రుడు పవన్‌పెళ్లి చేసు కోవడానికి విశాఖ అమ్మాయి కావాలని, షూటింగులకు విశాఖ కావాలని, విశాఖ అభివృద్ధి చెందకూడ దన్నది ఆయన అభిమతమని రోజా అన్నారు. విశాఖను రాజధానిగా చేసుకోవాలన్న మీ పోరాటానికి సాష్టాంగ నమస్కారాలు చెబుతున్నానని రోజా అన్నారు. మంత్రి విడదల రజని మాట్లాడుతూ విశాఖ వాసులు ఉక్కు సంకల్పంతో రాజధాని సాధించుకోవాలని పిలుపునిచ్చారు. విశాఖ రాజధానిని సాధించుకుని బానిస సంకెళ్ళ నుంచి బయటపడాలని పిలుపునిచ్చారు.



## తెలంగాణలో అడుగడుగునా

## టిడిపి చేసిన అభివృద్ధే

### పార్టీ సభ్యత్వ నమోదును ముమ్మరం చేయండి

### తెలంగాణ టిడిపి నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 15:** తెలంగాణలో అడుగడుగునా టిడిపి చేసిన అభివృద్ధే ఉందని, చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ సభ్యత్వ నమోదును ముమ్మరం చేయాలని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. శనివారంనాడు తెలంగాణ టిడిపి నేతలతో(పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జీలు) ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో ఆయన సమావేశమయ్యారు. పార్టీ సభ్యత్వ నమోదు, సంస్థాగత నిర్మాణంపై సమీక్షించారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ప్రజల్లో టిడిపిపై అభిమానం నివురు గప్పిన నిప్పులా ఉంటుందని, అది ఎప్పుడైనా రాజుకుంటుందని, దానిని అర్పటంగానీ, ఆపటంగానీ ఎవరివల్లా కాదని పేర్కొన్నారు. ప్రజల్లో ప్రగాఢ అభిమానం ఉన్న పార్టీ తెలుగుదేశం,అభిమానాన్ని ఓట్లుగా మార్చుకోవడమే నాయకత్వ పటిమ అని పేర్కొన్నారు. పనిచేసేవాళ్లకే ప్రజల్లో గౌరవం ఉంటుందని, ప్రజల్లో ఉంటేనే పార్టీలో గుర్తింపు ఉంటుందని, పనిచేయకుండా గౌరవం, గుర్తింపు దొరకవనేది గుర్తంచుకోవాలన్నారు.తెలంగాణ,ఏపీ ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ టిడిపి రూపొందించినవేనని,పవర్ ప్లాంటన్నీ టిడిపి నెలకొల్పినవేనని చెప్పారు. ఐటీ,బిటీ,ఫార్మా కంపెనీలన్నీ టిడిపి తెచ్చినవేనని సామాజిక సంపద అంతా టిడిపి వల్ల పెరిగిందేనని చెప్పారు. స్థానికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేశామని, దేశాభివృద్ధికి దోహదపడ్డామని తెలిపారు. తెలంగాణలో చేరికలపై దృష్టి సారించాలని, ఇకపై ప్రతివారం టిటిడిపిలో చేరికలు ఉండేలా సమన్వయం చేసుకోవాలని పార్టీ నేతలకు సూచించినట్లు సమాచారం.

## యువత కలాంను ఆదర్శంగా తీసుకోవాలి

### కలాం జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం: గవర్నర్ తమిళిసై

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 15:** దివంగత భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ట్విట్టర్ ద్వారా విద్యార్థులు యువతతో ముచ్చటించారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాంకు ఘనంగా నివాళులు అర్పించారు. దేశాభివృద్ధిలో విద్యార్థులు.యువత భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో గవర్నర్ సోషల్ మీడియా వేదికగా పరస్పర చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. అబ్దుల్ కలాం జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని పెద్ద పెద్ద కలలు కనాలని,గొప్ప విజయాలు సాధించాలని ఆమె విద్యార్థులకు, యువతకు సూచించారు. దేశం కోసం ఆయన చేసిన సేవలు, మనందరికీ ఎప్ప టికీ స్ఫూర్తిని ఇస్తూనే ఉంటాయన్నారు. జెన్‌టియు లోని వివిధ కాలేజీల నుంచి పలువురు విద్యార్థులు విశ్వవిద్యా లయం అమలు చేస్తున్న క్రెడిట్ బేస్ డిటెన్షన్ సిస్టమ్‌కు సంబంధించిన తమ ఫిర్యాదులను పరిష్కరించేలా అధికారులను ఆదేశించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు.

## ఆకలి సూచీలో అట్టడుగున భారత్

### మంత్రి కెటిఆర్ ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 15:**అకలి సూచీలో భారత్ అట్టడుగున చేరింది. 121 దేశాల జాబితాలో విడుదలైన హంగర్ ఇండెక్స్‌లో భారత్ 107 స్థానంలో నిలిచింది. ఈ అంశంపై టిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఎన్‌పిఎ గవర్నమెంట్ సాధించిన మరో అద్భుతమైన విజయం ఇది అంటూ కెటిఆర్ వ్యంగ్యంగా ట్వీట్ చేశారు. ఆకలి సూచీలో భారత్ 101వ స్థానం నుంచి 107వ స్థానానికి చేరిందని తెలిపారు. ఈ ఫెయిల్యూర్‌ను బిజెపిలో జోకర్స్ అంగీకరించకుండా... భారత్‌కు వ్యతిరేకంగా ఇచ్చిన నివేదిక అని కొట్టిపారేస్తారని తాను అనుకుంటున్నానని కెటిఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. శ్రీలంక(64వ ర్యాంక్),నేపాల్(81), బంగ్లాదేశ్(84), పాకిస్తాన్(99), మన దేశం కన్నా ముందున్నాయని,దక్షిణాసియా దేశాల్లో అఫ్ఘనిస్తాన్(109 ర్యాంక్) మాత్రమే భారత్ కన్నా దిగువన ఉందన్నారు.

## లిక్కర్ స్కాం: అభిషేక్‌కు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 15:** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన లిక్కర్ స్కామ్ కేసులో బోయినపల్లి అభిషేక్‌రావు సిబిఐ కస్టడీ ముగిసింది. దీంతో ఆయనకు సిబిఐ కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. మొదటి నుంచి ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అభిషేక్‌రావుకు రాష్ట్రంలోని పలువురు రాజకీయ నేతలతో సంబంధాలు ఉన్నట్లు సిబిఐ గుర్తించింది. ఈ కేసులో తమకు సహకరించడం లేదని,తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని సిబిఐ అదుపులోకి తీసుకొని ఢిల్లీకి తరలించింది. లిక్కర్ స్కామ్‌లో రాష్ట్రం నుంచి అరెస్టయిన తొలి వ్యక్తి అభిషేక్‌రావు. బోయినపల్లి అభిషేక్‌రావును గత ఆదివారం(అక్టోబర్ 9న) రాత్రి హైదరాబాద్ కూకట్‌పల్లిలోని ఆయన ఇంట్లో సిబీఐ అధికారులు విచారించారు. అనంతరం అరెస్టు చేసి, టాన్సిట్ వారెంట్‌పై ఢిల్లీకి తరలించారు.లిక్కర్ కేసులో నిందితుడిగా చేర్చి సిబిఐ స్పెషల్ కోర్టు జడ్జి ఎమ్ కే నాగ్‌పాల్ ఎదుట సోమవారం (అక్టోబరు 10) మధ్యాహ్నం హాజరుపరిచారు. అనుమానాస్పద లావాదేవీల వివరాలు రాబట్టేందుకు 5 రోజుల కస్టడీ ఇవ్వాలని కోరారు. కోర్టు మూడు రోజుల కస్టడీకి అనుమతిచ్చింది. దీంతో అభిషేక్‌ను సిబిఐ అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు. లిక్కర్ స్కామ్‌లో రూ.3.85 కోట్లు అభిషేక్‌రావు అకౌంట్ల నుంచి ఇండో స్పిరిట్ ఎండీ సమీర్ మహేంద్రకు వచ్చినట్లు కోర్టుకు సిబిఐ తెలిపింది. ముందుగా సౌత్ లాబీ పేరుతో ఆ మొత్తం 3 అకౌంట్ల నుంచి అభిషేక్ ఖాతాల్లో జమ అయినట్లు పేర్కొంది. ఢిల్లీ లిక్కర్ కేసులో రాష్ట్రం నుంచి మొట్టమొదటి అరెస్ట్ జరగడం రాజకీయ,వ్యాపార వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ కేసుతో సంబంధాలున్న రాష్ట్రానికి చెందిన మరో ముగ్గురిని అభిషేక్ స్టేట్‌మెంట్ ఆధారంగా త్వరలో సిబిఐ అరెస్ట్ చేసే అవకాశాలు ఉన్నాయి. ఆగస్టు 17న సిబిఐ ఎఫ్‌ఐఆర్ నమోదు చేయగా, ఇందులో హైదరాబాద్ కోకాపేట్‌కు చెందిన అరుణ్ రామచంద్ర పిళ్లై 14వ నిందితుడిగా ఉన్నాడు. రామచంద్ర పిళ్లై రాబిన్ డిస్టలరీస్,రాబిన్ డిస్ట్రిబ్యూషన్ ఎల్‌ఎల్‌పీ కంపెనీలకు డైరెక్టర్‌గా ఉన్నాడు. రాబిన్ డిస్ట్రిబ్యూషన్ ఎల్‌ఎల్‌పీకి బోయినపల్లి అభిషేక్‌రావు కూడా డైరెక్టర్‌గా ఉన్నాడు. ఢిల్లీ లిక్కర్ పాలసీ స్కామ్‌లో రామచంద్ర పిళ్లై ద్వారా రూ.2 కోట్ల నుంచి రూ.4కోట్లు చేతులు మారినట్లు సిబిఐ గుర్తించింది. ఢిల్లీకి చెందిన ఇండోస్పిరిట్ కంపెనీ ఎండీ సమీర్ మహేంద్రు,ముంబాయికి చెందిన విజయ్ నాయర్ ద్వారా లంచం డబ్బు ప్రభుత్వ అధికారులకు అందినట్లు ఆధారాలు సేకరించింది. ఈ క్రమంలోనే కోకాపేట్‌లోని రామచంద్రం పిళ్లై నానక్‌రామ్‌గూడ,గచ్చిబౌలిలోని అభిషేక్‌రావు ఆఫీసుల్లో సిబిఐ అధికారులు తనిఖీలు చేశారు. రామచంద్ర పిళ్లై ద్వారా జరిగిన లిక్కర్ డీలింగ్‌లో సమీర్ మహేంద్రకు రూ.3.85 కోట్లు అభిషేక్‌రావు నుంచి ట్రాన్స్‌ఫర్ అయినట్లు సిబిఐ అనుమానిస్తోంది. అనుమానస్పద మూడు అకౌంట్లు ఎవరివి అనే కోణంలో దర్యాప్తు చేస్తోంది. ప్రధానంగా అభిషేక్‌రావు నుంచి ఢిల్లీకి చేరిన డబ్బుపై సిబిఐ ఫోకస్ చేసినట్లు తెలిసింది. లిక్కర్ మీటింగ్ జరిగిన రోజుల్లో హైదరాబాద్ నుంచి ఢిల్లీకి వచ్చిన వారి వివరాలు,మీటింగ్స్‌లో పాల్గొన్న వారి వివరాలను సిబిఐ ఇప్పటికే సేకరించింది. ఇందులో భాగంగానే ఇటీవల హైదరాబాద్‌లో వెన్నమనేని శ్రీనివాస్‌రావును విచారించింది. అతడి కంపెనీల నుంచి ఢిల్లీకి ఫ్లైట్ టిక్కెట్లు బుక్ అయినట్లు గుర్తించి.. దాని ఆధారంగా ముందుకు వెళ్తున్నది. ఇదే క్రమంలో మరో ముగ్గురిని అరెస్ట్ చేసే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది.

బోయినపల్లి అభిషేక్‌రావు 9 కంపెనీలకు డైరెక్టర్‌గా ఉన్నాడు. రాబిన్ డిస్ట్రిబ్యూషన్ ఎల్‌ఎల్‌పీ కంపెనీకి అరుణ్‌రామచంద్ర పిళ్లైతో పాటు అభిషేక్ డైరెక్టర్‌గా కొనసాగుతున్నాడు. సికింద్రాబాద్ క్లాక్‌టవర్ సమీపంలోని నవకేతన్ కాంప్లెక్స్‌లో దీని ఆఫీసులు ఉన్నట్లు రికార్డుల్లో చూపారు. కానీ అక్కడ అనూస్ బ్యూటీ పార్లర్, మాస్టర్ స్యాండ్ పేరుతో షాపులు నిర్వహిస్తున్నారు. ఈ రెండింటికి కూడా అభిషేక్ డైరెక్టర్‌గా ఉన్నాడు. అదే విధంగా ఎస్‌ఎస్ మైన్స్ అండ్ మినరల్స్,వ్యాల్యూ కేర్ ఎస్తెటిక్స్,నియోవర్స్ రియల్టీ ప్రైవేట్ లిమిటెడ్,అగస్తీ వెంచర్స్, జియస్ నెట్ వర్కింగ్ ప్రైవేట్ లిమిటెడ్,అనూస్ ఎలక్ట్రోలిసిస్ అండ్ ఒబెసిటీ సంస్థలకు డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఈ కంపెనీల లావాదేవీలపై అప్పుడే ఈడీ ఆధారాలు సేకరించింది. మనీ లాండరింగ్ కోణంలో దర్యాప్తు చేస్తున్నది. ఇదే క్రమంలో అభిషేక్‌రావు నుంచి ఇండో స్పిరిట్ కంపెనీ ఎండీ సమీర్ మహేంద్రకు ముట్టిన డబ్బు ఏ అకౌంట్ నుంచి వెళ్లిందనే వివరాలపై సిబిఐ ఫోకస్ పెట్టింది. అభిషేక్‌రావు ఇచ్చే స్టేట్‌మెంట్ ఆధారంగా సంబంధిత వ్యక్తులను అరెస్ట్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నది.

## ఆహార భద్రతలో భాగంగా అంగన్‌వాడీలకు పౌష్టికాహారం

● మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కమిషనర్ దివ్య

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** ఆహార భద్రతలో భాగంగానే అంగన్‌వాడీల ద్వారా పిల్లలు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కమిషనర్ దివ్య అన్నారు. ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో ఈ వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఐసిడిఎస్ పథకంలో ప్రభుత్వం పౌష్టికాహారంగా గుడ్డు, పాలు సరఫరా చేస్తోందని చెప్పారు.

త్వరలోనే రాష్ట్రంలోని గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార కిట్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందచేయనుందని తెలిపారు. కరోనా మహమ్మారి సమయంలో ధైర్యంగా అంగన్వాడీలు ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు పౌష్టికాహారాన్ని అందించడం అభినంద నీయమన్నారు. అలాగే ఫీవర్ సర్వేలో ఆరోగ్య సిబ్బందితో కలిసి అంగన్వాడీలు ఇంటింటికి సర్వే చేసి సేవలు అందించారన్నారని ప్రశంసించారు. ఈ పౌష్టికాహార దినోత్సవాన్ని పురస్కరించుకుని అంగన్వాడీలు అందరూ తెలంగాణలో ఏ ఒక్కరూ కూడా పౌష్టికాహార లోపం బారిన పడకుండా చూసుకుంటామని ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల కమిషనర్ అనిల్‌కుమార్, తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ ఛైర్మన్ తిరుమలరెడ్డి, జాతీయ పోషికాహార సంస్థకు చెందిన శాస్త్రవేత్త డాక్టర్ లక్ష్మయ్య, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరక్టర్లు లక్ష్మీదేవి, సునంద తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్-యశ్వంతపూర్-హైదరాబాద్‌ల మధ్య

# పండుగ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 15, ప్రభాతవార్త:** రానున్న దీపావళి పండుగను పురస్కరించుకుని దక్షిణ మధ్య రైల్వే తెలుగు రాష్ట్రాల మీదుగా హైదరాబాద్-యశ్వంతపూర్-హైదరాబాద్‌ల మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హైదరాబాద్ నుంచి యశ్వంతపూర్‌కు వెళ్లే నెంబర్ 07265 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు, ఈ నెల 18, 25 తేదీల్లో ప్రతి మంగళవారాల్లో రాత్రి 9:05 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరి సికింద్రాబాద్ 9:35/45, కాచిగూడ 10:10/15, ఉందానగర్ 10:45/47, షాద్‌నగర్ 11:02/04, జడ్చర్ల 11:34/35, మహబూబ్ నగర్ అర్థరాత్రి 12:03/05, వనపర్తిరోడ్ 12:35/36, గద్వాల 01:19/20, కర్నూలు 02:48/50, ద్రోణాచలం (డోన్), తెల్లవారు జామున 04:05/10, అనంతపురం 6:15/17, ధర్మవరం 07:18/20, హిందూపురం 8:20/22, యలహంక 10:04/05, యశ్వంతపూర్‌కు బుధవారం ఉదయం 10:50గంటలకు చేరుకుంటుంది.

తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07266ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 19, 26 తేదీల్లో ప్రతి బుధవారంమధ్యాహ్నం 3:50 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి, యలహంక సాయంత్రం 6:06/08, హిందూపురం 05:20/21, ధర్మవరం 6:20/25, అనంతపురం 7:05/07, ద్రోణాలచం (డోన్) రాత్రి 9:15/20, కర్నూలు 10:08/10, గద్వాల 11:39/40, వనపర్తి రోడ్ అర్థరాత్రి 12:11/12, మహబూబ్‌నగర్ 12:58/1:00, జడ్చర్ల 1:20/22, షాద్‌నగర్ 02:00/01, ఉందానగర్ 02:45/47, కాచిగూడ 03:15/20, సికింద్రాబాద్ 4:15/20, హైదరాబాద్‌కు గురువారం తెల్లవారుజామున 05:45గంటలకు చేరుకుంటుంది.

**తిరుపతి సికింద్రాబాద్-తిరుపతిల మధ్య**
**మరో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు**

.ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తిరుపతి-సికింద్రాబాద్-తిరుపతిల మధ్య కూడా ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్07481 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 16న, ఆదివారం రాత్రి 9:10 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి రేణిగుంట 09:25/27, కడప 10:58, 11:00, ఎర్రగుంట్ల 11:28/30, తాడిపత్రి అర్థరాత్రి 12:28/30, గుంతకల్లు 02:00/05, మంత్రాలయం 03:18/20, రాయచూర్ 03:48/50, తాండూరు 06:40/42, వికారాబాద్ 7:10/12, లింగంపల్లి 7:45/47, బేగంపేట 8:05/07, సికింద్రాబాద్‌కు సోమవారం ఉదయం 9:30 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07482 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 17న సోమవారం సాయంత్రం 6:10 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి బేగంపేట 6:30/31, లింగంప్లి 6:40/42, వికారాబాద్ 07:13/15, తాండూర్ రాత్రి 7:50/51, రాయచూర్ 10:43/44, మంత్రాలయం 11:10/11, గుంతకల్లు అర్థరాత్రి 12:40/45, తాడిపత్రి 02:15/17, ఎర్రగుంట్ల 03:10/12, కడప 3:42/44, రేణిగుంట 05:20/22తిరుపతికి మంగళవారం ఉదయం 6:40 గంటలకు చేరుకుంటుంది.



వేదికపై ప్రజలకు అభివాదం చేస్తున్న ఏఐసిసి నాయకుడు రాహుల్‌గాంధీ, మాజీ సీఎం సిద్దరామయ్య, డి.కె.శివకుమార్‌లు

## బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లతో దేశవిభజన ప్రమాదం

### ప్రజల్లో అభద్రత, నిరుద్యోగుల్లో ఆందోళన

### బళ్లారి బహిరంగసభలో రాహుల్‌గాంధీ

**బళ్లారి, అక్టోబరు 15, ప్రభాతవార్త:** బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లు హింసాత్మక ధోరణి కలిగి ఉన్నాయని, వీటి నుంచి దేశవిభజన ప్రమాదం పొంచి ఉన్నదని, దేశభక్తి పేరిట దేశవ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నాయని, అందుకే తమ యాత్రకు భారత్ జోడో అని నామకరణం చేసినట్లు ఏఐసీసీ నాయకుడు రాహుల్‌గాంధీ తెలిపారు. శనివారం భారత్ జోడో యాత్ర బళ్లారికి చేరుకున్న నేపథ్యంలో స్థానిక మున్సిపల్ కాలేజీ మైదానంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. భారత్ జోడో యాత్రలో విభిన్న ధర్మాలు, జాతులకు చెందిన వేలాది మంది వృద్ధులు, యువకులు, పిల్లలు, మహిళలు కలిసిగట్టుగా తనతో కలిసి అడుగులు వేస్తున్నారని, ఈ యాత్రలో ఎటువంటి ద్వేషం, హింస కనబడదని పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్రం పొడవునా ప్రజల నుంచి తన జోడో యాత్రకు అపూర్వమైన మద్దతు లభించిందని చెప్పారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు తమ యాత్ర కొనసాగుతుందని తెలిపిన ఆయన, 3570 కి.మీ. ప్రయాణం భారత్ జోడో యాత్ర ఉంటుందని, కేరళ మీదుగా కర్ణాటకలోకి చేరుకుందని, తొలుత ఇంత దూరం జోడోయాత్ర కొనసాగించడం తేలికైన విషయం కాదని భావించాను. రోజులు గడిచే కొద్దీ ఏదోశక్తి తనను మరింత ఉత్సాహవంతంగా పాదయాత్ర చేసేందుకు కారణమయ్యిందని, కర్ణాటక ప్రజలు తన అడుగులతో అడుగులు వేస్తూ తనకు సహకరించడం తాను చేసుకున్న పుణ్యకార్యమని చెప్పారు.

## కెసిఆర్ నివాసం ఎదుట టిఆర్‌ఎస్ మహిళా నేత ధర్నా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 15:** దేశ రాజధాని ఢిల్లీలోని తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నివాసం ఎదుట టిఆర్‌ఎస్ మహిళా నేత ధర్నాకు దిగారు. శనివారం ఉస్మానియా వర్సిటీ టిఆర్‌ఎస్ మహిళా ప్రెసిడెంట్ దాత్రిక స్వప్న ఆందోళన చేపట్టారు. సిఎం కెసిఆర్‌ను కలుద్దామంటే కూడా పోలీసులు కలవనివ్వడం లేదని తెలిపారు. కెసిఆర్‌ను హైదరబాద్‌లో కలుద్దామంటే ప్రగతి భవన్ ముందుకు కూడా రానివ్వడం లేదన్నారు. ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నామని, తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పని చేశామని చెప్పారు. ఉద్యమకారులకు అవకాశాలు కల్పించాలని దాత్రిక స్వప్న డిమాండ్ చేశారు.

# ఎన్నికల వాగ్దానాలు 90శాతం పూర్తి

## మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణు మంచు



మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణు మంచు 'మా'కు ఎన్నికై యేడాది పూర్తి అయ్యింది. ఎన్నికల సమయంలో తాను వాగ్దానం చేసిన అంశంలో 90 వాగ్దానాలను పూర్తి చేశారు. యేడాది కాలంతో పాటు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చిన సందర్భంగా పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణు మంచు, మాదాల రవి, శివ బాలాజీ మరియు ఇతర ప్యానెల్ సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశానికి మంచు మోహన్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విష్ణు మంచు మాట్లాడుతూ అక్టోబరు 13, 2021న నేను మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్‌లో “ప్రెసిడెంట్‌గా ఛార్జ్ తీసుకున్నాను. నాకు సపోర్ట్ చేసిన అందరికీ, మీడియాకి నా ధన్యవాదాలు.

మా ఎలక్షన్స్ హోరా హోరీగా ఒక స్టేట్ ఎలక్షన్స్‌గా జరిగాయి. ప్రతి తెలుగు ప్రేక్షకుడు తన సొంత ఎలక్షన్‌గా కృషి చేశారు. మా మేని ఫెస్టోలో చేసిన వాగ్దానాలు 90శాతం నెరవేర్చామన్నారు.

ప్రతి ఒక్కరికి అవకాశాలు రావాలి అనే అంశాన్ని సమకూర్చాం. నటీనటుల జాబితాతో ఒక పుస్తకం చేశాము. ఆ పుస్తకాన్ని ప్రతి నిర్మాతకి దర్శకుడికి పంపించాం. సోషల్ మీడియా యాప్ రెడీ చేస్తున్నాం.

**మహిళల సంరక్షణ:** మా అసోసియేషన్ మహిళల రక్షణ కోరుకుంటుంది. పద్మశ్రీ అవార్డు గ్రహీత సునీతా కృష్ణన్ గారిని అడ్వైసర్‌గా తీసుకుంటూ మేము ఒక కమిటీ ఏర్పాటు చేశాం. మహిళలకి ఏ విధమైన సమస్య వచ్చిన ఈ కమిటీ పరిష్కరిస్తుంది.

**మెంబర్ షిప్:** గతంలో 9 వందల చిల్లర సభ్యులు ఉన్నారు. కానీ 20 నుంచి 25శాతం మంది నటులే కాదు, అయితే ఇప్పుడు మెంబర్ షిప్ చాలా కఠినతరం చేసాం. కేవలం నటులకు మాత్రమే మెంబర్‌షిప్. లైఫ్ మెంబర్ అవ్వాలి అంటే ఒక హీరో కానీ హీరోయిన్ కానీ కనీసం రెండు చిత్రాల్లో నటించాలి. మరియు రెండు చిత్రాలు థియేటర్‌లో కానీ ఓటిటిలో విడుదల అయి ఉండాలి. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌కి కనీసం 10 సినిమాలు చేసి ఉండాలి. రెండు నిమిషాలు డైలాగు పోర్షన్ ఉండాలి. ఐదు నిమిషాల నిడివి ఉండాలి. లైఫ్ మెంబర్‌కి ఫ్రీ హెల్త్ ఇన్సురెన్స్ ఉంటుంది.

**పెన్షన్:** మేము 6 మెంబర్స్‌కి పెన్షన్ రద్దు చేస్తాం. ఎందుకంటే ఆ ఆరుగురు నటీనటులు కాదు. అర్హులైన వాళ్లకి 6వేల రూపాయల పెన్షన్ ఇస్తున్నాం. ఆర్థికంగా ఇబ్బంది ఉన్న వాళ్లకి పెన్షన్ ఇస్తున్నాం.

**క్రమశిక్షణ:** మా సభ్యులు ఎవరైనాసోషల్ మీడియాలో కానీ మీడియాలో కానీ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ గురించి వ్యతిరేకంగా మాట్లాడినా, ధర్నాలు చేసినావాళ్ల సభ్యత్వం రద్దు చేస్తాం. నటీనటులకి ఏమైనా ఇబ్బందులు ఉంటే మేము పరిష్కరిస్తాం. కానీ మీడియాకి వెళ్లిన సోషల్ మీడియాలో మాట్లాడిన సభ్యత్వం రద్దు చేస్తాం.

ఎలక్షన్స్: కనీసం ఐదు సంవత్సరాలు లైఫ్ మెంబర్‌గా ఉంటే వాళ్లు ఎలక్షన్‌లో పోటీ చేయవచ్చు.

**మా బిల్డింగ్:** ఫిలిం నగర్ క్లబ్ నుంచి 30 నిమిషాల దూరంలో ఒక బిల్డింగ్‌చూసాం. అది 6 నెలల్లో సిద్ధం అవుతుంది. లేకపోతే ఫిలిం నగర్ ఛాంబర్ కొత్త బిల్డింగ్ కడు తున్నారు. అయితే ఆ బిల్డింగ్‌లో మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్‌కి స్థలం ఉంటుంది. అప్పటి వరకు మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్‌కి అన్ని విధాలుగా సాయం చేస్తాను.

మా సభ్యులందరికీ మెడికల్ సపోర్ట్ ఇచ్చాము. దానికి మాదాల రవి గారు చాలా సహాయం చేశారు. ప్రతి నాలుగు నెలకొకసారి మెడికల్ హెల్త్ చెక్‌అప్ చేస్తున్నాం. మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఫండ్ రేసింగ్ ఈవెంట్ ఒకటి ప్లాన్ చేస్తున్నాం.

మంచు మోహన్ బాబు మాట్లాడుతూ, మా సభ్యులు చాలా బాగా పని చేస్తున్నారు. మోహన్ బాబు యూనివర్సిటీలో సినిమా ఇండస్ట్రీలో పనిచేసే ప్రతి ఒక్కరికి స్కాలర్‌షిప్ ఇస్తున్నాం. చాలా మంది చదువుతున్నారు. ఇంకా ఎవరైనా చదవాలి అంటే కచ్చితంగా వాళ్లకి స్కాలర్‌షిప్ ఇస్తాం అని తెలిపారు.

# 'క్రేజీ ఫెలో'కు ఘన విజయం అందించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు

## ప్రెస్ మీట్‌లో చిత్ర యూనిట్



యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో ఆది సాయికుమార్ కథానాయకుడిగా నిర్మాత కె.కె.దాధామోహన్ శ్రీ సత్యసాయి ఆర్ట్స్ నిర్మాణంలో ఫణికృష్ణ సిరికి దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ “క్రేజీ ఫెలో'. దిగంగన సూర్యవంశి, మిర్నా మీనన్ కథానాయికలు.

అక్టోబర్ 14న విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ విజయం అందుకుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రెస్ మీట్ నిర్వహించింది.

హీరో ఆది మాట్లాడుతూ “క్రేజీ ఫెలో'కి అన్ని చోట్ల నుండి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేస్తున్నారు. మంచి రివ్యూలు వస్తున్నాయి. మౌత్ టాక్ అద్భుతంగా వుంది. ఎంజాయ్ చేస్తూ ఈ సినిమాను చేశానన్నారు”.

దిగంగన సూర్యవంశి మాట్లాడుతూ “క్రేజీ ఫెలో నాకు చాలా ప్రత్యేకమైన సినిమా. నిర్మాత రాధామోహన్ గారికి కృతజ్ఞతలు. హీరో ఆది గారితో పని చేయడం ఆనందంగా వుంది. చాలా ఎనర్జిటిక్ యాక్టర్. దర్శకుడు ఫణిగారు చాలా క్లారిటీ వున్న దర్శకుడు. ఈ సినిమాకి పని చేసినవారందరికీ కృతజ్ఞతలు” అన్నారు.

“ఈ చిత్రంలో అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు కృతజ్ఞతలు. చాలా మంచి పాత్ర ఇచ్చార”ని మిర్నా మీనన్ అన్నారు.

నిర్మాత కె.కె.రాధామోహన్ మాట్లాడుతూ “క్రేజీ ఫెలో కోసం మంచి టీం వర్క్ చేశాం. ఈ విజయం అందరి సమిష్టి కృషి. ఈ సినిమా ప్రేక్షకుల అభిమానం పొందడం చాలా ఆనందంగా ఉంద”న్నారు.

దర్శకుడు ఫణికృష్ణ మాట్లాడుతూ “మంచి సినిమా వస్తే ప్రేక్షకులు థియేటర్‌కి వస్తారని క్రేజీఫెలోతో మరోసారి రుజువు చేసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు. నాకు అవకాశం ఇచ్చిన నిర్మాత, హీరో ఆది గారికి కృతజ్ఞతలు” అన్నారు.

“ఈ సినిమాలో మంచి పాత్ర ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్, ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు” అన్నారు నర్రా శ్రీనివాస్.

సతీష్ ముత్యాల మాట్లాడుతూ “క్రేజీ ఫెలోని ప్రేక్షకులు అద్భుతంగా ఆదరిస్తున్నారు.

ఆది, ఫణికృష్ణ, నిర్మాతలకు కృతజ్ఞతలు. ఈ సినిమా కోసం మంచి టీం వర్క్ చేసాం. ఈ సినిమాకి ఘన విజయం ఇచ్చిన ప్రేక్షకులకు మరోసారి కృతజ్ఞతలు” తెలిపారు.



# అడవిశేష్ చేతుల మీదుగా హాసీన టీజర్ రిలీజ్



ప్రియాంక డే టైటిల్ రోల్‌లో సాయి తేజ గంజి, థన్వీర్, శివగంగా, ఆకాశ్ లాల్,వశిష్ణ నారాయణ, అభినవ్, శ్రేష్ట ప్రధానపాత్రల్లో తెరకెక్కించిన చిత్రం హాసీన.

ఒక నిమిషం 41 సెకనుల నిడివితో కూడిన ఈ టీజర్ ఆధ్యంతం ఆకట్టుకుంది. సగటు ప్రేక్షకుడు కనెక్ట్ అయ్యేలా ఈ టీజర్ కట్‌చేశారు. స్నేహితులు చివరి వరకూ వెంటే ఉంటారు. కానీ అన్ని సమయాల్లో మాత్రం కాదు అనే కాన్సెప్ట్ తీసుకుని ఈ సినిమాను రూపొందించారు. యూత్ ఆడియన్స్‌ని థ్రిల్ చేసే సన్నివేశాలతో ఆకట్టుకుంది.

ఈ టీజర్ రిలీజ్ చేసిన అనంతరం అడవిశేష్ మాట్లాడుతూ, హాసీనా అనేది హీరోయిన్ ఓరియెంటెడ్ సినిమా అని, 84 మంది కొత్త నటీనటులతో ఈ సినిమా రూపొందించడం విశేషమని చెప్పారు. టీజర్ చాలా బాగా వచ్చిందని అన్నారు.

ఈ చిత్రం సూపర్ సక్సెస్ సాధించాలని కోరుకుంటూ చిత్రయూనిట్ మొత్తానికి ఆల్ ది బెస్ట్ చెప్పారు.

అంతకుముందు ఈ చిత్రం నుంచి రాహుల్ సిప్లిగంజ్ ఆలపించిన పాటను విడుదల చేశారు యంగ్ హీరో నిఖిల్. ఈ పాటకు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది.

ఈ క్రమంలోనే తాజాగా విడుదల చేసిన ఈ టీజర్ సినిమాపై ఆసక్తిని పెంచుతూ అంచనాలు క్రియేట్ చేసింది. అతిత్వరలో ఈ సినిమాకు సంబంధించి రిలీజ్ డేట్, మరిన్ని వివరాలు ప్రకటించనున్నారు మేకర్స్.

ఈ సినిమాకు హరీష్ కృష్ణ ఎడిటర్‌గా, రామ కందా కెమెరామెన్‌గా, షారుక్ షేక్ సంగీత దర్శకుడిగా పనిచేస్తున్నారు. సంగీతాన్ని నవనీత్ చారి అందిస్తున్నారు. ఈ చిత్రానికి సాయి తేజ గంజి లైన్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.

**సాంకేతిక వర్గం:** ప్రొడ్యూసర్: ఎస్ రాజశేఖర్ రెడ్డి, తన్వీర్ ఎండి, డైరెక్టర్: నవీన్ ఇరగాని, లైన్ ప్రొడ్యూసర్: సాయి తేజ గంజి, ప్రొడక్షన్ మేనేజర్: పింటు శుభం, మ్యూజిక్: షారుక్ షేక్: ఎడిటర్: హరీష్ కృష్ణ (చంటి), సినిమాటోగ్రాఫర్: రామ్ కంద.





# భూషణ్ కుమార్ కాంబోలో రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ 'ఓ పరి' తెలుగు వర్షన్‌ను లాంచ్ చేసిన టాలీవుడ్ కింగ్ నాగార్జున

టీ సీరిస్ అధినేత భూషణ్‌కుమార్, రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్‌ను సరికొత్తగా చూపించేశారు. ఓపరి అంటూ ప్రైవేట్ ఆల్బమ్‌ను హిందీలో రిలీజ్ చేశారు. ఈ పాటను రణ్‌వీర్ సింగ్ విడుదల చేయగా ఆడియెన్స్ నుంచి మంచి రెస్పాన్స్ అందుకుంది. ఇక ఇప్పుడు ఈ పాటను తెలుగు, తమిళ భాషల్లోనూ విడుదల చేశారు. తెలుగులో కింగ్ నాగార్జున ఈ పాటను రిలీజ్ చేశారు. తమిళంలో యూనివర్సల్ హీరో కమల్ హాసన్ రిలీజ్ చేశారు. తెలుగు, తమిళ బిగ్ బాస్ స్టేజ్ మీద దేవీశ్రీ ప్రసాద్ చేసిన ఈ పాటను రిలీజ్ చేసి అభినందించారు.

నాగార్జున మాట్లాడుతూ “దేవిశ్రీ ప్రసాద్ రాసి, పాడి, కంపోజ్ చేసి ఓ పరి పాట హిందీలో అద్భుతమైన విజయం సాధించింది. ఇప్పుడు ఈ పాటను తెలుగులోనూ రిలీజ్ చేశారు. మన తెలుగు వారికి కూడా ఆ పాట కచ్చితంగా నచ్చుతుంది. దేవీశ్రీ ప్రసాద్ ప్రతిభను చూస్తే నాకు ముచ్చటేస్తుంటుంది. ఇంత మంచి పాటను కంపోజ్ చేసినందుకు దేవీశ్రీ ప్రసాద్‌కు కంగ్రాట్స్” అని అన్నారు. ఈ సందర్భంగా దేవిశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ “నాగార్జున సర్, కమల్‌హాసన్ సర్‌లకు థాంక్స్. నా ఈ కష్టంలో వారి సాయం ఎంతో విలువైంది. ఇంటర్నేషనల్ సాంగ్ చేయాలనే నా ఆలోచనను ముందు కమల్‌హాసన్ సర్‌తోనే పంచుకున్నాను. ఆయన ఇచ్చిన సలహాలు, సూచనలతోనే ఈ పాటను పూర్తి చేయగలిగాను. ఆయనకు సంగీతం మీదున్న మక్కువ, నాలెడ్జ్ వల్లే మేం ఇద్దరం ఇంత సన్నిహితంగా మారిపోయాం. అందుకే ఈ పాటను ఆయనే రిలీజ్ చేయాలని నేను కోరుతున్నాను” అని అన్నారు.

“ఓపరి' పాటకు హిందీలో మంచి రెస్పాన్స్ వచ్చింది. నాగార్జున, కమల్‌హాసన్ వంటివారు తెలుగు తమిళ భాషల్లో ఈ పాటను రిలీజ్ చేయడంతో మరింత మందికి రీచ్ అయ్యి అద్భుతమైన స్పందన లభిస్తుందని నిర్మాతలు భావిస్తున్నారు.

# 'మెగా 154' టైటిల్ టీజర్ దీపావళికి



మెగా స్టార్ చిరంజీవి, మాస్ మహారాజా రవితేజ, బాబీ, మైత్రీ మూవీ మేకర్స్ 'మెగా 154' టైటిల్ టీజర్ దీపావళికి విడుదల, డబ్బింగ్ ప్రారంభం మెగా స్టార్ చిరంజీవి, టాలెంటెడ్ డైరెక్టర్ బాబీ(కెఎస్ రవీ ంద్ర), మోస్ట్ హ్యాపెనింగ్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ క్రేజ్ కాంబేషన్‌లో రూపుదిద్దుకుంటున్న మోస్ట్ మోస్ట్ అవైటెడ్ మూఈవీ మెగా 154. ఈ చిత్రానికి సంబంధించి “మెగా 154' టీమ్ డబ్బింగ్ ప్రారంభించింది. 2023 సంక్రాంతికి సినిమా విడుదల కానున్న నేపథ్యంలో షెడ్యూల్ ప్రకారం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అలాగే మెగా 154 టైటిల్ టీజర్ అప్డేట్ కూడా వచ్చింది. దీపావళి కానుకగా టైటిల్ టీజర్ విడుదల కానుంది. సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ ట్వీట్ చేస్తూ “బాబీ సర్‌కి అభినందనలు. మీ కల నిజం కాబోతుంది. దీపావళికి బాస్ ఎక్సయిటింగ్ టీజర్. నేను బ్యాక్ గ్రౌండ్ స్కోర్ పూర్తి చేసాను. మీ అందరితో కలిసి మెగా మాస్ ఎంటర్‌టైనర్‌ను థియేటర్లలో చూడటానికి సంక్రాంతి వరకు ఆగలేకపోతున్నా” అని వెల్లడించారు. అన్ని కమర్షియల్ హంగులతో కూడిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్గఆ తెరకెక్కుతున్న ఈ చిత్రంలో చిరంజీవి సరసన శృతిహాసన్ కథానాయికగా నటిస్తోంది.

నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, జికె మోహన్ సమ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మెగా 154 కోసం ప్రముఖ నటులు, అత్యున్నత స్థాయి సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. మెగా స్టార్ చిరంజీవికి అనేక బ్లాక్‌బస్టర్ ఆల్బమ్‌లను అందించిన దేవీశ్రీప్రసాద్ మెగా 154కి సంగీతం అందించగా, ఆర్థర్ ఎవిల్సన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఈ చిత్రానికి బాబీ కథ, మాటలు రాయగా, కోన వెంకట్, కె. చక్రవర్తి, కె.చక్రవర్తి రెడ్డి స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. రైటింగ్ డిపార్ట్‌మెంట్‌లో హరి మోహనకృష్ణ, వినీత్ పొట్లూరి కూడా పని చేస్తున్నారు.

# పాటల పల్లకిలో ఐక్యూ

మధ్య తరగతికి చెందిన ఓ అమ్మాయి తన తెలివితేటలతో ప్రపంచ స్థాయి గుర్తింపు ఎలా తెచ్చుకుంది? అనే కథాంశంతో ఐక్యూ సినిమా తెరకెక్కుతోంది. కాలేజ్ నేపథ్యంలో తెరకెక్కుతున్న “ఐక్యూ' చిత్రంలో కాయగూరల సాయిశరణ్, పల్లవి, ట్రాన్సీ హీరో హీరోయిన్లు, శ్రీనివాస్ జిఎల్‌బి దర్శకుడు. కాయగూరల లక్ష్మీపతి నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేశారు. డబ్బింగ్ కూడా పూర్తి కావడంతో రీ రికార్డింగ్ జరుపుతున్నారు. పాటలను ఇదే వారంలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు నిర్మాత తెలిపారు. “ఐక్యూ' సినిమా చిత్రీకరణ హైదరాబాద్, అనంతపురంలో జరిగింది. ఈ సినిమా టీజర్ ఫస్ట్ లుక్, పోస్టర్ ఇప్పటికే విడుదల చేశారు. నవంబరులో సినిమా విడుదల చేస్తామని శ్రీనివాస్ జిఎల్‌బి తెలిపారు. సినిమా చేసిన యువతకు ప్రేరణ కలిగించే అంశాలు ఇందులో ఉన్నాయి.. అని చెప్పారు.

ఇతర పాత్రల్లో సుమన్, సత్యప్రకాష్, సూర్య, గీతాసింగ్, బెనర్జీ తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి కథ, మాటలు, సంగీతం ఘటికాచలం, ఛాయాగ్రహణం టి.సురేంద్రరెడ్డి అందిస్తున్నారు.


# ఖర్చు నోట్ చేసుకోండి..

**చదువులు, ఉద్యోగాలు, వ్యాపారాలు.. ఒకటేమిటి.. అన్ని విషయాల్లో మగవాళ్లకి దీటుగా నిలుస్తున్నాం. మరి ఆర్థిక విషయాల సంగతేంటి? ఈ పొరపాట్లు చేయడం లేదు కదా !**

**బడ్జెట్..** కొలువులో చేరడంతోనే ఆర్థిక స్వేచ్ఛ వచ్చేస్తుంది. నచ్చినవన్నీ కొనేయడం, అడగ్గానే అందరికీ డబ్బులిచ్చేయడం వంటివి చేస్తున్నారా? మరి తర్వాతి అవసరాలకెలా? పైగా ఇలా ఖర్చు చేసుకుంటూ పోతే సంపాదించిందంతా ఏమైందో కూడా తెలియదు. రూపాయి ఖర్చు పెట్టినా తప్పకుండా ఓ చోట నోట్ చేసుకోండి. ఎక్కడ ఎలా ఖర్చు చేశారన్న దానిపై అవగాహన ఉంటుంది.

**ఏం కొంటున్నారు?** ఇంకొందరికి డబ్బు వృథా అవుతుందేమోనని భయం. దీంతో నగలు, ఇంట్లోకి వస్తువులంటూ కొనిపెట్టేస్తుంటారు. బంగారు నగలంటే సరే! తర్వాత అయినా విలువ వస్తుంది కాబట్టి పర్వాలేదు. మిగతా వస్తువేదైనా కాలపరిమితి ఉంటుంది. కొన్నాళ్లకి పాడవుతాయి. అంటే వృథానేగా! పైగా నగల డిజైన్లు తరచూ మారుతుంటాయి. ఇప్పుడు కొనిపెట్టుకున్నా తర్వాత పాతగా అనిపించొచ్చు. మారిస్తే తరుగు దండగ. కొనే ప్రతిదీ ఇప్పుడు నిజంగా అవసరమా? కొనకపోతే గడవదా? అని ప్రశ్నించుకోండి. నిజాయితీగా అవునపిస్తేనే కొనండి.

**దాయడమేనా?** పొదుపు పేరుతో ఊరికే దాస్తూ వెళ్లకండి. కొంత మొత్తాన్ని చిన్న చిన్న పెట్టుబడులు పెట్టండి. రిస్క్‌శయం ఉంటే సురక్షితమైన వాటిలో పెడితే సరి. ఎంతోకొంత రిటర్న్లు అయినా వస్తాయి. జీవితమంటే అనుకోనిది జరగడం అనారోగ్యం, అనుకోని ఖర్చు ఉద్యోగం పోవడం లాంటివి ఎప్పుడైనా ఎదురవొచ్చు. కాబట్టి, అత్యవసర నిధినీ ఏర్పాటు చేసుకోండి.



**దాన్నీ ముందుగానే ..** పిల్లల భవిష్యత్తు కోసమనీ, పెళ్లి కోసమనీ ప్రతి రూపాయి పక్కన పెట్టారు సరే.. మరి మీ సంగతేంటి? మీ కోసమూ మీరే ఆలోచించుకోవాలి. వయసులో ఉండగానే రిటైర్‌మెంట్‌నీ ప్లాన్ చేసుకోవాలి. కొంతమొత్తాన్ని జమచేసుకొని ఉంచుకోవాలి. భవిష్యత్‌లో మీ ఆరోగ్యం నివాసం.. దేనికైనా అవసరం అవొచ్చు. ముసలి వయసులో ఎవరిపైనా ఆధారపడకుండానూ బతకొచ్చు.

**బాధ్యత ఎవరిది..** ' ఈ డబ్బు విషయాలు నాకు తెలియదు బాబూ'.. అంటూ నాన్న, అన్నయ్య, భర్త చేతిలో డబ్బంతా పోసేవారే ఎక్కువ. ఇదీ తప్పేనంటారు నిపుణులు. పరిస్థితి ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియదు. తీరా కష్టం ఎదురైతే చిక్కుల్లో పడొచ్చు. తెలియకపోతే తెలుసుకోండి. సలహా కోరండి. కానీ ప్రతి రూపాయి ఏమవుతుందన్న విషయం మీకు తెలిసేలా చూసుకోండి. ❑

# అక్షరం అనే ఆయుధంతో ఊరిని..

**ఒకవైపు మూఢ నమ్మకాలు.. మరోవైపు మద్యం రక్కసి తిష్టవేసిన ఆ ఊరిని.. అక్షరం అనే ఆయుధంతోనే బాగుచేస్తున్నారా దంపతులు. చదువు చెప్పడంలో, సేవలో.. రంగయ్య మాస్టారిలో సగం కాదు.. డబుల్ అని నిరూపిస్తున్నారు ఆయన శ్రీమతి కడేర్ల వీణ ..**

మట్టిబాటలు స్వాగతం పలికే సావర్‌ఖేడా గ్రామం గురించి ఒకప్పుడు పొరుగు ఊళ్లకి కూడా పెద్దగా తెలియదు. తెలంగాణ రాష్ట్రం కుమురంభీం జిల్లాలో ఉన్న ఈ మారుమూల గ్రామంలోకి పదేళ్ల క్రితం.. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిగా అడుగు పెట్టారు రంగయ్య మాస్టారు. స్తోమత ఉన్నా లేకున్నా.. ప్రైవేట్ పాఠశాలలే దిక్కు అనుకుంటున్న గ్రామస్థుల ఆలోచనలో మార్పు తీసుకొచ్చారాయన. తన అసాధారణ కృషికి గుర్తింపుగా గతేడాది జాతీయ ఉత్తమ ఉపాధ్యాయునిగా పురస్కారాన్ని అందుకున్నారు. సేవలో ఆయనకంటే మరో రెండు అడుగులు ఎక్కువ వేశారు వీణ. బడిలో పిల్లల్ని కన్న బిడ్డల్లా భావిస్తూ, పోటీపరీక్షల్లో గెలుపొందేలా వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారావిడ.

ఆమె సొంతూరు ఆదిలాబాద్. వ్యవసాయ కుటుంబం. 2007లో పెళ్లయ్యాక ఉట్నూరు వచ్చారు. బిఎ చదివి టిటిసి శిక్షణ పూర్తి చేసుకున్నారు. అన్ని సదుపాయాలూ ఉన్న ఉట్నూరుని వదులుకుని భర్తతో పాటు సావర్‌ఖేడాలో కాపురం పెట్టారు. నలుగురికి అక్షరజ్ఞానం పంచాలన్న లక్ష్యంతో భర్త పని చేస్తున్న పాఠశాలలోనే ఉచితంగా పాఠాలు చెప్పేవారు. ' మీ పిల్లల్ని మా బడిలో చేర్పించండి' అని అడగడాని కంటే ముందు తన ఇద్దరు పిల్లలు అక్షర, అభిరామ్‌లని ఆ బడిలోనే చేర్పించారు. భర్త సొంత డబ్బుతో బడిని బాగుచేద్దామంటే 'అంత కంటేనా' అంటూ ప్రోత్సహించారు. ఆ స్ఫూర్తితో గ్రామస్తులూ తలా కొంత వేసుకుని ఆ బడిని పొరుగు గ్రామాలు ముక్కున వేలేసుకొనేలా ఆధునిక వసతులతో తీర్చిదిద్దుకున్నారు. ఇవన్నీ జరిగాక యాభై నాలుగు మంది ఉండే విద్యార్థుల సంఖ్య.. 250కి పెరిగింది. ఇక చేర్చుకోలేం అని బోర్డు పెట్టాల్సి వచ్చింది. పిల్లలు పెరిగారు మరి బోధించడానికి ఉపాధ్యాయులు సరిపోరు కదా.. అప్పుడే వీణ రంగలోకి దిగారు. చదవుకోవాలని ఎంతో ఆశగా వచ్చిన పిల్లల్ని చూస్తూ ఉండలేకపోయాను. ఖాళీగా కూర్చోవడం కన్నా వాళ్లకు నాలుగు ముక్కలు నేర్పితే తృప్తిగా ఉంటుంది కదా. జీతం లేకపోతే ఏం, నేర్చుకుంటున్నప్పుడు వాళ్ల కళ్లలో సంతోషం చాలదూ'అంటారావిడ.

**మహిళల కోసం రాత్రిబడి...** రంగయ్య మాస్టారి కృషితో గ్రామంలో మద్యనిషేదం అమలవుతోంది. మరి వీణ ఏం చేస్తున్నారంటే.. మా ఊళ్లో 114 కుటుంబాలుండగా.. అందులో 550 మంది మహిళలు ఉన్నారు. వీళ్లలో ఎక్కువమంది నిరక్షరాస్యులే. వాళ్లకి



అక్షర జ్ఞానం అందించి మూఢనమ్మకాలకి దూరం చేయాలన్నది నా లక్ష్యం. ముఖ్యంగా ఏ ఇంట్లోనూ బాల్యవివాహాలు జరగకూడదనేది నా కోరిక. అలందుకే రాత్రి 7 నుంచి 9 గంటల మధ్యలో ఆడవాళ్లకి పాఠాలు చెబుతుంటా. ఈ ఏడాది చివర్లో ఎలాగైనా మా గ్రామాన్ని సంపూర్ణ అక్షరాస్యత కలిగిన గ్రామంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నా' అని వివరించారు వీణ. 'పండగలు, వేడుకలు అన్నీ గ్రామస్తులతో కలిసి చేసుకుంటాం. ఈ ఊరే మా కుటుంబం' అంటారు వీణ. ఊరివాళ్లూ వీరిని సొంత కుటుంబ సభ్యుల్లానే చూస్తారు. అందుకే రంగయ్య మాస్టారు వేరే చోటుకి బదిలీ అయినా గ్రామస్థులు పట్టుపట్టి మరీ ఆయన్ని ఇక్కడే ఉండేలా ఉన్నతాధికారులను ఒప్పించారు.

**ఇంటినే శిక్షణ కేంద్రంగా...** అంతటితో తన బాధ్యత అయిపోయింది అనుకోలేదు వీణ. వాళ్లకు మరింత మంచి భవిష్యత్తు అందేలా ఏదైనా యేయాలనుకున్నారు. అప్పుడొచ్చిందీ ఆలోచన.. నవోదయ, గురుకుల పాఠశాలల్లో.. ప్రవేశాలు పొందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం మొదలు పెట్టారు. ఏడాది పొడవునా బడిలో పాఠాలు చెప్పే వీణ వేసవిలో ఉట్నూరులో ఉన్న సొంత ఇంటిని పోటీ పరీక్షల శిక్షణా కేంద్రంగా మారుస్తారు. అక్కడకొచ్చే పిల్లలందరికీ భోజనం వసతి ఉచితంగా అందిస్తారు. ఇంతవరకూ ఆమె దగ్గర శిక్షణ తీసుకున్న వాళ్లలో 120 మంది గురుకుల, నవోదయ పాఠశాలల్లో ప్రవేశం పొందారు. సావర్‌ఖేడా స్కూల్లో సీటు దొరికితే.. పోటీపరీక్షల్లో గెలిచినట్టే అనేలా కృషి చేశారామె. 'మా పాఠశాలలని కార్పొరేట్ పాఠశాలకి దీటుగా తీర్చిదిద్దాలనేది ఆయన కోరిక. నాకు మాత్రం అక్కడ చదువుకున్న పిల్లలని ఉన్నతోద్యోగాల్లో చూడాలని ఆశ. అందుకే ఈ ఉచిత శిక్షణ. ఏటా 20-30 మంది పిల్లలు మా ఇంట్లోనే ఉంటారు. నా పిల్లలకూ, వాళ్లకూ నాకేమీ తేడా కనిపించదు. ఆ నమ్మకం ఉంది కాబట్టే వాళ్ల తల్లిదండ్రులు కూడా పిల్లల్ని నా దగ్గరకు పంపడానికీ పోటీ పడుతుంటారు. ఇక ఖర్చు అంటారా? మా వారి జీతంలో సగం ఇలాంటి కార్యక్రమాలకే ఖర్చుపెడతాం. ఇంతవరకూ ఏ ఆర్థిక ఇబ్బందీ రాలేదు. ఇకపైనా ఇలానే ఉంటాం' అంటారు వీణ. ❑

## చెలీ చిట్కా



పులిహోర కోసం అన్నం వండుతున్నపుడు ఎసరులో చెంచా వెనిగర్ లేదా రెండు చెంచాల నిమ్మరసం వేయండి. అన్నం అతుక్కోకుండా పొడిగా.. మల్లె పువ్వులా తెల్లగా వస్తుంది.

# మిక్స్‌డ్ వెజిటబుల్ పరోటా

**పరోటా పసందు..** 'హ్యాండ్స్ ఆఫ్ పరోటా' హ్యాష్‌ట్యాగ్ కొద్దిరోజులుగా ట్రెండింగ్‌లో ఉంది. సోషల్ మీడియాలో పరోటా మీమ్స్ వైరల్ అవుతున్నాయి. కారణమేంటో తెలుసా? జీఎస్‌టి, రోటీలపై 5 శాతం జీఎస్‌టీ ఉంటే, పరోటాలపై 18 శాతం జీఎస్‌టిని విధిస్తున్నారు. అందుకే పరోటా తినాలనిపిస్తే ఇంట్లోనే కానిచ్చేయండి. రకరకాల పసందైన పరోటా రుచులు ఆస్వాదించండి.



**కావలసినవి :** గోధుమ పిండి - రెండున్నర కప్పులు, పనీర్-100 గ్రాములు, ఉప్పు, తగినంత, నూనె-సరిపడా, బంగాళదుంపలు-రెండు, క్యారెట్- ఒకటి, క్యాలీఫ్లవర్-ఒకటి (చిన్నది), బీన్స్-ఐదారు, పచ్చి బఠాణీ-అరకప్పు, అల్లం వెల్లుల్లి పేస్టు- అర టీస్పూన్, పచ్చిమిర్చి-రెండు, గరంమసాలా-అరటీస్పూన్, జీలకర్రపొడి-అర టీస్పూన్, మామిడికాయ పొడి-అరటీస్పూన్, దంచిన ధనియాలు- టీస్పూన్, ఇంగువ-చిటికెడు, కొత్తిమీర-ఒక కట్ట.

**తయారీ :** ఒక బౌల్‌లో గోధుమపిండి తీసుకొని అందులో ఉప్పు, కొద్దిగా నూనె వేసి కలపాలి, తరువాత కొద్దిగా నీళ్ల పోసి మెత్తటి మిశ్రమంలా చేసుకోవాలి. కాస్త నూనెపూసి అరగంట పక్కన పెట్టుకోవాలి. బంగాళదుంపలను పొట్టు తీసి చిన్న ముక్కలుగా చేయాలి. క్యారెట్, బీన్స్, క్యాలీఫ్లవర్‌ను కట్ చేయాలి. కుక్కర్‌లో బంగాళదుంపలు, క్యారెట్, బీన్స్, క్యాలీఫ్లవర్, పచ్చిబఠాణీ వేసి, కాస్త ఉప్పు వేసి నాలుగు విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. మెత్తగా ఉడికిన వెజిటబుల్స్‌ను పాత్రలోకి తీసుకుని గుజ్జులా చేసుకోవాలి. స్టవ్‌పై ఒక పాన్ పెట్టి కాస్త నూనె వేసి కొద్ది సేపు ఉంచాలి. పనీర్‌ను సన్నగా తరిగి వేసి కాసేపు వేగనివ్వాలి. ఇప్పుడు ఉడికించి, మెత్తగా చేసి పెట్టుకున్న వెజిటబుల్ స్టఫ్ వేయాలి. కొద్దిగా ఉప్పు వేసి కలపాలి. మరో రెండు నిమిషాలపాటు వేగనిచ్చి, కొత్తిమీర వేసి కలిపి దింపాలి. మెత్తగా చేసి పెట్టుకున్న పిండిని కొద్ది కొద్దిగా తీసుకుంటూ వెడల్పాటి చపాతీలా చేసుకోవాలి. మధ్యలో వెజిటబుల్ స్టఫ్ పెట్టి నాలుగు వైపులా చపాతీని దగ్గరకు తీసుకుని మూయాలి. తరువాత మళ్లీ చపాతీ కర్రతో నెమ్మదిగా వెడల్పు చేయాలి. పాన్‌పై వీటిని నూనె వేస్తూ పరోటాను రెండు వైపులా కాల్చాలి. అంతే వేడి వేడి మిక్స్‌డ్ వెజిటబుల్ పరోటా రెడీ. ❑

# ఈ తొక్కల్లో విటమిన్లు

అన్ని పండ్ల తొక్కల్లో విటమిన్లు, ప్రొటీన్లు ఉన్నాయని మనందరికీ తెలుసు. అందుకని వాటిని ఆహారంగా తీసుకోలేం కదా. అయితే తొక్కే కదా అని తీసిపారేయవద్దు. వాటిని మరోలా ఉపయోగించవచ్చు.



నిమ్మకాయ తొక్కలు అందానికి మెరుగులు దిద్దుకునేందుకు ఉయోగపడతాయి. బకెట్ నీళ్లలో కొన్ని నిమ్మ తొక్కలు వేసి మరిగించి ఆ నీళ్లతో స్నానం చేయాలి. నిమ్మతొక్కల్లోని సిట్రిక్ యాసిడ్ వల్ల చర్మం మృదువుగా అవుతుంది. బయట తిరిగి పనులు చేసే వారికి చర్మ వేడికి కమిలి దుమ్ము చేరుతుంది. అలసటకు కూడా గురవతుంటారు. అలాంటప్పుడు అరటిపండు తొక్కతో ముఖమంతా మర్దనా చేసి ఆ తరువాత గోరువెచ్చని నీటితో కడగాలి. బొప్పాయి గుజ్జుతో ఫేసియల్ చేయడం అందరికీ తెలిసిందే. అయితే వీటి తొక్కలను కూడా ఎలా ఉపయోగించుకోవచ్చో చూద్దాం. తొక్కలను మిక్సీలో వేసి మెత్తగా చేసి దీన్ని ప్యాక్‌గా వేసుకుని పదినిమిషాల తరువాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. డెడ్ స్కిన్ తొలగి చర్మం మెరుస్తుంది. ఆపిల్ తొక్కలను కూడా మెత్తగా చేసి ముఖానికి పట్టించి, నెమ్మదిగా మర్దన చేస్తే రక్తప్రసరణ బాగా జరిగి చర ్మం కాంతివంతం అవుతుంది. నారింజతొక్కలను సున్నిపిండితో మరపట్టించి వాడితే చర్మం మృదువుగా అవుతుంది. తొక్కలను నీళ్లలో మరిగించి ఆ నీటితో స్నానం చేసే చర్మంలోని మలినాలు తొలగా పోతాయి. ❑

# పొడి చర్మమా.. డీహైడ్రేషనేమో !

**నిర్జీవంగా తయారవడం, చిన్న చిన్న పొక్కులు, ఎరుపెక్కడం, చర్మ ఛాయలో తేడాలు.. పొడిచర్మంతో ఎన్ని ఇబ్బందులో! దీనికితోడు ముందే వృద్ధాప్య చిహ్నాలు. కళ్లపక్కన, నుదిటి మీదా గీతలు, చర్మతత్వమే అంత అనుకుంటాం కానీ.. శరీరానికి తగినంత నీరు అందకపోయినా ఈ సమస్య ఎదురవుతుందట. దీన్నుంచి తప్పించుకోవాలంటే..**

◆ సబ్బును వదిలి తక్కువ గాఢత గల క్లెన్సర్‌కి మారండి. వాటిలోనూ కృత్రిమ సువాసనలు ఉండకూడదు. కాలమేదైనా గోరువెచ్చని నీటినే ముఖ్యం కడగడానికీ, స్నానానికీ ఉపయోగించాలి. నీటి ఆధారిత టోనర్‌ని స్కిన్ కేర్ రొటీన్‌లో తప్పనిసరిగా భాగం చేసుకోవాలి. ఇది చర్మంలో పిహెచ్ స్థాయుల్ని సమన్వయం చేసి, తిరిగి కోలుకునేలా చేస్తుంది.

◆ ఉదయం, సాయంత్రం ముఖం శుభ్రం చేసిన ప్రతిసారీ తేమనందించే సీరమ్‌ను తప్పక రాయాలి. హాలు నిక్ యాసిడ్, గ్లిజరిన్ ఉన్నవి పొడి చర్మం ఉన్నవారికి ఉత్తమ ఎంపిక. ఆపై మాయిశ్చరైజర్ రాస్తే.. ముఖా నికి తేమ అంది సహజంగా మెరు స్తుంది. దీనిలోనూ సెరామైడ్స్, అలోవెరా వంటివి ఉన్నవి ఎంచుకుంటే ఇన్‌ఫ్లమేషన్ నుంచీ కాపాడతాయి.



◆ యూవీ కిరణాలు చర్మానికి హాని చేయడమే కాదు పొడిబారుస్తాయి. ఎండలో ఎక్కువ సేపు ఉండాల్సొచ్చినా ప్రతి రెండు గంటలకూ సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోవాలి.

◆ చర్మానికి ఆహారపరమైన పోషణా కావాలి. రోజుకు 6-8 గ్లాసుల నీళ్లు. నీటి శతం ఎక్కువగా ఉండే పండ్లు, కూరగాయల్ని ఆహారంలో భాగంగా తీసుకోవాలి. అరగంట వ్యాయా మం, కనీసం 7 గంటల నిద్ర ఒత్తిడికి దూరంగా ఉంటే ఆరోగ్యకరమైన చర్మం మీ సొంతం. ❑

# నెట్ ఉపయోగం మితి మీరొద్దు

నెట్‌ను అవసరానికి మించి వినియోగించకుండా పిల్లలను ఆదిలోనే నియంత్రించాలంటున్నారు నిపుణులు.

పాఠాల కోసం పిల్లలు ఆన్‌లైన్ రీడింగ్ ప్రారంభించడం మంచిదే. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను వాళ్లు తెలుసుకోవడమూ అత్యవసరం. దాంతోపాటు ప్రమాదాలనూ కొని తెచ్చుకునే ప్రమామూ ఉండొచ్చు. అందుకే స్వీయ నియంత్రణ ఉండాలి. అయితే యుక్త వయసులో తెలియని ప్రతి విషయం పట్ల పిల్లలు ఆకర్షితులవుతారు. ఇది వారిని చెడు మార్గంలోకి తీసుకెళ్లే ప్రమాదం ఉంది. వీటి నుంచి పిల్లలను తప్పించి సక్రమ మార్గంలో నడిపించాలంటే పెద్దలే మార్గదర్శకులుగా వ్యవహరించాలి. ఆన్‌లైన్ సౌకర్యాన్ని కల్పించడంతోపాటు అందులోని ఇబ్బందులు, నష్టాలు



ప్రమాదాలపైనా అవగాహన కల్పించాలి.

పరిమితం.. కొన్ని ప్రాజెక్ట్‌లకు నెట్ అవసరం. తెలియని పాఠాల వివరాలూ తెలుసుకోవచ్చు. అలా చదువు కోసం ప్రారంభించి ఆన్‌లైన్ గేమ్స్‌కు అలవాటు పడతారు. అనవసరమైన అంశాల్లోనూ ప్రవేశిస్తారు. అందుకే ఇంటర్నెట్ సౌకర్యాన్ని పరిమితం చేయడం ముఖ్యం అంటున్నారు నిపుణులు. నెట్‌లో సమస్యలబారిన పడిన వారి వార్తలను వినిపించడం, అలా జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటివి పిల్లలకు ఎప్పటికప్పుడు అర్థమయ్యేలా చెప్పాలి. అవన్నీ వారిని ఆలోచించేలా చేస్తాయి. ❑

# వాగ్దానాలను నెరవేర్చే దేవుడు..

'ఫరో యోసేపును పిలువనంపెను. కాబట్టి చెరసాలలో నుండి అతని త్వరగా రప్పించిరి. అతడు క్షౌరము చేయించుకొని మంచి బట్టలు కట్టుకొని ఫరోయొద్దకు వచ్చెను' (ఆది 41:14), 'అయితే పానదాయకుల అధిపతి యోసేపును జ్ఞాపకము చేసికొనక అతని మరచి పోయెను' (ఆది 40:23).



యోసేపు ఏ తప్పు చేయక పోయినా అన్యాయంగా చెరసాలలో వేయబడ్డాడు. అక్కడ అతడు రెండు సంవత్సరాలున్నాడు. 'క్రీస్తుయేసునందు సద్భక్తి తో బ్రదుక నుద్దేశించు వారందరు హింసపొందుదురు' (2తిమోతి 3:12). ఈ వాక్యం యోసేపుకు చక్కగా సరిపోతుంది. ఏ నేరం చేయకపోయినా జైల్లో నేరస్తుడిగా ఉండిపోవాల్సి వచ్చింది. యోసేపు పానదాయకుల అధిపతిని వేడుకున్నాడు. రాజుతో మాట్లాడి ఇక్కడ నుండి తనను బయటికివచ్చేందుకు సాయం చేయమని కోరాడు. అయితే అతడు మర్చిపోయాడు. ఇదంతా దేవుడే చేశాడు. 'యెహోవా వాక్కు అతని పరిశోధించుచుండెను, రాజు వర్తమానము పంపి అతని విడిపించెను' (కీర్తన 105:19). అవును దేవుడి వాగ్దానాలు అతడియందు నేరవేర్చేందుకు దేవుడు అతడిని పరీక్షిస్తూ వచ్చాడు. రెండేళ్లు గడిచిన తర్వాత ఫరో రాజు కూడా కల కన్నాడు. అప్పుడు పానదాయకుల అధిపతికి యోసేపు గురించి జ్ఞాపకం వచ్చి, రాజుతో యోసేపు గురించి చెప్పాడు. వెంటనే యోసేపును రాజు వద్దకు తీసుకొచ్చారు. రాజు కలల భావాన్ని యోసేపు చెప్పాడు. అప్పటికే రాజు శకునగాండ్రవాళ్లను, విద్వాంసులకు కల గురించి చెప్పినను వారు దాని భావాన్ని చెప్పలేకపోయారు. అయితే యోసేపుకు ఆ కలల భావాన్ని దేవుడే బయలుపరచడం వల్ల దాన్ని వివరించి చెప్పాడు. యోసేపు చెప్పినట్లుగానే ఆ కలలు జరిగాయి. దీంతో యోసేపు ఐగుప్తుదేశంలో గొప్ప అధికారిగా మారాడు. దేవుడు మనకు ఇచ్చిన వాగ్దానాలను తప్పని సరిగా నెరవేరుస్తాడు. అయితే మనం విశ్వాసంతో పట్టుదలతో ప్రార్థనలో నిలకడగా జీవించాలి. నిరాశ, నిర్వేదాలను మన చెంతకు చేరకుండా దేవుడివైపు చూస్తూ ఓర్పుతో ప్రార్థనలో గడపాలి. అప్పుడే దేవుడి వాగ్దానాలను మనం స్వతంత్రించు కోగలం. మాట ఇచ్చిన దేవుడు మాట తప్పడు. కొన్ని సార్లు ఆలస్యం చేయవచ్చు. కానీ అలక్ష్యం మాత్రం చేయడు సుమా! కాబట్టి కష్టాలు, ఇబ్బందుల్లో జీవిస్తున్న వారు దేవుడు ఇచ్చిన వాగ్దానాలను జ్ఞాపకం చేసుకుంటూ, ఆ వాగ్దానాలను దేవుడి సన్నిధిలో ప్రతిరోజూ గుర్తుకు చేస్తూ, ప్రార్థనతో పోరాడాలి.

అంతర్వాణి

-పి.వాణిపుష్ప

# యేడాదంతా పచ్చని అజేలియా

ఏడాదంతా పచ్చని ఆకులతో, సువాసనలు నిండిన పూలనిచ్చే మొక్క ఇది. నెమ్మదిగా పెరుగుతుంది. తెలుపు, ఎరుపు, గులాబీ రంగుల్లో గరాటు ఆకారంలో ఉండే పూలు గుత్తులు, గుత్తులుగా పూస్తూ ఇంటికి శోభనిస్తాయి. ఆకులుగోధుమ రంగులోకి మారితే తీసేయాలి. పూలతొట్టిలో యాభైశాతం బంకమన్ను ఉంచితే ఎక్కువైన నీరు సులభంగా బయటకు పోతుంది. ఆకులు ముచుకునిపోయి తెల్లని చారలు ఉంటే పురుగు సోకినట్లు గుర్తించి తీసేయాలి. నేరుగా సూర్యరశ్మి పడే ఆవరణలో చక్కగా పెరుగుతుంది. బాల్కనీ, తోటలో పొదలో పెరిగే అజేలియను కత్తిరించి చిన్న పూల మొక్కగా పెంచుకోవచ్చు. గాలిలో తేమ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఇది చక్కగా పెరుగుతుంది. కిటికీల పక్కన పెంచుకోవచ్చు. విత్తనాలు, కత్తిరింపుల ద్వారా ప్రవర్థనం చేయవచ్చు. నీరు ఎక్కువగా అవసరం ఉండదు. వేర్లు పొడిబారి నట్లనిపిస్తే నీటితో తడపాలి. నీళ్లు ఎక్కువయితే వేరులో కుళ్లు వస్తాయి. తక్కువ మొత్తంలో ఎక్కువసార్లు నీళ్లు పోస్తుండాలి.

చిన్న తొట్లను తీసుకుని మూడేళ్ల తరువాత పెద్ద తొట్టిలోకి మార్చుకోవాలి. నాటిన మూడు నాలుగు వారాల్లో పూలు పూస్తుంది. ఆ తర్వాత వారానికోసారి నీటిలో కరిగే ద్రవరూప ఆమ్ల ఎరువులను అందించాలి. వాడిన పూలను ఎప్పటికప్పుడు తొలిస్తే కొత్త పూలు బాగా పూస్తాయి. ఉష్ణోగ్రత ఎక్కువయితే మొక్క పెరగదు. చలి తీవ్రమైనప్పుడు మొక్కను ఇంట్లోని వేడి ప్రదేశా ల్లో, నీడలోనే ఉంచాలి. తరచూ ఆకులు కొమ్మలు కత్తి రిస్తూ ఉండాలి. కొత్త ఆకులు వచ్చి మొక్క అందంగా కనిపిస్తుంది. ❐



## ఆట




# ఆసియా కప్ విజేతగా ఉమన్ ఇండియా

### శ్రీలంకను చిత్తుచేసిన భారత్ మహిళా జట్టు

**సిల్హెట్:(బంగ్లాదేశ్):** మహిళల ఆసియా కప్ 2022 విజేతగా భారత్‌నిలిచింది. శ్రీలంక మహిళా టీమ్‌తో శనివారంజరిగిన ఫైనల్‌మ్యాచ్‌లో తొలుత బౌలింగ్ తర్వాత బ్యాటింగ్‌లో ఆధిపత్యం చెలాయించిన హర్మన్‌ప్రీత్‌కౌర్‌సేన ఎనిమిది వికెట్ల తేడాతో అలవోక విజయాన్ని అందుకుంది. 2004నుంచి ఆసియాకప్ జరుగుతుండగా భారత్‌జట్టు ఈకప్‌ని గెలవడం ఇది ఏడోసారి. మరోవైపు ఐదో సారి ఫైనల్‌కి చేరినా శ్రీలంకకప్‌కలమాత్రం నెరవేరలేదు. ఐదుసార్లు ఫైనల్‌లో భారత్‌చేతిలోనే శ్రీలంక ఓటమి చవిచూసింది.మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన శ్రీలంకటీమ్ 20ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 65పరుగులకే పరిమి తం అయింది. ఈ లక్ష్యాన్ని భారత్‌జట్టు 8.3 ఓవర్లలో 71/2తో ఛేదించింది. 66 పరుగుల లక్ష్యఛేదనలో భారత ఓపెనర్ స్మృతి మంధాన 25 బంతుల్లో ఆరుఫోర్లు, మూడు సిక్సులతో 51పరుగులుచేసి మెరుపు అర్ధసెంచరీ బాదేసింది. మరో ఓపెనర్ షెఫాలీ వర్మ ఐదు, మూడోస్థానంలో వచ్చిన జెమీమా రోడ్రిగ్స్ రెండుపరుగులకే విఫలం అయినా కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ 11 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది.దీనితో భారత్‌విజయానికి కౌర్ బ్యాటింగ్ కలిసొచ్చింది. గెలుపుకోసం ఒకే ఒక్కపరుగు అవసరమైన దశలో రణసింఘ బౌలింగ్‌లో సిక్స్ బాదిన స్మృతిమంధాన అర్ధసెంచరీని పూర్తిచేసుకోవడంతోపాటు విజయం సాధించింది. మ్యాచ్‌లో అంతకుముందు శ్రీలంక ఓపెనర్లు సంజీవని రెండు, ఆటపట్టు ఆరుపరుగులకే రనౌట్ అయ్యారు.

ఆ తర్వాత వచ్చిన మాధవి ఒకటి, నీలాక్షి ఆరు,దిల్హరి ఒకటి, హాసిని ఒక్క పరుగు లేకుండానే వెనుదిరిగారు. అలాగే సెహాని కూడా పరుగుల్లేకుండానే క్రీజును వీడారు. రణసింగే మాత్రం 20 బంతుల్లో ఒక ఫోర్‌తో 13 పరుగులు చేసింది కానీ ఆమెకు మద్దతు కొరవడింది. చివరిలో ఆచిని ఆరుపరుగులతో నాటౌట్‌గా నిలిచింది. రణవీర 18 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. భారత బౌలర్లలో రేణుకసింగ్‌మూడు వికెట్లుతీసింది.రాజేశ్వరి గైక్వాడ్, స్నేహ్‌రాణా చెరో రెండు వికెట్లు తీసారు. కాగా హర్మన్‌ప్రీత్‌కౌర్ సారధ్యంలోని ఇమహిళా క్రికెట్ జట్టు 2004నుంచి ఇప్పటివరకూ ఒక్కసారి మాత్రమే ఫైనల్స్‌లో ఓడింది. 2018లో మాత్రమే భారత్ ఓటమిచవిచూసింది. ఆ ఏడాది బంగ్లాదేశ్ గెలిచింది. వుమన్ ఇండియా రన్నరప్‌గా నిలిచింది.

# వచ్చే ఐపిఎల్‌కు ధోనీ ప్రాక్టీస్ షురూ!



**చెన్నై:** సిఎస్కె కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ వచ్చే ఏడాది ఐపిఎల్‌కోసం అప్పుడే ప్రాక్టీస్ మొదలెట్టేసాడు. రాంచీలోని జార్కండ్ రాష్ట్రక్రికెట్ అసోసియేషన్ ఇంటర్నేషనల్ స్టేడియం కాంప్లెక్స్‌లో మహేంద్రసింగ్‌ధోనీ బ్యాటింగ్‌ప్రాక్టీస్‌చేస్తున్న విడియో ఇపుడు వెలుగులోకి వచ్చింది. అంతర్జాతీయ క్రికెట్‌కి 2020 ఆగస్టు 15న రిటైర్మెంట్‌ప్రకటించిన ధోనీ అప్పటినుంచి కేవలం ఐపిఎల్‌లో మాత్రమే ఆడుతున్న సంగతి తెలిసిందే. ఐపిఎల్2022 సీజన్‌లో ధోనీ అంచనాల్ని అందుకోలేకపోయాడు. సీజన్‌ఫస్ట్ హాఫ్ మ్యాచ్‌ల్లో కేవలం బ్యాటర్‌గా ఆడినధోనీ తర్వాత మళ్లీ కెప్టెన్‌గా బాధ్యతలుచేపట్టాడు. కానీ గెలిపించే ప్రదర్శన ఇవ్వలేదు. ఐపిఎల్ 2022లో 14మ్యాచ్‌లు ఆడిన ధోనీ 33 సగటుతో 232పరుగులు మాత్రమే చేసాడు. ఆప్రభావం చెన్నై టీమ్‌పై కూడా పడింది. దాంతో ఆజట్టుకనీసం ప్లే ఆఫ్స్‌కి కూడా అర్హత సాధించలేదు. 2023ఐపిఎల్ మొత్తం భారత్‌లోనే జరుగుతుందని బిసిసిఐ ప్రకటించింది. ప్రతిజట్టు సొంతగడ్డపై సగం మ్యాచ్‌లు, మిగిలిన సగం ప్రత్యర్థిజట్లవేదికలపై ఆడుతుందని బిసిసిఐ వెల్లడించింది ఈనేపథ్యంలో ఇటీవలచెన్నైకి కూడా వెళ్లిన ధోనీ సిఎస్‌కే ఫ్రాంచైజీ పెద్దల్ని కలిసాడు.

# నేటినుంచే టి20 ప్రపంచకప్

### 16 జట్లు.. తొలి మ్యాచ్ శ్రీలంక నమీబియాల మధ్యనే 23న భారత్-పాకిస్థాన్ జట్ల మధ్య ప్రతిష్టాత్మక పోరు




పెర్త్: ఐసిసి టి20 ప్రపంచకప్‌కు మొత్తం సిద్ధం అయింది. ఆసీస్‌గడ్డపై జరిగే ఈ టోర్నీలోపాల్గొనేందుకు అన్ని జట్లు ఆదేశంలోనే మకాంవేసాయి. ఆదివారం టోర్నీ ప్రారంభం అవుతోంది. ప్రస్తుత ఆసియాకప్‌ఛాంపియన్ శ్రీలంక నేరుగాప్రపంచకప్‌కు అర్హత సాధించలేకపోయింది. రెండుసార్లు టి20 ప్రపంచకప్‌గెలిచిన వెస్టిండీస్‌కు క్వాలిఫయింగ్‌రౌండ్ దాటితేనే ప్రపంచకప్‌కు టికెట్ దక్కుతుంది. ఆదివారం రెండు క్వాలిఫయర్లు ఉన్నాయి.ఉదయం 9.30గంటలకు శ్రీలంక, నమీబియా మధ్య తొలిమ్యాచ్‌జరుగుతుంది. మధ్యాహ్నం 1.30 గంటలకు యుఎఇ నెదర్లాండ్‌లు పోటీపడతాయి. క్వాలిఫయింగ్‌రౌండ్‌లో ఎనిమిది జట్లు ఉన్నాయి. నాలుగుజట్లను రెండుగ్రూపులుగా చేసారు.గ్రూప్‌ఎలో శ్రీలంక, నమీబియా, నెదర్లాండ్స్ ఉంటే గ్రూప్‌బిలో వెస్టిండీస్ ఐర్లాండ్,స్కాట్లాండ్, జింబాబ్వేలున్నాయి. ప్రతి గ్రూప్‌లో తొలి రెండుస్థానాల్లో నిలిచిన జట్లు సూపర్12కి అర్హత సాధిస్తాయి. ప్రతి గ్రూప్‌లో మొదటిరెండుస్థానాల్లో వచ్చిన జట్లు సూపర్12కి అర్హతసాధిస్తాయి. ఈ టోర్నీలో మొత్తం 16జట్లు పాల్గొంటున్నాయి. ఈనెల 213వ తేదీ తన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో మరోసారి భారత్ రోహిత్‌సేనజట్టు తలపడుతోంది. ఇక భారత జట్టుపరంగా కెప్టెన్ రోహిత్‌శర్మ, వైస్ కెఎల్‌రాహుల్, విరాట్‌కోహ్లీ,సూర్యకుమార్‌యాదవ్, దీపక్‌హుడా, రిషబ్‌పంత్, దినేశ్‌కార్తిక్, హార్థిక్ పాండ్య, ఆర్ అశ్విన్, యుజ్వేంద్ర చాహల్, అక్షర్‌పటేల్; భువనేశ్వర్‌కుమార్, హర్షల్‌పటేల్, అర్షదీప్‌సింగ్, మహ్మద్‌షమీలున్నారు. స్టాండ్‌బై ఆటగాళ్లుగామహ్మద్‌సిరాజ్, శ్రేయస్ అయ్యర్, రవిబిష్ణోయ్, శార్దూల్‌ఠాకూర్‌లు ఎంపికయ్యారు.

## టి20 టోర్నీల్లో హార్మన్‌ప్రీత్ అరుదైన రికార్డు



**సిల్హెట్:** భారత మహిళలజట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ కొత్తరికార్డుసాధించింది. మహిళల టి20 క్రికెట్‌లో అత్యధిక మ్యాచ్లఉ ఆడిన క్రికెటర్‌గా నమోదయింది. మహిళల ఆసియాకప్ 2022 ఫైనల్‌లోశ్రీలంకపై బరిలోకిదిగిన హర్మన్ ఈ అరుదైన ఘనతను సాధించింది. ఇప్పటివరకూ తన అంతర్జాతీయ టి20 కెరీర్‌లో 137 మ్యాచ్‌లు ఆడింది. అంతకుముందు న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ సుజీ బేట్స్ పేరిట ఉండేది. బేట్స్ ఇప్పటివరకూ 136 మ్యాచ్లఉ ఆడింది. కొత్తమ్యాచ్‌తో బేట్స్ రికార్డును కౌర్ బ్రేక్‌చేసింది. 2009లో భారత్‌తరపున టి20 అరంగేట్రం చేసింది. ఇప్పటివరకూ 122 ఇన్నింగ్స్‌లో హర్మన్ 2683 పరుగులుచేసింది. ఆమెట ఇ20 కెరీర్‌లో ఇప్పటివరకూ సెంచరీతోపాటు 8 అర్ధసెంచరీలున్నాయి. అదేవిధంగా టి20ల్లో సెంచరీ సాధించిన ఏకైక భారత మహిళాక్రికెటర్‌గా కూడా హర్మన్ ఎంపికయింది.

## టి20 ప్రపంచకప్‌కంటే బుమ్రా కెరీర్‌ముఖ్యం: కెప్టెన్ రోహిత్

**పెర్త్:** టి20 ప్రపంచకప్‌కంటే పేసర్ జస్‌ప్రీత్‌ఖబుమ్రా కెరీర్ తమకి ముఖ్యమని భారత కెప్టెన్ రోహిత్‌శర్మ అన్నాడు. ఆదివారంనుంచి ఆస్ట్రేలియా గడ్డపై టి20 ప్రపంచకప్ 2022 ప్రారంభం అవుతోంది. ఈక్రమంలో మీడియాతోమాట్లాడుతూ బుమ్రా గాయం గురించి ప్రశ్నలకు ఆసక్తికరసమాధానంచెప్పాడు. బుమ్రా గాయం గురించి చాలామంది స్పెషలిస్టులతో మేం మాట్లాడామని కానీ ఎవరినుంచి కూడా సానుకూల స్పందన రాలేదని, ఈ ప్రపంచకప్ మాకు ముఖ్యమే కానీ అంతకంటే జస్‌ప్రీత్‌బుమ్రా కెరీర్‌మాకు ముఖ్యం. ఎందుకంటే ఆతని వయసు ఇపుడు 28 ఏళ్లే. ఆతడు రానున్న రోజులు ఇంకా చాలా మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. కాబట్టిమేం రిస్క్ తీసుకోలేం. అందరూ స్పెషలిస్టులు చెప్పిందికూడా ఇదే. కానీ ప్రపంచకప్‌లో మాత్రంమేం ఆతడిని మిస్ అవుతాం. ఇందులో ఎలాంటి సందేహంలేదని రోహిత్ బదులిచ్చాడు.

## ఆసీస్‌గడ్డపై పాక్ కెప్టెన్ బర్త్‌డేకేక్ కటింగ్




**ముంబై:** మరికొన్ని గంటల్లోనే టి20 ప్రపంచకప్‌పోరు ఆరంభం అవుతోంది. ఆస్ట్రేలియా వేదికగా 12 జట్లు పాల్గొంటున్న ఈ ఈవెంట్‌లో పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్ పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నాడు ఆదివారం ప్రారంభం అవుతున్న టి20 ప్రపంచకప్ కోసం 16 జట్ల కెప్టెన్లు అందరూ ఒకేవేదికపైకి వచ్చి ఫోటోలు తీసుకున్నారు. ఫోటోషూట్‌లో పాల్గొన్నారు. అదే స్టేజ్‌పై పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్ తన పుట్టినరోజును కూడా జరుపుకోవడంప్రాధాన్యతను సంతరించుకుంది. ఇది 28వ జన్మదినం. బాబర్ ఆజమ్‌కు ఇతర జట్లకెప్టెన్లందరూ బర్త్‌డే విషెస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆతను కేక్‌కట్‌చేసాడు. టీమిండియాతో ఆడటం ఎప్పుడూ ప్రత్యేకమైనదేనని బాబర్ అన్నాడు. రెండుజట్లమధ్యపోరు అంటే రెండుదేశాలప్రజల ఆకాంక్షలను ప్రతిఫలింపచేయడమేనన్నాడు. భారత్‌పాక్‌లమధ్య అరుదుగా మ్యాచ్‌లు జరగడంకూడా ఇందుకు ఒక కారణంగా తాను భావిస్తున్నట్లు బాబర్ అభిప్రాయపడ్డాడు. షహీన్‌షా ఆఫ్రిది, ఫకర్‌జమాన్‌జట్టులోకి పునరాగమనం ప్లస్‌పాయింటేనని వారిద్దరూమ్యాచ్ విన్నర్లనిచెప్పాడు. రోహిత్‌శర్మ ఆతని అనుభవాలనుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉందన్నాడు.

# కళ తగ్గిన బులియన్ మార్కెట్

**ముంబై, అక్టోబరు 15:** దేశీయ బులియన్ మార్కెట్‌లో బంగారం ధర శనివారం భారీగా పడిపోయింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్, గోల్డ్ ఫ్యూచర్ ట్రేడింగ్స్‌లో 22 క్యారెట్లు రూ.550, 24 క్యారెట్లు రూ.600 వరకు తగ్గుదల కనిపించింది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.46,900లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.51,160కు చేరింది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.46,200, 24 క్యారెట్ల ధర రూ.50,400గా ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల ధర రూ.46,350, 24 క్యారెట్ల ధర రూ.50,250గా నమోదయ్యాయి. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.46,200, 24 క్యారెట్ల ధర రూ.50,400గా ఉండగా, బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.46,250, 24 క్యారెట్ల ధర రూ.50,450, హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.46,200, 24 క్యారెట్ల ధర రూ.50,400లుగా ఉన్నాయి. తిరువనంతపురంలో 22 క్యారెట్ల ధర రూ.46,200, 24 క్యారెట్ల ధర రూ.50,400ల మేర పలుకుతోంది. పుణెలో 22 క్యారెట్ల ధర రూ.46,230, 24 క్యారెట్ల ధర రూ.50,430గా ఉండగా, వడోదరలో 22 క్యారెట్ల ధర రూ.46,230, 24 క్యారెట్ల ధర



రూ.50,430, అహ్మదాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.46,250, 24 క్యారెట్ల ధర రూ.50,450గా ఉంది. జైపూర్‌లో 22 క్యారెట్ల ధర రూ.46,350, 24 క్యారెట్ల ధర రూ.50,550గా ఉంది. లక్నోలో 22 క్యారెట్ల ధర రూ.46,350, 24 క్యారెట్ల ధర రూ.50,550, కోయంబత్తూరులో 22 క్యారెట్ల ధర రూ.46,900, 24 క్యారెట్ల ధర రూ.51,160గా ఉన్నాయి. మధురైలో 22 క్యారెట్ల ధర రూ.46,900, 24 క్యారెట్ల ధర రూ.51,160గా ఉన్నాయి. విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.46,200, 24 క్యారెట్ల ధర రూ.50,400 మేర నమోదైంది. విశాఖపట్నంలో 22 క్యారెట్ల ధర రూ.46,200, 24 క్యారెట్ల ధర రూ.50,400గా నమోదయ్యాయి.

## వాణిజ్యం

# పెరిగిన అమూల్ పాల ధరలు

**ముంబై, అక్టోబరు 15:** ద్రవ్యోల్బణం, రాకెట్ వేగంతో పెరుగుతున్న ఆహార ధరలతో కష్టాలు పడుతున్న సామాన్య జనానికి పండుగ సీజన్‌లో మరో షాక్ తగిలింది. అమూల్ పాల ధర లీటరుకు రూ.2 పెరిగింది. అకస్మాత్తుగా శనివారం ఫుల్ క్రీమ్ మిల్క్ ధర లీటరుకు రూ.61 నుంచి రూ.63కి పెరిగడంతో షాకవ్వడం వినియోగదారుల వంతైంది. ఈ మేరకు గుజరాత్ కో-ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ ధరల పెంపును నిర్ణయించినట్లు తెలుస్తోంది. పశువుల పెంపకంలో రైతులు ఇప్పటికే చాలా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా పశుగ్రాసం, ఇతర ఖర్చులతో ఉత్పత్తి వ్యయం నిరంతరం పెరుగుతూ వస్తోంది. అయితే అమూల్‌ను మరో ఐదు సహకార సంఘాలతో విలీనం చేసి బహుళ-రాష్ట్ర సహకార సంఘం (ఎంఎస్‌సిఎస్) ఏర్పాటు చేస్తామని కేంద్ర హోంమంత్రి, సహకార మంత్రి అమిత్ షా ప్రకటించిన కొద్ది రోజుల తర్వాత ఈ పరిణామం జరిగింది. మరోవైపు టోకు ద్రవ్యోల్బణం డేటా ప్రకారం పశుగ్రాసం ద్రవ్యోల్బణం రికార్డుస్థాయికి చేరింది. టోకు ద్రవ్యోల్బణం పశుగ్రాస ద్రవ్యోల్బణం రేటు 25శాతానికిపైగానే ఉంది. కాగా గుజరాత్ కో-ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ అమూల్ బ్రాండ్‌తో మార్కెట్ చేస్తుంది.

# మెరుగుపడనున్న ఆర్థిక వృద్ధి : ఆర్థిక మంత్రి



**అక్టోబరు 15:** భారత ఆర్థిక వ్యవస్థ 2022-23 సంవత్సరంలో 7శాతం వృద్ధిని నమోదు చేస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. వాషింగ్టన్ డిసిలో ఉన్న అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) ప్రధాన కార్యాలయంలో జరిగిన అంతర్జాతీయ ద్రవ్య, ఆర్థిక కమిటీ (ఐఎంఎఫ్‌సి) ప్లీనరీ సమావేశంలో నిర్మలా సీతారామన్ ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయంగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం ఒత్తిళ్లు ఉన్నప్పటికీ దేశీయ వృద్ధిని పెంచడానికి కీలకమైన నిర్మాణాత్మక సంస్కరణలపై ప్రభుత్వం దృష్టిసారించిందని అన్నారు. ద్రవ్యోల్బణం కట్టడికి భారత్ అనేక చర్యలు తీసుకుంటుంది. ఇటీవల చేపట్టిన కార్యక్రమాలు వృద్ధిని కాపాడేందుకు ఎంతగానో ఉపయోగపడతాయి. అలాగే దేశవ్యాప్తంగా ప్రజాపంపిణీ పథకం ద్వారా 800 మిలియన్ల కుటుంబాలకు ఉచితంగా ఆహారధాన్యాలను అందించినట్లు ఆమె తెలిపారు. డిజిటల్ చెల్లింపుల్లో కూడా భారత్ ప్రపంచ దేశాల కంటే అగ్రస్థానంలో ఉందని అన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కాపాడడానికి ఐఎంఎఫ్ అభివృద్ధి చెందుతున్న, తక్కువ-ఆదాయదేశాలకు అందుబాటులో ఉన్న వనరులను పెంచాల్సిన అవసరం ఉంది. ఆర్థిక పునరుద్ధరణకు రుణబాధలు ఉన్న దేశాలకు మద్దతు అందించాల్సిన అవసరం ఉందని ఆర్థిక మంత్రి తెలిపారు. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించి ఆర్థిక వృద్ధికి తోడ్పాటు అందించడానికి భారత్ కట్టుబడి ఉంది. అలాగే అభివృద్ధి చెందిన దేశాల నుంచి అభివృద్ధి చెందుతున్న దేశాలకు వాతావరణ సాంకేతిక పరిజ్ఞానాన్ని బదలీ చేయాల్సిన అవసరం ఉందని నిర్మలా సీతారామన్ ప్రముఖంగా ప్రస్తావించారు.

# ఇండియాపై మాంద్యం ప్రభావం తక్కువే: ఎస్‌బిఐ చైర్మన్ దినేష్ ఖరా

**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** ప్రస్తుతం ప్రపంచంలో ఆర్థిక మాంద్యం భయాలు నెలకొన్నాయి. ఇప్పటికే యుఎస్, యూరోప్ దేశాల్లో ద్రవ్యోల్బణం పెరిగింది. దీంతో ఆర్థిక మాంద్యం వస్తుందని కొందరు ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఒకవేళ ఆర్థికమాంద్యం



వస్తే ఆ ప్రభావం మిగతా దేశాల కంటే భారత్ పై తక్కువ ఉంటుందని ఎస్‌బిఐ చైర్మన్ దినేష్ ఖరా చెప్పారు. భారత్‌లో పరిస్థితి మెరుగ్గా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. కొన్ని విషయాలను ఆయన ప్రస్తావించారు. భారత్‌లో ద్రవ్యోల్బణం ప్రపంచంలో కంటే చాలా తక్కువగా పెరిగిందని గుర్తు చేశారు. పలు దేశాల్లో ద్రవ్యోల్బణం పెరగడానికి అతిపెద్ద కారణం సరఫరా గొలుసులో డిస్టఫెన్స్ రావడమని చెప్పారు. రష్యా-ఉక్రెయిన్-యుద్ధం, సరఫరా గొలుసు సమస్యలు ఏర్పడ్డాయని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ తగ్గలేదని, అయితే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, చైనాలో కొవిడ్ లాక్‌డౌన్ విధించడం వల్ల ప్రపంచవ్యాప్తంగా సరఫరా గొలుసులపై ప్రతికూల ప్రభావం పడిందని అభిప్రాయపడ్డారు. ఇతర దేశాలతో పోలిస్తే భారత్ స్థానం చాలా మెరుగ్గా ఉందని దినేష్ ఖరా చెప్పారు. దేశం జిడిపిలో ఎక్కువ భాగం దేశీయ డిమాండ్‌పై ఆధార పడి ఉందని తెలిపారు. అటు వంటి పరిస్థితిలో, భారత దేశంలో ప్రపంచ మాంద్యం ప్రభావం ఉంటుందని, కానీ భారత్ స్థానం ప్రపంచం కంటే మెరుగ్గా ఉంటుందని పేర్కొన్నారు.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

| | | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 144 |
| డ్రెస్డ్ | (Dressed) | 166 |
| విత్ స్కిన్ | (with skin) | 241 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 274 |

# ఎస్‌బిఐ క్రెడిట్ కార్డు కస్టమర్లకు షాక్


**ముంబై, అక్టోబరు 15:** క్రెడిట్ కార్డు వినియోగదారులకు ఎస్‌బిఐ భారీ షాకిచ్చింది. ఇఎంఐ లావాదేవీలపై ప్రస్తుతం ఉన్న ప్రాసెసింగ్ ఫీజుపై అదనంగా రూ.100, అలాగే కొత్తగా రెంట్ పేమెంట్‌పై ఛార్జీలు వసూలు చేయబోతున్నట్లు ప్రకటించింది. కస్టమర్లకు ఎస్‌బిఐ పంపిన మెసేజ్ ప్రకారం, ఎస్‌బిఐ క్రెడిట్ కార్డు ద్వారా రెంటు పే చేస్తే ఆ రెంటుపై రూ.99 ప్లస్ జిఎస్‌టి 18శాతం వసూలు చేయనున్నట్లు తెలిపింది. ఈ కొత్త ఛార్జీలు నవంబర్ నెల నుంచి అమల్లోకి రానున్నట్లు అందులో పేర్కొంది. ఉదాహరణకు ఒక వ్యక్తి ఇంటి రెంట్ రూ.12వేలను ఎస్‌బిఐ క్రెడిట్ కార్డుతో చెల్లిస్తే, బ్యాంకు కూడా ఎలాంటి అదనపు ఛార్జీలు వసూలు చేయదు. కానీ తాజాగా ఎస్‌బిఐ తెచ్చిన నిబంధన మేరకు ఒక వ్యక్తి ఇంటి అద్దెను రూ.12వేలు చెల్లించడంతో పాటు అదనంగా ప్రాసెసింగ్ ఫీజు రూ.99, జిఎస్‌టి 17.82 శాతం చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక ఎస్‌బిఐ క్రెడిట్ కార్డుపై ప్రాసెసింగ్ ఫీజునుపెంచింది. ఎస్‌బిఐ క్రెడిట్ కార్డును వినియోగించి ఏదైనా వస్తువును కొనుగోలు చేస్తే ఆ వస్తువు ధర ప్రాసెసింగ్ ఫీజురూ.199, 18శాతం జిఎస్‌టిని చెల్లించాల్సి ఉంది.

# వడ్డీరేట్లు పెంచిన యాక్సిస్ బ్యాంకు

**ముంబై, అక్టోబరు 15:** ప్రముఖ ప్రైవేట్ బ్యాంకుల్లో ఒకటైన యాక్సిస్ బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీరేట్లు పెంచింది. యాక్సిస్ బ్యాంకు వడ్డీరేట్లను 75 బేసిస్ పాయింట్ల వరకు పెంచింది. ఇప్పుడు 7 రోజుల నుంచి 10 సంవత్సరాలలో మెచ్యూర్ అయ్యే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను సాధారణ ప్రజలకు 3.50శాతం నుంచి 6.10 శాతం వడ్డీ రేటు ఇస్తుండగా, సీనియర్ సిటిజన్‌లకు 3.50శాతం నుంచి 6.85 శాతం వరకు అందిస్తోంది. 7 రోజుల నుంచి 29 రోజుల్లో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై బ్యాంకు తన వడ్డీరేటును 2.75శాతం నుంచి 3.50 శాతానికి పెంచింది. 30 రోజుల నుంచి 60 రోజులలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై 3.25 శాతం నుంచి 3.50శాతానికి పెరిగింది. 61 రోజుల నుంచి మూడు నెలల వరకు మెచ్యూర్ అయ్యే డిపాజిట్లు ఇప్పుడు 4శాతం వడ్డీరేటును అందించనున్నారు. ఇది గతంలో 3.25శాతంగా ఉంది.

# మాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్‌కు రూ.3 కోట్ల జరిమానా

**ముంబై, అక్టోబరు 15:** యాక్సిస్ బ్యాంకు మ్యాక్స్ లైఫ్ డీల్‌లో నిబంధనలను ఉల్లంఘించినందుకు మాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీపై బీమా నియంత్రణ, అభివృద్ధి అథారిటీ (ఐఆర్‌డిఎఐ) మొత్తం రూ.3 కోట్ల జరిమానా విధించింది. యాక్సిస్ బ్యాంకు, మాక్స్ ఫైనాన్షియల్ మధ్య జరిగిన చారిత్రక లావాదేవీ ఐఆర్‌డిఎఐ కోడ్‌ను ఉల్లంఘించడమేనని బీమా నియంత్రణ సంస్థ పేర్కొంది. నిబంధనలను ఉల్లంఘించినందున 21 రోజుల వ్యవధిలో రూ.2 కోట్లు చెల్లించాలని యాక్సిస్ బ్యాంకును ఆదేశించింది. అథారిటీ ఆదేశాలకు విరుద్ధంగా బీమా సంస్థ ప్రమోటర్లు, షేర్ హోల్డర్‌లతో షేర్ల బదలీ చేయడం ద్వారా, యాక్సిస్ బ్యాంకు లిమిటెడ్ కార్పొరేట్ ఏజెంట్ కమీషన్ లేదా రెమ్యునరేషన్ సీలింగ్‌ను అధిగమించినట్లు బీమా నియంత్రణ మండలి పేర్కొంది. 21 రోజుల వ్యవధిలో యాక్సిస్ బ్యాంకు లిమిటెడ్ ద్వారా రూ.2 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. మాక్స్‌ఫైనాన్షియల్ సర్వీసెస్ మాక్స్ లైఫ్ హోల్డింగ్ కంపెనీ, రెగ్యులేటరీ ఫైలింగ్ ప్రకారం, బీమా సంస్థలో 12.99 శాతం వాటాను యాక్సిస్ బ్యాంకు, ద్వారా అనుబంధ సంస్థలైన యాక్సిస్ కేపిటల్, యాక్సిస్ సెక్యూరిటీస్ లిమిటెడ్‌కు విక్రయించింది. గత యేడాది ఫిబ్రవరిలో ఐఆర్‌డిఎఐ అధికారికంగా ఆమోదం తెలిపిది. ఒప్పందం ప్రకారం, రెగ్యులేటరీ ఆమోదానికి లోబడి, ఒకటి లేదా అంతకంటే ఎక్కువ విడతల్లో మాక్స్ లైఫ్‌లో



అదనంగా 7 శాతం వాటాను పొందేందుకు యాక్సిస్ ఎంటిటిలకు అర్హత ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.